

Islam Creator of the Modern Age

# నవయుగ నిర్మాత ఇస్లాం

- మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం :

అజీజుర్ రహ్మాన్

# నవయుగ నిర్మాత ఇస్లాం
## ISLAM CREATOR OF THE MODERN AGE

ప్రముఖ అనువాద కర్త :
**అజిజూర్ రహ్మాన్**
సెల్ : 90002 27264

*First Edition : 1989*
*Second Edition : 1997*
*Third Edition : 2022*

**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
Printed in India
Published by :

**Goodword Books**
Hyder Manzil, G.Floor,
H.No.12-2-717/1/31/8,
Sapthagiri Colony,
Pillar No.84, Mehadipatnam,
Hyderabad - 500028
Ph : +91-7032641415, 9246294664
E-mail : hyd.goodword@gmail.com

**Contact : 9394003049, 9573522690**
see our complete catalogue at
Wed : www.goodwordbooks.com

# విషయ సూచిక


భూమిక 2

**మొదటి అధ్యాయం :**

ఇస్లాం నవయుగ వైతాళిక 5

విగ్రహారాధన 9

ఇస్లాం సిద్ధాంతం 12

పరిశోధనా స్వాతంత్ర్యం 15

నాలుగు యుగాలు 19

ప్రగతి వైపుకు పయనం 21

జ్ఞానం మరియు ఇస్లాం 24

**రెండవ అధ్యాయం :**

దైవేతర శక్తులను పవిత్రమైనవి నమ్మడం 34

ఒక ఉదాహరణ 37

సైన్సు ఆవిర్భావం 39

ప్రకృతి 43

**మూడవ అధ్యాయం :**

సౌర వ్యవస్థ 48

వైద్యశాస్త్రం 50

బాషాశాస్త్రం 54

సంఖ్యాశాస్త్రం 56

వ్యవసాయం, నీటిపారుదల 60

**నాల్గవ అధ్యాయం :**

మానవ సమానత్వం 70

బావ ప్రకటనా స్వాతంత్ర్యం 74

# భూమిక

నిరంతరం నాలుగు రోజుల గగన ప్రయాణం చేసి చంద్రమండలంపై కాలుమోపిన మొట్టమొదటి మానవుడు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్. అమెరికాకు చెందిన ఈ గగన యాత్రకు 1969 జూలై 20న ఈ విజయం సాధించాడు. మానవుని కొరకు ఇది ఒక చిన్న అడుగేగాని మానవత యెడల మాత్రం ఇదో అద్భుత విన్యాసం' అన్న చరిత్రాత్మకమయిన పలుకుల్ని అతడు పలికాడు.

That is one small step for a man, one giant leap for mankind (I/530)

ఆర్మ్‌స్ట్రాంగ్, అతని సహచరులు ఎడ్విన్ ఆల్డ్రిన్ (Apollo-II) మైకేల్ కోలిన్స్‌తో కలిసి ఒక ప్రత్యేకమైన రాకెట్‌లో ప్రయాణంచేసి ఆఖరి దశలో ఒక చంద్రవాహనం (Lunar Vehite) ద్వారా చంద్రమండలాన్ని చేరుకున్నారు.

ఈ అపోలోగాని, చంద్రనౌక గాని అదేదో ఇంద్రజాలం నుండి పుట్టుకు వచ్చిన వాహనం కాదు. అది ప్రకృతి శాసనానికిలోబడి తయారు చేయబడిన ఒక వైజ్ఞానిక యంత్రమే. అది ప్రకృతి శాసనానుసారమే గగన ప్రయాణం చేసింది. ఈ శాసనం లక్షలాది సంవత్సరాల నుంచి మన లోకంలో ఉంది. కాని మానవుడు మాత్రం అంతకు ముందు ఎన్నడూ ఊహించలేకపోయాడు. తాను ప్రకృతి శాసనాన్ని గ్రహించి దాన్ని ఉ పయోగించి గగన  వీధులగుండా చంద్రుణ్ణి సమీపించడానికి అవకాశలున్నప్పటికీ ఇంత ఆలస్యం ఎందుకు జరిగింది? అంటే బహుదైవోపాసనే (షిర్క్) దానికి ప్రధాన కారణం. అంటే సృష్టితాలనే పూజనీయమైనవని తలపోసి పూజించటం అన్నమాట! ప్రాచీన కాలంలో ప్రపంచమంతటా బహుదైవోపాసనా భావం ఆవరించి ఉండేది. ఇతరత్రా వస్తువుల్లాగానే చంద్రుడు కూడా దైవమేనని మనిషి అనుకునేవాడు. వెన్నెలను విరజిమ్మే చంద్రుణ్ణి చూడగానే దాని ముందు మోకరిల్లాలన్న భావం వచ్చేదేగాని దాన్ని జయించాలన్న ఆలోచన ఎంతకీ కలిగేదికాదు. ఆ విధంగా చంద్రుడి యెడల గల భక్తి భావం చంద్రమండలాన్ని స్వాధీనం చేసుకోవాలన్న ఆలోచనకు అవరోధంగా తయారై ఉండేది.

క్రీ.శ. 7వ శతాబ్దిలో ఇస్లాం ద్వారా ఒక గొప్ప విప్లవం వచ్చింది. అది బహుదైవోపాసనా భావం నుండి ఏకేశ్వరోపాసనా భావం వైపుకు ఆహ్వానించింది. ఈ విప్లవం మొదట అరేబియాలో వచ్చింది. ఆ తరువాత అది ఆసియా ఆఫ్రికాల ద్వారా పయనిస్తూ ఐరోపాకు చేరుకుంది. ఆ పైన అట్లాంటిక్ తీరాన్ని దాటి అమెరికాలోనూ ప్రవేశించింది.

ముస్లిం జగత్తులో ఈ విప్లవం మతానికి లోబడి వచ్చింది. అయితే పాశ్చాత్య ప్రపంచం తన పరిస్థితుల ప్రభావానికి లోబడి మతంపరంగా కాకుండా లౌకిక జ్ఞానంగా గ్రహించి దాని వికాసానికి కృషి మొదలెట్టింది. దాని ప్రగతి పరాకాష్ఠనందుకునే దాకా ఆ కృషి కొనసాగింది. ఏ విధంగానయితే (Nationalisation) జాతీకరణ మార్క్సిజం సైద్ధాంతిక వ్యవస్థలో ఒక ఆర్థిక భాగమో అదేవిధంగా ఆధునిక సైన్సు ఇస్లామీయ విప్లవంలో ఒక ప్రధాన అంశం. అయితే పాశ్చాత్యులు దాన్నివేరు చేసి ఉంచారు. చంద్రమండల ప్రయాణాన్ని ఒక ఉదాహరణగా మాత్రమే ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. వాస్తవానికి నేడు ప్రకృతి శాస్త్రాల (National Sciences)ని అనబడుతున్న  అన్ని శాస్త్రాల వ్యవహారం కూడా ఇంతే. ఈ శాస్త్రాలన్నీ ప్రాచీన కాలంలో బహు దైవారాధన (షిర్క్) మూలంగా – మరో మాటలో చెప్పాలంటే ప్రకృతి ప్రసాదితమయిన వస్తువుల పట్ల భక్తిభావం మూలంగా – అధ్యయనం చేయరానివని ఖరారు చేయబడి ఉండేవి. ఏకేశ్వరోపాసనా (తౌహీద్) విప్లవం ప్రకృతిని భక్తిశ్రద్ధల స్థానం నుంచి తొలగించి వాటికి సంబంధించిన పరిశోధనా ద్వారాలను తెరచివేసింది.

ఆ విధంగా మానవ చరిత్రలో ప్రకృతికి సంబంధించిన స్వేచ్ఛా పరిశోధనల కొత్తయుగం మొదలయింది. ఈ యుగం వెయ్యేళ్ల నిరంతర ప్రక్రియ అనంతరం ఎట్టకేలకు ఆధునిక సైన్సు మరియు సాంకేతిక పరిజ్ఞాన దశను చేరుకోగలిగింది. కాబట్టి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఆధునిక సైన్యం ఇస్లామియ విప్లవ వరప్రసాదమే.

ఈ యదార్థం ఏదో విధంగా ఒప్పుకోవడం కాదు, దానికి సంబంధించిన గ్రంథాలు కూడా నేటి కాలంలో కుప్పతెప్పలుగా వస్తున్నాయి. వాటిపేర్లు సాధారణంగా "అరబ్బుల వైజ్ఞానిక ప్రగతి" అనో "సంస్కృతీ నాగరికతల్లో ముస్లిం పాత్ర" అనో ఉంటుంది.

Muslim contribution to Civilization

ఆధునిక పారిశ్రామిక ప్రగతి అరబ్బుల (ముస్లిముల ప్రభావంతోనే ఉనికిలోకి వచ్చిందని సాధారణంగా పరిశోధకులు అంటుంటారు.

ఎ. హంబోల్డ్ ఇలా అంటాడు : నిజభావంలో భౌతిక శాస్త్రానికి మూలస్థాపకులనన్నదగ్గవారు అరబ్బులే.

It is the Arabs who should be regarded as the real founders of physics (p.25)[1]

ఫిలిఫ్ హిట్టీ తన గ్రంథమైన 'హిస్టరీ ఆఫ్ ది అరబ్స్' (1970)లో వేమన్నారంటే; మధ్యయుగాల్లో అరబ్బులో మరియు అరబీ భాషను మాట్లాడేవారు మానవాభ్యుదయానికి పాటుబడినంతగా మరెవరూ పాటుబడలేదు.

No people in the Middle Ages contributed to human progress so much as did the Areabians and the Arabic - Speaking people (p.r)[2]

అరబ్బుల ద్వారా ఐరోపాకు చేరిన శాస్త్రాలే ఆఖరికి ఐరోపాలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి (నిజం చెప్పాలంటే అది పునరుజ్జీవనం కాదు. తొలిసారి జీవినమే) కారణ భూతమయ్యాయన్న విషయాన్ని సర్వ సాధారణంగా చరిత్రకారులు అంగీకరిస్తారు. ప్రొఫెసర్ హిట్టీ ప్రకారం క్రీ.శ. 832లో బాగ్దాద్‌లో బైతుల్ హిక్మత్ (వివేక నిలయం) నెలకొల్పబడిన తరువాత అరబ్బులు చేసిన అనువాదాలు, లిఖించిన గ్రంథాలు లాటిన్ భాషలోకి తర్జుమా అయి స్పెయిన్, సిసిలీల గుండా ఐరోపాలో ప్రవేశించాయి. ఆ పైన అవి ఐరోపాలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి దోహదకారి అయ్యాయి.

This stream was re-diverted into Europe by the Arabs in spain and sicily, whence it helped create the Renaissance of Europe (p.307)[3]

ఇక్కడొక ప్రశ్న ఉత్పన్నమవుతుంది. స్వయంగా అరబ్బుల్లో (ముస్లింలలో) ఈ ఆలోచన ఎలా పుట్టింది? సాధారణంగా మిగతా ప్రపంచం ఏ వెనుకబడిన తనానికి, స్తబ్ధతకులోనై ఉన్నదో అదే వెనుకబడుతనానికి అరబ్బులు కూడా లోనై ఉన్నప్పుడు మరివారెలా అందరికీ మార్గదర్శకులు కాగలిగారు? ఈ ప్రశ్నకు సమాధానం ఒక్కటే – అదే ఏకేశ్వరోపానా (తౌహీద్) విశ్వాసం. అదే వారి మనో వికాసానికి, క్రియాత్మక విప్లవానికి కారణం అయింది. మిగిలిన జాతుల్లో 'షిర్క్' ఉండగా అరబ్బుల దగ్గర 'తౌహీద్' ఉండేది. ఈ వ్యత్యాసమే చరిత్రలో అసాధారణమయిన పరివర్తనకు కారకం అయింది.

ఏ తిరుగులేని యదార్థన్నయితే ప్రజలు కేవలం ముస్లింజాతి అనే అధ్యాయంలో లిఖించారో దాన్ని, దాని నిజమయిన స్థానంలో – ఇస్లాం అధ్యాయంలో – పొందుపరచాలన్నదే మీ ముందున్న ఈ పుస్తకం ఉద్దేశ్యం. ఇదేదో తెలియని సంఘటనను గురించి తెలియజేయడం కాదు, సుపరిచితమయిన విషయాన్ని – వక్రీకరించబడిన విషయాన్ని – ఉన్నదున్నట్లుగా విడమరచి చెప్పటమే ఈ పుస్తక రచన యొక్క ప్రధానాశయం.

ఒక ఉదాహరణ ద్వారా ఈ విషయం మరింత స్పష్టంగా బోధపడుతుంది. 1947లో భారతదేశం స్వతంత్రమయిందనేది అందరికీ తెలిసిన సత్యం. భారతదేశానికి గాంధీ నెహ్రూలు స్వాతంత్ర్యం ప్రసాదించారని ఏ వ్యక్తయినా అనగలడు. అయితే విషయం లోతుల్లోకి వెళ్ళి చూస్తే; ఆధునిక జాతీయ, ప్రజాస్వామిక సిద్ధాంతాలు భారతదేశాన్ని బానిస బంధనాల నుండి విముక్తి కల్పించియున్నది ఎక్కువ సత్యబద్ధమైన అంశంగా కనిపిస్తుంది. ప్రస్తుత కాలంలో (20వ శతాబ్దంలో) ప్రజాస్వామ్యం, జాతీయ స్వాతంత్ర్యం అనే సూత్రాల ఆధారంగా పెల్లుబికిన భావ విప్లవం కొత్త పరిస్థితులను సృష్టించింది. ఆ పరిస్థితుల ప్రభావం వల్లనే గాంధీ నెహ్రూ వంటి నాయకులు ధ్వజమెత్తి దేశాన్ని స్వాతంత్ర్య పథంలో తీసుకుపోవటంలో సఫలీకృతులయ్యారు. ఒకవేళ ఈ అంతర్జాతీయ స్థాయి భావ విప్లవ వాతావరణమే గనక సానుకూలంగా ఉండకపోతే మన నాయకుల స్వాతంత్ర్యోద్యమం కూడా విజయవంతమై ఉండేదికాదు.

ఈ పుస్తకంలోని చర్చనీయాంశం కూడా ఈ తరహాలోనే సాగింది. అరబ్బు ముస్లింల ద్వారా ప్రపంచంలో ఆధునిక వైజ్ఞానిక విప్లవం మొగ్గతొడిగిందన్న విషయంలో ఎలాంటి సందేహం లేదు. కాని ఆ మొగ్గకు కారణం కూడా ఇస్లామే. ఇస్లాం ధర్మమే అరబ్బులకు ఓ కొత్త ఆలోచనాసరళిని అందజేసింది. ఈ విధంగా సైన్సు చరిత్ర కేవలం ఒక జాతి (అరబ్బు జాతి) ఘనకార్యంగా మిగిలిపోదు. దానిక బదులు అది, శాశ్విత ప్రాతిపదికపై మానవుల మార్గదర్శకత్వం కొరకు సర్వోన్నతుడైన దేవుని తరపున పంపబడిన ధర్మం (దీన్) యొక్క మహదానుగ్రహంగా ఖారారవుతుంది.

హెన్రీ పిరేన్ (Henri Pirenne) ఈ చారిత్రక యదార్థాన్ని ఒప్పుకుంటూ ఇలా ఉన్నాడు. ఇస్లాం భూగోళం రూపురేఖలనే మార్చివేసింది. చరిత్ర యొక్క సాంప్రదాయక విధానాన్ని పెకలించి వేసింది.

Islam Changed the face of the globe. The traditional order of histroy was overthrown[4].

ఇస్లామీయ విప్లవం యొక్క ఈ కోణాన్ని సంక్షిప్తంగా పరిచయం చేయడమే ఈ పుస్తకం ప్రధాన ఉద్దేశ్యం. ఈ అంశం పై ఒక సమగ్రమైన, సవివరమైన గ్రంథం రూపొందించాలని అనుకున్నాను. వివరాలను సేకరించే పనినత్తనడకలా సాగింది. అనేక పనులు ఒత్తిడి వల్ల – ముందుగా అనుకున్నట్లు సమగ్ర గ్రంథం రూపొందించలేనేమోనని సందేహం కలిగింది. సేకరించినన్ని వివరాలనే, తాత్సరం చేయకుండా పుస్తక రూపం ఇవ్వటం ఉచితం అన్న నిర్ణయానికి రావటం జరిగింది.

ఒకవేళ నా ఆయురారోగ్యాలు, పరిస్థితులు అన్నీ సహకరిస్తే – ఇన్‌షా అల్లాహ్ – ఈ పుస్తకానికి మరిన్ని వివరాలను జోడించగలను. ఒకవేళ అలా కాకపోయినప్పటికీ – బావిలో ఎవరయినా ఈ అంశం పై పరిశోధన సాగించే వారికి ఈ పుస్తకం 'మార్గదర్శి'గా ఉపయోగపడగలరని భావిస్తున్నాను.

***– వహీదుద్దీన్ ఖాన్, 1989, ఏప్రిల్ 16***

***New Delhi, India***

# మొదటి అధ్యాయం

# ఇస్లాం : నవయుగ వైతాళిక

## 1965 నాటి సంఘటన

అప్పుడు నేను లక్నోలో ఉన్నాను. ఉన్నత విద్యావంతుడైన ఒక ముస్లిమేతర సోదరుడు నన్ను కలుసుకోవటం జరిగింది. ఆయనకు మతం పై నమ్మకం లేదు. మరి విషయాలన్నీ నిష్ప్రయోజనమైనవిని ఆయన అభిమతం. మాటలు మధ్యలో ఆయన ఇలా అన్నారు. :

"చరిత్ర పుటల నుండి ఇస్లాంను తొలగించి వేస్తే చరిత్రలో వచ్చేలోటు ఏమిటంటారు?"

దీన్ని వినగానే నానోట అప్రయత్నంగా వెలువడింది.: "ఏ మిటంటారా? అదే, ఇస్లాంకు పూర్వం ఏలోటు ఉండేదో అదే లోటు ఉంటుంది". నా సమాధానం వినగానే ఆయన నిశ్శబ్దంగా ఉండిపోయారు. నమ్మదగ్గ చరిత్ర ప్రకారం ఏఏ విషయాలనయితే ప్రగతి అని పిలువటం జరిగిందో అవన్నీ ఇస్లాంకు పూర్వం ప్రపంచంలో లేవు. ఇస్లాం ఆవిర్భావం తరువాతనే అవన్నీ ఆవిర్భవించాయి. ఈ సంగతి ఆయన గ్రహించకపోలేదు. అయితే ఈ ప్రగతీ వికాసాలు ఇస్లాంతో ముడిపడి ఉన్నాయనే విషయం పైనే ఆయనకు వున్న సందేహం.

చరిత్రాత్మకమయిన ఈ సవాళ్ళ పై జరిగిన పరిశోధనా ఫలితమే ఈ పుస్తకం ఇస్లామీయ విప్లవానికి – ఆధునిక ప్రగతీ వికాసాలకు మధ్యనున్న సంబంధ బాంధవ్యాన్ని ఇందులో విశ్లేషించటం జరిగింది. ఈ సందర్భంగా చర్చనీయాంశంతో ముడిపడివున్న ఇతరత్రాపాక్షిక విషయాలను కూడా స్థూలంగా ప్రస్తావించటం జరిగింది.

వాస్తవంలో ఇస్లాం దేవుని మార్గదర్శకత్వము, దిక్సూచి ఈ మనిషికి పరలోకపు శాంతి సాఫల్య మార్గం చూపుతుంది. సైన్సు వికాసాన్ని, పారిశ్రామిక ప్రగతిని ప్రత్యక్షంగా సాధించి చూపటం ఇస్లాం ప్రధాన ఉద్దేశ్యం కాదు, అయితే ఇస్లామీయ విప్లవం సైన్సు, పారిశ్రామిక రంగాలలో జరిగిన ప్రగతికి సోపానం అయిందనేది మాత్రం నిర్వివాదాంశం. ఒకవేళ ఇస్లామీయ విప్లవమేగనక రాకుండా ఉంటే వైజ్ఞానిక, పారిశ్రామిక ప్రగతులు కూడా వెలుగులోకి రాకుండా ఉండేవి.

ఫలాన్ని అందజేయటమే వృక్షం యొక్క ప్రధాన ఉద్దేశం. కాని ఆ వృక్షం శాఖోపశాఖలుగా ఎదిగినపుడు అది ఫలాన్ని మాత్రమే గాక నీడను కూడా ఇస్తుంది. ఇస్లాం కూడా అంతే. దైవ మార్గదర్శకత్వపు ద్వారాన్ని ప్రజల కోసం తెరవటమే ఇస్లాం ప్రధానుద్దేశం. ఆ విధంగా ప్రజలు దేవుని శాశ్వత సామీప్యం పొందాలని అది కోరుతంది. కాని ఇస్లాం పరిపూర్ణంగా సత్యవంతమైనది. "మూర్తీభవించిన ఆసత్యం – పరిపూర్ణమైన సత్యం" – ప్రస్ఫుటమైందంటే చాలు, సర్వ విధాలా అది మానవత కోసం శుభప్రదం అయిపోతుంది. ప్రయోజనకరంగా పరిణమిస్తుంది. ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ మేలుకలిగిస్తుంది..

### అంధకారం నుండి వెలుగు వరకు :

దేవుడు ఒక సంపూర్ణమయిన ప్రపంచాన్ని నిర్మాంచాడు. ఇంకా ఆయన మనిషిని పరిపూర్ణ రూపంలో పుట్టించాడు. నువ్వీ ప్రపంచంలో ఉండు. దీన్నుండి లాభం పొందు అని మనిషికి చెప్పాడు. నీ సృష్టికర్త, నీ పూజనీయుడు ఒక్కడే ఆ ఒక్కదైవాన్నే పూజించు, ఆయన్ని తప్ప మరోకరిని నా ఆరాధ్యునిగా చేసుకోకు అన్న సంగతికి కూడా ఆయన మనిషికి తెలియజేశాడు.

కాని మనిషి భావ దాస్యంలో పడిపోయాడు అతను అగచర దేవుని పై తన ధ్యాసను నిలువలేకపోయాడు. రోజు రోజుకి అతను గోచర దైవాలు వైపుకు మొగ్గసాగాడు. తనకు పెద్దదిగా, అందంగా కనిపించిన ప్రతిదాన్ని దైవంగా భావించి లేదా దైవాంశ సంభూతం అనుకుని ఆరాధించసాగాడు. ఆ విధంగా ఒక వైపు మహాత్ములైన మనుషులకు ఒకలాంటి పవిత్రతను ఆపోదించటం జరిగితే, మరోవైపు ప్రకృతి పూజా పరంపర ప్రారంభమయింది. అదే గోచరాలపూజ (Phenomenal Worship) లేదా ప్రకృతి పూజ (Nature Worship) అని అనబడుతున్నది.

ఈ దైవతేర శక్తుల దాస్యానికి మరోపేరే 'షిర్క్'. ఈ షిర్క్ క్రమక్రమంగా విశ్వాసం మరియు ఆచరణల కోణాలన్నింటి పై దట్టంగా అలుముకుంది. శుభం – అశుభం వంటి కృత్రిమ కాల్పనిక విశ్వాసాలనుసారం అది కుటుంబ ఆచారాలలో అంతర్లీనమైపోయింది. దైవ సంబంధమైన రాజు (Divine King) అను సిద్ధాంత రూపంలో అది రాజకీయ వ్యవస్థలో అనివార్య అంశం అయిపోయింది.

ఇదీ ప్రాచీనకాలపు మతం. ప్రాచీన ప్రపంచం సంపూర్తిగా కాల్పనిక విశ్వాసాలపై నెలకొంది. దాన్నె మతం పరిభాషలో షిర్క్ అనీ, సాహిత్య భాషలో మూఢ నమ్మకాల దాస్యం (Supresition) అని అనటం జరుగుతోంది.

వెనుకటి కాలాల్లో ఏ ప్రవక్త వచ్చినా ఈ దోషాలను సరిదిద్దడానికే వచ్చారు. వారు అన్ని కాలాల్లోనూ ప్రభవించి; షిర్క్ (బహుదైవారాధన)ను విడనాడండి, ఒకే దేవుణ్ణి ఆరాధించండి అనే సందేశం ఇచ్చారు. ఒక ఉల్లేఖనం ప్రకారం ఆదిమానవుడైన ఆధం మొదలుకుని ఏసుక్రీస్తు వరకు లక్షకంటే ఎక్కువ మంది ప్రవక్తలే వచ్చారు. కాని మనిషి వాళ్ళ మాటను శిరసావహించేందుకు సిద్ధపడలేదు. ప్రవక్తల సందేశం సత్యధర్మ ప్రకటన వరకే ఉండిపోయింది గాని సత్య ధర్మ విప్లవ స్థాయికి చేరుకోలేకపోయింది.

విగ్రహారాధన లేక మూఢనమ్మకాలను అంతమొందించే విషయం – మామూలు భావంలో ఇది కేవలం ఒక మత విషయం మాత్రమే కాదు. ఇది మనిషి జీవన వ్యవహారలన్నింటితోనూ సంబంధం కలిగినది. వాస్తవంలో ఆ మూఢనమ్మకాల ఆధిపత్యం మానవ పురోగతికి సంబంధించిన అన్ని కోణాలను అణచిపెట్టి ఉండేది.

అది, ప్రకతి (Nature)కి 'పవిత్రత' అనే బిరుదు నిచ్చి, దాన్ని గురించి పరిశోధన జరపాలన్న ఆలోచన మనిషికి రాకుండా అడ్డుపడింది. వేటినయితే నేడు వైజ్ఞానిక, పారిశ్రామిక ప్రగతులని అంటున్నామో ఆయ సంఘటనలన్నీ ప్రకృతి పరిశోధనల అనంతరమే ఉనికిలోకి రావలసి ఉండేవని. వివిధ రకాల నిరాధారమైన కాల్పనిక సూత్రాల ఆధారంగా మనుషుల మధ్య హెచ్చుతగ్గుల, నిమ్నోన్నతల విశ్వాసాలను నెలకొల్పుతుంది. అవి వర్థిల్లుతున్నంత కాలం మానవ సమానతల యుగానికి నాంది పలకటం అసంభవమై ఉండింది. అలాగే – నేడు మనం ఏ ఏ వస్తువలనయితే వెలుగుబాటలని, ప్రగతి అని అంటున్నామో అవన్నీ ఉనికిలోకి రావటం అసాధ్యమైపోయేది. ఎందుకంటే వాటిని ఆవిష్కరించటం కోసం ప్రపంచానికి వైజ్ఞానిక దృష్టి కావలసి ఉండింది. కాని మూఢ నమ్మకాల దృష్టికోణం వైజ్ఞానిక దృష్టి కోణాన్ని వెలుగులోకి రానీయకుండా తొక్కిపెట్టింది. మనిషిని మూఢ నమ్మకాల ఊబిలోంచి అంధకార బంధురమైన యుగంలో నుంచి వెలికి తీయడానికి ఉత్త తాత్వికం, సందేశ కార్యక్రమాలు సరిపోవని ప్రవక్తలు చేసిన నిరంతర కృషి నిరూపించింది. ఆ కాలపు ప్రభుత్వాలు కూడా అప నమ్మకాల ఆధారంగా ఏర్పడేవి. అపనమ్మకాల వాతావరణం నెలకొని ఉండటంలోనే రాజుల ప్రయోజనం ఇమిడి ఉండేది. రాజరికం రాజుల జన్మ హక్కన్న విషయంలో ప్రజలకు ఎలాంటి అనుమానం రాకుండా ఉండాలన్నది రాజుల ఉద్దేశ్యం. కనుక వాళ్ళు విగ్రహారాధనకు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పై సైనిక చర్య జరిపేవారు.

దీన్ని ఎదుర్కోవటం ఎలా అన్నది ప్రశ్నగా మిగిలింది. సంక్లిష్టమయిన ఆ సమయంలోనే – క్రీ.శ. 6వ శతాబ్దిలో – అంతిమదైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రభవించటం జరిగింది. దేవుడు తన ప్రత్యేక నిర్ణయానుసారం ఆయన్ని సందేశ ప్రదాతగానే కాకుండా దుష్టశిక్షణ శిష్టరక్షణ కోసం సైనిక చర్య (Military Operation) చేసే వానిగా కూడా నియమించాడు.

## దుష్టశిక్షణకై

దివ్య ఖుర్‌ఆన్‌లో ఇస్లాం ప్రవక్త (స)ను ఉద్దేశించి ఇలా సెలవీయబడింది : (ఓ ముహమ్మద్!) నువ్వు ప్రజల్ని చీకట్ల నుండి వెలికి తీసి వెలుగులోకి తీసుకురావటానికని మేము ఈ గ్రంథాన్ని నీపై అవతరింపజేశాము (14:1).

మానవళిని చీకట్ల నుండి వెలుగులోనికి తీసుకువచ్చే కార్యక్రమం ప్రవక్తలందరికీ ఇవ్వబడింది. అయితే అంతిమ ప్రవక్త మానవాళికి కేవలం సందేశం అందజేసి వాళ్ళ మానాన వాళ్ళని కాపాడటం కోసం అవసరమయితే చర్య కూడా చేపట్టడం. ఈ చర్యకు కార్యరూపం ఇవ్వటానికి కారణభూతమయ్యే పరిస్థితులను, అవకాశాలను కూడా దేవుడు తన చివరి సందేశహరునికి హామీ ఇచ్చాడు.

ఈ విషయమే హదీసు (ప్రవక్తగారి ప్రవచనాలు)లో పలు విధాలుగా వెల్లడయింది. ఒక హదీసులోని పదాలు ఇవి : అల్లాహ్ ఎవరి ద్వారానయితే మిథ్యావాదాన్ని నిర్మూలిస్తాడో. ఆ నిర్మూలకుణ్ణి నేనే (సహీ అల్ బుకారి : 3532) దీన్ని బట్టి విదితమయ్యే దేమిటంటే మహాప్రవక్త (స) గారు కేవలం సందేశహరులు మాత్రమే కాదు, దుష్టశక్తుల భరతం పట్టడానికి ఎన్నుకున్న సత్య ధర్మ ధ్వజవాహకులు కూడాను. ఆయన ఏక కాలంలో సందేశ ప్రదాత మాత్రమే గాక తన సందేశానికి ప్రజలు స్పందించేలా చేసేవారు కూడాను. అంతిమ ప్రవక్త గారి ఈ ఉద్యమం పరిపూర్ణమవటానికి సద్వర్తనులైన మానవులతో పాటు దైవదూతలు కూడా తోడ్పడ్డారని దివ్య ఖుర్‌ఆన్ వచనాలు ద్వారా వ్యక్తమవుతున్నది.

దేవుడు ఒక నవయుగానికి నాంది పలకాటానికి, శుభప్రదమయిన వ్యవస్థను ఉనికిలోకి తీసుకురావటానికే ఇదంతా చేయవలసి వచ్చిందిమరి !

# విగ్రహారాధన వైపుకు

దైవగ్రంథమయిన ఖుర్‌ఆన్ ప్రకారం మానవ సంతతి ఆదం ద్వారా ఆరంభమయింది. నీ సంతతి ఏకేశ్వరోపాసన చేయాలని అల్లాహ్ అదిమానవుడైన ఆదంతో చెప్పాడు. ఈ ధర్మంలోనే నీబాగోగులున్నాయి. ఈ జీవన విధానంలోనే నీ ఇహపర శ్రేయస్సు సాఫల్యం ఉంది అని కూడా దేవుడు సెలవిచ్చాడు. ప్రారంభం కాలంలో కొన్నాళ్ళదాకా ప్రజలు సన్మార్గాన్ని అవలంభించారు. ఆ తరువాత కాలక్రమేణా చెడు ప్రబలిపోయింది. అందుచేత అల్లాహ్ తన సందేశహరులను పంపవలసిన అవసరం ఏర్పడింది. (ఆల్ బఖర 2:213).

హజ్రత్ మసీహ్ (అలైహి)కి దాదాపు 3 వేల సంవత్సరాల పూర్వం నూహ్ బిన్ లామఖ్ పుట్టారు. అల్లాహ్ ఆయన్ని ప్రవక్తగా నియుక్తుణ్ణి చేసి మానవ సంస్కరణా కార్యక్రమం అప్పగించాడు. అప్పటి నుంచి మర్యమ్ కుమారుడైన మసీహ్ (ఏసుక్రీస్తు) కాలం వరకు నిరంతరం ప్రవక్తలు ప్రభవిస్తూనే ఉన్నారు. వారంతా మానవాళిని మంచి మార్గం వైపుకు పిలిచారు. కాని ప్రజలు సంస్కరణా మార్గంలోకి తిరిగిరావటానికి సిద్ధం కాలేదు. (మోమినూన్ 23:44).

ఈ చెడుకు మూలం కారణం ప్రజల బాహ్య దృష్టి. అయితే ఏకేశ్వరోపాసం (తౌహీద్) బాహ్య దృష్టికి అతీతమైనది. ఆగోచరుడైన ఆరాధ్యుని విశ్వసించి సేవించటమే ఏకేశ్వరోపాసనా ఉద్దేశ్యం. ప్రజలు కనిపించని దైవాన్ని నమ్మలేకపోయారు. వారికి ప్రత్యక్ష దైవమే కావలసి వచ్చింది. కనిపించే వాటినే వారు మొక్కసాగారు. ప్రపంచం ఏకేశ్వరోపాసనా సిద్ధాంతంతో ప్రారంభయినప్పటికీ కాలచక్రపు మొట్ట పల్లాలోపడి అది బహుదైవోపాసన (షిర్క్)కు నిలయం అయిపోయింది. కాగా, ఏకేశ్వరోపాసన (తౌహద్) అన్నిటికన్నా గొప్పసత్యం. మానవుడు గనక ఏకేశ్వరోపాసన పై నిలకడ చూపినట్లయితే అతని వ్యవహారాలన్నీ సక్రమం అవుతాయి. అతను గనక ఏకేశ్వరోపాసను విడనాడితే అతని వ్యవహారాలన్నీ దోషపూరితం అయిపోతాయి. ఏకేశ్వరోపాసన సమస్త మానవళి ఉత్థాన పతనాలకు కాలమానం లాంటింది.

దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా అనబడింది : అల్లాహ్‌యే ప్రతి వస్తువును సృష్టించినవాడు. ఆయనే ప్రతి దానికి పర్యవేక్షకుడు భూమ్యాకాశాల తాళం చెవులు ఆయన అధీనంలోనే ఉన్నాయి. మరెవరయితే అల్లాహ్ సూచనలను ధిక్కరించారో వారే నష్టానికి గురైనవాళ్లు. అనండి : ఓ అవివేకులారా! దైవేతరుణ్ణి ఆరాధించమని మీరు నాతో అంటున్నారా? మీ వైపుకు, మీ పూర్వీకుల వైపుకు వహీ (సందేశం) పంపబడింది. మీరు గనక బహుదైవారాధనకు ఒడిగట్టినట్లైతే మీ ఆచరణ అంతావృధా అయిపోతుందని, మీరు నష్టంలో పరిపోతారని కూడా మీతో చెప్పబడింది. కేవలం అల్లాహ్‌ను ఆరాధించేవారు, కృతజ్ఞతలు తెలిపేవారు కండి (అని కూడా చెప్పబడింది). కాని జనులు అల్లాహ్‌ను ఏ విధంగా గౌరవించాలో ఆ విధంగా గౌరవించలేదు. ప్రళయదినాన భూభాగమంతా ఆయన గుప్పెట్లో ఉంటుంది. ఆకాశాలు ఆయన కుడిచేతిలో చుట్టబడి ఉంటాయి. దైవాన్ని వదలి వీళ్ళు వేటినయితే పూజిస్తున్నారో వాటి నుండి ఆయన పరిశుద్ధుడు. (అజ్జుమర్ 39:62-67)

ఇదీ ఏకేశ్వరోపాసన పట్ల విముఖత చూపిన కారణంగా పరలోకంలో కలిగే పర్యవసానం. ఏకేశ్వరోపాసన ప్రపంచంలోని అతిపెద్ద సత్యం కావటం వల్ల, ఏకేశ్వరోపాసనా మార్గాన్ని విడిచిపెట్టినవాడు తిరుగులేని వాస్తవాన్ని త్రోసిపుచ్చినట్లే. ఎవరయితే ఈ తిరుగులేని వాస్తవాన్ని కాదు పొమ్మన్నారో వారి జీవితం పరలోకంలోనే కాదు, ఇహలోకంలోనూ భ్రష్టుపట్టిపోతుంది. ఈ విషయమే పైన పేర్కొనబడిన దివ్య వచనంలో చెప్పబడింది.

దీనికి మూల కారణం ఏమిటంటే, దేవుని ఏకత్వపుభావన మానవనైజంతో ముడిపడి ఉంది. మనిషి తననైజం కోరుతున్న దాని ప్రకారం అతడు దైవాన్ని విశ్వసించకా తప్పదు, విశ్వేశ్వరుని ముందు తలవంచకా తప్పదు. మానవుడు బాహాటంగా ఒకే దైవాన్ని త్రోసి రాజగలడేమో గాని నైజాన్ని మాత్రం ధిక్కరించజాలడు. పర్యవసానం తెలిసిందే. సృష్టికర్తను విశ్వసించ నిరాకరించేవారు. సృష్టితాల ముందు తలవంచటం ద్వారా ప్రతిమూల్యం చెల్లించాల్సి ఉంటుంది. వాస్తవంలో వారు ఒక్క దైవానికి ఇవ్వవలసిన ఉన్నత స్థానాన్ని దైవేతరులకు ఇస్తున్నారు. ఆ విధంగా వారు తమకు తెలియకుండానే తమలాంటి మామూలు వ్యక్తులకు బానిసలైపోతున్నారు.

ఈ సృష్టి ప్రపంచానికి కర్త, యజమాని దేవుడే సిసలయిన గౌరవోన్నతులన్నీ ఆయనకే చెందినవి. మానవుడు నిజదైవాన్ని తన ఉన్నతాధికారిగా చేసుకున్నప్పుడే అతను గౌరమున్నతులను అర్హుడైన శక్తిమంతుణ్ణి ఉన్నతుణ్ణిడుగా చేసుకున్నట్లు లెక్క. దైవాన్ని తన సర్వోన్నతుడుగా నమ్మినపుడు మనిషి తిరుగులేని వాస్తవం పైకి వచ్చేస్తాడు. అప్పుడు అతని జీవితం వాస్తవికతతో కూడిన జీవితంగా మారిపోయింది. అది అన్ని రకాల వైరుధ్యాలకు, వ్యాఘాతాలకు దూరం అయిపోతుంది. అతని ఆలోచనలు, ఆచరణలు సరైన దిశలో పయనించసాగుతాయి. అతని అస్థిత్వం విశ్వ వ్యవస్థతో పూర్తిగా సామరస్యం చెందుతుంది. అతని ఉనికికి – ప్రకృతికి మధ్య ఎప్పుడూ ఎక్కడా ఎలాంటి వ్యతిరేకత ఏర్పడదు.

తద్భిన్నంగా మనిషి నిజదైవాన్ని కాదని దైవేతరులను పూజించసాగితే, ఒక్కడైన వానికి ఇవ్వవలసిన గౌరవాన్ని చిల్లర దేవుళ్ళకు ఇవ్వటం మొదలెడితే అతని వైఖరి అంతా అవాస్తవికమయిన వైఖరిగా మారిపోతుంది. ఇప్పుడతను ప్రకృతితో, ప్రపంచ సత్యాలతో ఎక్కడా పొసగని వస్తువుగా – ఆర్థిరహితమయిన అస్థిత్వంగా – మిగిలిపోతాడు. అతని జీవితమంతా సత్యబద్ధత పై గాక మూఢ విశ్వాసాలపై సాగిపోతుంది.

ఈ విషయాన్ని ఒక ఉదాహరణ ద్వారా అవగాహన చేయవచ్చు. క్రైస్తవ సోదరులు 'త్రిత్వం' (Trimity) ప్రకారం మర్యమ్ కుమారుడైన మసీహ్ (ఏసుక్రీస్తు)ని దైవంగా చేసుకున్నారు. ప్రామాణికమయిన చారిత్రక ఆధారాల ప్రకారం హజ్రత్ మసీహ్ మర్యమ్ కుమారుడు. అయితే క్రైస్తవ సోదరులు మత విశ్వాసంలో అతిశయానికి పోయి ఏసుక్రీస్తుకు దేవుని కుమారుడు అన్న హోదా కల్పించారు. ఏ ఏకేశ్వరుడైతే ఉన్నతుడో, సార్వభౌమాధికారినికి ప్రభువో, ఏసుక్రీస్తుఓ సహా సమస్త జనులను పుట్టించాడో ఆయనకు ఇవ్వవలసిన గౌరవాన్ని క్రైస్తవుల ఏసుక్రీస్తుకు ఇచ్చేశారు.

తత్కారణంగా వారు పరస్పర వ్యతిరేకమయిన విషయాలకు లోనయ్యారు. వారి ఆలోచనలు, సిద్ధాంతాలు పరస్పర విరుద్ధాంతాలకు నిలయమైపోయాయి. ఉదాహరణకు సూర్యమండల వ్యవస్థకు సంబంధించి క్రైస్తవ శాస్త్రవేత్తలు ప్రతిపాదించిన సిద్ధాంతాలనే చూడండి.

గ్రీకు దేశంలో ప్రాచీన ఖగోళశాస్త్రవేత్త టాలెమీ (Ptolemy) జన్మించాడు. లాటిన్ భాషలో పెద్ద గ్రంథం వ్రాశాడు. ఆ గ్రంథంలో అతను భూమి నిలబడి ఉందని, సూర్యచంద్రులు, గ్రహాలు దీనిచుట్టూ తిరుగుతున్నాయని సూత్రీకరించాడు. అతను క్రీ.శ. ఒకటి, రెండు శతాబ్దాలకు (90–168) చెందినవాడు. క్రైస్తవ మతాచార్యుల ప్రోద్బలంతో ఈ సిద్ధాంతం ప్రజాబాహుళ్యంలోకి బాగా చొచ్చుకుపోయింది. క్రీ.శ. 16వ శతాబ్దంలో కూపర్ నికస్ వచ్చి ఖండించే దాకా అది మానవమస్తిష్కాలను శాసిస్తేనే ఉండింది.

క్రైస్తవుల విశ్వాసాలలో ప్రధానమైనది పాప పరిహారం. దీని ద్వారా దేవుడు సమస్త జనులకు ముక్తినిస్తాడని క్రైస్తవ పండితులంటారు. మోక్షం అనేది ఒక ప్రధానాంశం. అదోక కేంద్ర సంఘటన అది కేవలం మానవ జాతులతో మాత్రమే గాక విశ్వ ప్రపంచమంతటితో సంబంధం కలిగి ఉంది. సమస్త లోకానికి చెందిన ఈ

కేంద్రీకృత సంఘటన (పాప పరిహారం కావటానికి ఏసుక్రీస్తు శిలువ ఎక్కటం) భూభాగం పై సంభవించడం వల్ల క్రైస్తవ పండితుల అనుసారం భూభాగం విశ్వమంతటిలోకీ అత్యంత ముఖ్యమయిన స్తలంగా – కేంద్ర బిందువుగా ఖరారయింది. అందుకే క్రైస్తవ మతాచార్యులు టాలేమి ప్రతిపాదించిన భూకేంద్ర (Geocentric) సిద్ధాంతాన్ని గట్టిగా సమర్ధించడమే గాక దానికి మతపరమయిన స్థాయిని ఆపాదించేదాకా పోయార్ను.

సూర్యణ్ణి కేంద్రాంశం (Heliocentric Theory) వర్ణించే సిద్ధాంతాలన్నింటినీ క్రైస్తవ పండితులు ఖండించడానికి ప్రయత్నించారు. ఎట్టకేలకు కూపర్నికస్ (Coperniocus), గెలీలియా (Galileo), కెప్లర్ (Kepler) వంటి శాస్త్రవేత్తల పరిశోధనాలు క్రైస్తవుల నమ్మకాన్ని మిధ్య అని ఖరారు చేసే దాకా అవి అప్రతిహారంగా కొనసాగాయి.

ఎన్సైక్లోపీడియా బ్రిటానికా (1984) వ్యాస రచయిత ఏమన్నారంటే క్రైస్తవుల ప్రకారం మోక్ష మార్గం విశ్వజనీనమయిన సంఘటన. ఏసుక్రీస్తు మోక్ష ఆచరణ విశ్వజనీన భావం కలిగినది. అది మానవులు మొదలుకుని జంతువుల వరకు ప్రాణులన్నింటికీ వర్తిస్తుంది. అయితే – విశ్వమనే మహాసాగరంలో భూమి ఒక రేణువులాంటిది మాత్రమేనని ఆధునిక ఖగోళ శాస్త్రం చెబుతోంది. ఈ యదార్థం దృష్ట్యా స్వయంగా ఏసుక్రీస్తు పాప విముక్తి కర్మ కూడా కొంత వరకు ప్రాముఖ్యతను కోల్పోయింది. మోక్షమనే దైవిక క్రియ లెక్కలోకిరాని (భూ) భాగం పై ఒక చిన్న సంఘటనగా మిగిలిపోయింది.

In view of this fact, the meaning of Christ itself lost some of its impact, and the divine act of salvation appeared herely as a timyepisode within the History of an in a significant little star (4/522)[5].

ఈ లోకాన్ని సృష్టించినవాడు, పాలకుడు, పోషకుడు, వ్యూహ రచయిత – సర్వస్వం – ఒక్కడే. అన్ని రకాల గొప్పతనం, సార్వభౌమత్వం ఆయనకే సొంతం. ఆయనకు తప్ప మరెవరికీ, ఎటువంటి గొప్పతనం లేదు – ఎవరికీ ఎలాంటి అధికారం లేదు. కాబట్టి ఆ ఏకేశ్వరుణ్ని కాదని ఇతరులకు ఎవరికయినా ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని ఆపాదించడానికి ఎప్పుడు ప్రయత్నించినా ప్రకృతితో – విశ్వంతో – వ్యాఘతం తప్పదు. సువిశాలమైన జగతిలో ఆ కాల్పనిక సిద్ధాంతం ఎక్కడా పొసగదు.

ఈ కారణంగానే బహుదైవారాధనా (షిర్క్) సిద్ధాంతం మానవ ప్రగతి పథంలో అవరోధంగా తయారవుతుంది. కాగా ఏకేశ్వరోపాసనా (తౌహీద్) సిద్ధాంతం మనిషి కొరకు అన్ని రకాల ప్రగతి శీలక ద్వారాలను తెరుస్తుంది.

## ఇస్లాం సిద్ధాంతం

ఖుర్‌ఆన్ ప్రకారం దైవ ప్రవక్తలందరి సందేశం ఒక్కటే. వారు అన్ని కాలాల మానవులతో ఒకే మాటన్నారు. 'మీరు అల్లాహ్‌ను సేవించండి. ఆయన తప్ప మీ కోరకు మరో ఆరాధ్యుడు (ఇలాహ్) లేడు' అనే వారు బోధించారు. (ఖురా ఆన్ 7:59)

'ఇలాహ్' అనేది ఒక అద్భుతమయిన అస్థిత్వం. ఇంకా, అది ఎంత ఉన్నతమైనదంటే దాని అద్భుతాలను, చమత్కారాలను చూసి మనిషి ఆశ్చర్యచకతుడవ్వాలి. అతనిలో ఒక విధమయిన దివ్యానుభూతి కలగాలి. అతని హృదయంలో పవిత్రత ఉన్నత స్థానాన్ని పొందగలిగి ఉండాలి. దాని ముందు మనిషి నిర్నిబంధంగా లొంగిపోవాలి. మనసారా నాష్టాంగపడి తన నిస్సహాయ స్థితిని వ్యక్తం చేసుకోగలగాలి. మనిషిలో ఇటువంటి భావనను కలిగించగలిగేదే 'ఇలామ్'.

ఈ భావంలో ఒక్క అల్లాహ్ (సర్వేశ్వరుడు) మాత్రమే ఇలాహ్ (ఆరాధ్యుడు, పూజనీయుడు) కాగలడు. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. ఇంకా ఆయన దైవత్వంతో ఎవరూ సహవర్తులు కారు. నిజమయిన ఆరాధ్య దైవాన్ని ఆరాధ్యుడుగా అంగీకరిస్తే అది సకల శుభాలకు సరోవరం అవుతుంది. దానికి బదులు బూటకపు దైవాన్ని నిజదైవంగా పూజిస్తే సకల చెడుగులకు మార్గం తెరచుకుంటుంది.

## సకల రుగ్మతలకు మూలం

పవిత్రం కాని దానికి పవిత్రతను అపాదించటం అనర్ధదాయకం అది కీడుకు మూలం. దీన్నే ధార్మిక పరిభాలో "షిర్క్" (బహుదైవారాధన) అవటం జరిగింది. దివ్య ఖుర్ ఆన్‌లో షిర్క్ మహాపరాధం (లుక్మాన్ : 31)గా వర్ణించబడింది.

ఒక వస్తువును ఉంచాల్సినచోట ఉంచకుండా వేరేచోట ఉంచటం అపరాధం, అన్యాయం (జుల్మ్). 'షిర్క్'ను మహావరాధం అని ఎందుకనబడిందంటే ఈ చర్యకు బడిగట్టేవాడు దైవేతర వస్తువులను శక్తులనుతెచ్చి దేవుని సరసన నిలబెడతాడు. పవిత్రం, ప్రామాణికం కాని వాటిని తెచ్చి అతను పవిత్రను అంట గడతాడు. వాటికి లేనిపోని మహత్తులను కల్పిస్తాడు. ఒక్కదైవానికి ఇవ్వవలసిన గౌరవ స్థానాన్ని చిల్లరదేవుళ్లకు ఇచ్చేస్తారు.

ఈ మహావరాధానికి పాల్పడిన కారణంగా అతని ఆరాధన పెడత్రోవపడుతుంది. తన స్థాయికి ఏ మాత్రం తగని అల్పమయిన – వాటిని పూజించసాగుతాడు. తత్కారణంగా దేవుని నీడను కోల్పోతాడు. ఎవరి ఆశ్రయం తప్పలోకంలో మరో నిజమయిన ఆశ్రయంలేదో దానికి నోచుకుకుండా పోతాడు. దైవను గ్రహాలకు నోచుకోకుండా పోయినవాడు శాశ్వతంగా దౌర్భాగ్యానికి గురయిపోయాడన్న మాట! ఎందుకంటే, ఒక్క అల్లాహ్‌కు తప్ప మరెవరికీ ఇతరులకు వరాలిచ్చే శక్తి లేదు.

ఇది శాశ్వత జీవితమయిన పరలోకానికి చెందిన నష్టం. కాని తాత్కాలిక జీవితమయిన ఇహలోకంలో కూడా ఇది నష్టకరం తప్ప మరోకటికాదు. ప్రాచీన కాలంలో మానవుడు ఎన్నో బూటకపు వస్తువులను పవిత్రమయినవిగా నమ్మాడు. తత్కారణంగా అతను నిరంతరం కష్టనష్టాలను చవి చూడాల్సి వచ్చింది.

ఈ బహుదైవోపాసనా భావం మూలంగా ఇంకా అనేక మూఢ విశ్వాసాలు రూపొందాయి. మరో మాటలో చెప్పాలంటే అంధవిశ్వాసాల పరంపరకు విత్తనం నాటుకుంది. ఉదాహరణకు ఆకాశంలో మెరుపు తీగ కానవస్తే దాన్ని దేవత ఘుళిపించిన కొరడాగా భావించటం జరిగింది. సూర్య గ్రహణమో, చంద్రగ్రహణమో పడితే దేవతలకు ఏదో విపత్కర పరిస్థితి ఎదురయిందని తలపోయసాగారు. ఇలాంటి మూఢ విశ్వాసాలు మానవ సమాజాల్లో బాగా వ్రేళ్లూనుకున్నాయి.

"పవిత్రత" పేరుతో మొదలయిన ఈ బహుదైవారాధనా భావం స్వార్థపరులైన మతనాయకులకు, పూజారులకు సువర్ణావకాశంగా పరిణమించింది. కనుక వాళ్లు ఈ నమ్మకాన్ని మరింత వ్యవస్థీకృతం చేశారు. దైవానికి ప్రజలకు మధ్య తమనుతాము వారధులుగా చెప్పుకుని జనసామాన్యాన్ని తేలిగ్గా దోచుకున్నారు. మతాధిపతుల ప్రసన్నతలోనే దైవ ప్రసన్నత ఇమిడి ఉందనే విషయాన్ని కల్పించి ప్రచారం చేశారు.

ఈ అంధ విశ్వాసం ద్వారా అందరికన్నా ఎక్కువ లాభం పొందింది రాజులు, ప్రజల నాడిని పసిగట్టిన రాజులో దైవిక రాజు (God king) సిద్ధాంతాన్ని ప్రయోగించారు. రాజులంటే ఇంకా చెప్పేదిముంది. ఏ సమాజంలోనయినా రాజుల వద్ద ధనబలానికి కొరత ఉండదు. భజనపరుల కొరత కూడా ఉండదు. ఈ ఒనరులన్నింటినీ ఉపయోగించుకుని రాజులు తాము సామాన్య జనులకన్నా ఉన్నతులమనే భావనను ప్రజల్లో పెంచి పోషించారు. తాము అవనిపై దేవుని ప్రతినిధులమని నొక్కి చెప్పారు. దేవునికి – ప్రజలకు తాను వారధిలాంటి వాడినని ఒకడంటే, వేరొకడు ఇంకాస్త ముందుకు పోయి తాను భగవత్ స్వరూపుడనని నమ్మించాడు. ఈ విధంగా ప్రాచీనకాలంతో రాజులు నిరంకుశ అధికారినికి ప్రభువులై ప్రజలపై పెత్తనం చెలాయించాడు.

ఎన్ సైక్లుపీడియా బ్రిటానికి (1984) వ్యాసరచయిత పవిత్ర రాజరికం (Sacred kingship) గురించి రాస్తూ ఇలా అన్నాడు. మతం పరిపూర్ణంగా వ్యక్తి జీవితంతో, సామూహిక జీవితంతో ముడిపడి ఉన్నంత కాలం రాజరికం వివిధ స్థాయిల్లో మత సంస్థలతో సంబంధాలు కలిగి – ఏదో ఒక కారణం ద్వారా 'పవిత్రమైనది'గా భావించబడని రాజరికం ఏదీ లేదు.

At one time,when Religion was totally connected with the whole existence of the individual as well as that of the community and when kingdoms were in varying degrees connected with religions powers or religions institutions there could be no kingdom that was not insome sensacred (16/118)[6].

లార్డ్ ఏక్టిన్ (1832 – 1902) ఏమన్నారంటే అధికారం చెడగొడుతుంది. మరియు సంపూర్ణ రాజరికం పూర్తిగా అవినీతి పరుస్తుంది.

Power carrupts and absolute power corrupts absolutley

ప్రాచీన కాలపు షిర్క్ (బహు దైవరాధన) రాజులకు పవిత్ర స్థానం కల్పించి ఏక కాలంలో రెండు చెడులను సమాజంలో సృష్టించింది. అధికార (రాజకీ) వ్యవస్థలోని చెడులను అది పరాకాష్టకు చేర్చింది. ఇక రాజులను మార్చటం ప్రజల తరం కాని పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే భగవత్ స్వరూపుడు, దైవాంశసంభూతుడు అయిన చక్రవర్తిని పదవీ బ్యాతుణ్ణి చేయటం మహాపాపం. దాన్ని గురించి ప్రజలు కనీసం ఆలోచించన యినాలేరు. మరి అటువంటప్పుడు ఆ చక్రవర్తి పెట్టే హింసల నుండి విముక్తులయ్యే దిక్కుఏది?

ఈ రాజకీయ చెడుకు – ఫ్రాన్స్ చరిత్రకారుడు హెన్రీప్రేన్ చేత సామ్రాజ్య నిరపేక్షత్వం (Empirical Absolutism)గా వర్ణించబడిన రాజకీయ చేడుగు – ప్రగతి కీలక మార్గాలన్నింట్లోనూ అడ్డుగోడలా తయారయింది. ఇస్లాం ఆవిర్భవించి ఈ ప్రాపంచిక రాజరికం నడ్డివిరిచిన తరువాతనే మానవత కొరకు అన్ని రకాల ప్రగతి వికాసాల ద్వారాలు తెరుచుకోగలిగాయి. ఈ విషయమై హెన్రీ ప్రేన్ పుస్తకాల అధ్యయనం ఎంతో అవసరం.

హెన్రీ వాదనలోని సారాంశం ఇది ; ...................... సముద్రానికి ఇరువైపులా విస్తరించి ఉన్న ప్రాచీన రోము సామ్రాజ్యం భావ ప్రకటనా స్వాతంత్ర్యాన్నిహరించి మానవాభ్యుదయ ద్వారాలను మూసివేసింది. మానవ మస్తిష్కం స్వేచ్ఛాయుత వాతవరణంతో ఆలోచించి ప్రణాళికలు రచించినంత వరకు మానవ ప్రగతికి మార్గం సుగమం కాదన్న సంగతి అందరికీ విదితమేకదా!

మానవ పురోగతిని అడ్డుకున్న వారి జాబితాలో మీ రచయిత ఈరాన్ సామ్రాజ్యాన్ని కూడా చేరుస్తున్నాడు. ప్రాచీన కాలంలో అవనిలోని అధిక భాగం ఈ రెండు సామ్రాజ్యశక్తుల అధీనంలోనే ఉండేది. వారి పాలనలో ప్రజల ఆలోచనలు కూడా రాజు గారి ఆలోచనలతోనే సామరస్యం చెందుతూ ఉండాల్సిందే. యధారాజా తథా ప్రజ! రాజు భావాల, భావనల పరిధిని దాటి స్వేచ్ఛగా తమదైన పంథాలో – ఆలోచించి ఆచరించే స్వేచ్ఛ ఎవరికీ లేదు. ఈ కారణంగానే శతాబ్దాల తరబడి ఏలినప్పటికీ రోమ్ మరియు ఈరాన్ సామ్రాజ్యాలు విస్తరించివున్న ప్రాంతాల్లో విజ్ఞానం వికసించలేకపోయింది.

ప్రవక్త మరియు ప్రవక్త సహచరులు ఆశ్చర్యకరమయిన రీతిలో – సాధ్యమైనంత వరకు తక్కువ రక్తాన్ని చిందించి ఈ రాజరికాలను లొంగదీసుకున్నారు. ఆ విధంగా వారు స్వేచ్ఛాభిప్రాయానికి, భావ ప్రకటనా స్వాతంత్ర్యానికి మార్గం సుగమంచేసి సర్వతోముఖ మానవ ప్రగతికి నాంది పలికారు.

# పరిశోధనా స్వాతంత్ర్యం

బారోనా కారా డీ వాక్స్ (Baron Carra de Vaux) వ్రాసిన సుప్రసిద్ధ గ్రంధం "ఇస్లాం వారసత్వం" (The Legacy of Islam) 1931లో ప్రచురితమయింది. ఈ గ్రంథంలో రచయిత అరబ్బుల ఘనకార్యాలను అంగీకరిస్తూనే వారిని కేవలం గ్రీకుల శిష్యులుగా అభివర్ణించాడు. బెర్ట్రాండ్ రసెల్ తన గ్రంథమయిన "మిస్టరీ ఆఫ్ వెస్టర్న్ ఫిలాసఫీ"లో ఆరబ్బులను కేవలం అనువాదకులు (Transmitter)గా చిత్రించాడు. అరబ్బులు గ్రీకు శాస్త్రాలను అనువాదాల ద్వారా ఐరోపాకు తరలించారని అతని వాదన.

అయితే హేతుబద్ధంగా, చారిత్రకంగానూ ఇలా అనడం సబబుకాదు. అరబ్బులు గ్రీకు శాస్త్రాలను అధ్యయనం చేసి తద్వారా లాభాలు పొందిన మాట నిజమేననుకోండి. కాని ఆ తరువాత వారు ఐరోపా సమాజానికి ఇచ్చింది అంతకన్నా అనేక రెట్లు ఎక్కువ అన్న సంగతి విస్మరించరానిది. ఏ వస్తువయితే అరబ్బుల ద్వారా యూరోపియన్లకు అందిందో ఇంకా ఐరోపాలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి కారణభూతమయిందో అది గ్రీకుల్లో లేకుండింది. నిజంగానే అది గ్రీకుల్లో ఉండి ఉంటే చాలా కాలంముందే అది యూరోపియన్లకు దొరికిపోయేది – 'పునరుజ్జీవనం' కోసం యూరోపియన్లు అనవసరంగా వేయ్యేళ్ళుదాకా కాలయాపన చేస్తూ ఉండాల్సిన అవసరం ఉండేది కాదు.

ప్రాచీన గ్రీకు దేశం సాధించిన ప్రగతి కళలు, తత్వానికే పరిమితం అన్నది బహిరంగ సత్యం. వైజ్ఞానిక రంగంలో వారు సాధించిన ప్రగతి అసలు పరిగణణలోకి తీసుకోదగ్గదే కాదు. ఈ విషయంలో ఒక్క ఆర్కిమెడిన్ (Archimedes) కి మాత్రమే మినహాయింపు ఉంది. క్రీ.పు. 212లో ఆయన నగరం వెలుపల ఇసుక పై కూర్చుని జామెట్రీ లెక్కలు వేస్తుండగా ఒక రోము సైనికుడు వచ్చి హతమార్చాడు.

(J.M. Roberts, History of the World. P. 238)

వాస్తవమేమిటంటే సైన్సు భావాలు పుట్టి పెరగడానికి, సాంకేతిక పరమయిన ఆలోచనలో మొగ్గతొడగటానికి భావస్వాతంత్ర్యం ఎంతో అవసరం. కాని ఈ స్వేచ్ఛాయుత వాతావరణం ప్రాచీన యుగంలో ఇతరత్రా దేశాల్లోలాగా గ్రీకు దేశంలో కూడా లేదు. ఏథెన్స్ నగర యువకుల్లో స్వేచ్ఛాయుత భావాలను పెంచిపోసిస్తున్నాడన్న అభియోగం పై సోక్రటీస్ బలవంతంగా విషాన్ని త్రాగవలసి వచ్చింది. స్పార్టాకు చెందిన ప్రజలు కేవలం క్రియాత్మక అవసరాల నిమిత్తం చదవటం, వ్రాయటం నేర్చుకునేవారు. వారు ఇతరత్రా గ్రంథాలు చదవకుండా, వ్రాయకుండా నిషేధాజ్ఞలు జారీ చేయబడ్డాయి. ఏథెన్స్‌లో కళలు, తత్త్వ శాస్త్రాలు అభివృద్ధి చెందాయి. కానీ కళాకారులు, తాత్వికులు అక్కడ ప్రశాంతంగా బ్రతికి బట్టకట్టలేకపోయారు. ఎందరో కళాపిపాసులు, తత్వవేత్తలు దేశ బహిష్కరణ గావించబడ్డారు. కారాగారాల్లో కుక్కి వేయబడ్డారు. ఉరికంబాల పైకి ఎక్కించబడ్డారు. మరి కొందరు భయం కొద్ది దేశం వదలి పారిపోయారు. అటువంటి బాధితుల్లో ఏస్కిలాస్, యూరిఫాయిడ్స్, ఫిరియాస్, సోక్రటీస్, అరిస్టాటిల్‌లో కూడా ఉన్నారు.

ఏస్కిలాస్ (Aeschyals) హత్య చేయబడిన తీరును బట్టి ప్రాచీన గ్రీకు రాజ్యంలో వైజ్ఞానిక ప్రగతి అసలేమి లేదన్న సంగతి మరింత స్పష్టం అవుతుంది. ఎలూసినీన్ రహస్యాలు (Eleusimian Mystenics) బండారం బయటపెట్టిన నేరం పై అతన్ని హత్య చేశారు. తీరా చూస్తే ఆ రహస్యాలు నిర్హేతుకమైనవి. కాకమ్మకథల కోవకు చెందినవి కాని అవి గ్రీకు ఆలోచనా సరళిలో అనివార్య అంశాలుగా భావించబడేవి (EB - 3/1084)

ఆధునిక సైన్సు యుగం మొదలవక ముందు సైన్సు విషయంలో ఐరోపా పరిస్థితి ఏంటి? దీన్ని గురించి తెలుసుకోవాలంటే మచ్చుకు పోప్ సిల్వెస్టర్ (Pope Sylvestor - II) వృత్తాంతం పరిశీలించాలి. ఆయన గర్‌బర్ట్‌గా వ్యవహరించబడేవాడు. అతను క్రీ.శ. 945లో ఫ్రాన్సులో పుట్టాడు. క్రీ.శ 1003లో మరణించాడు. చాలా సమర్ధుడు. గ్రీకు మరియు లాటిన్ భాషలో మంచి ప్రావీణ్యం ఉండేదతనికి.

అతడు స్పెయిన్‌ను సందర్శించాడు. బార్సిలోనా (Barcelona) లో మూడేళ్ళు దాకా ఉన్నాడు. అక్కడ అతను అరబ్బుల శాస్త్రాలను అధ్యయనం చేసి ఎంతగానో ప్రభావితుడయ్యాడు. స్పెయిన్ నుండి తిరుగు ప్రయాణం చేస్తున్న సమయానికి అతని దగ్గర అనేక అరబ్బు గ్రంథాల అనువాదాలున్నాయి. జ్యోతిశాస్త్ర పట్టికను కూడా అక్కడి నుంచి తీసుకెళ్ళాడు. అరబ్బుల నుండి గ్రహించిన తర్క శాస్త్రాన్ని గణిత, ఖగోళ శాస్త్రాలను యూరోపియన్లకు నేర్పటం మొదలు పెట్టాడు. అయితే అతను తీవ్రమయిన వ్యతిరేకతను ఎదుర్కొనవలసి వచ్చింది. 'వీడు స్పెయిన్ నుంచి జాలవిద్య (చేతబడి) నేర్చుకువచ్చాడని' కొంతమంది క్రైస్తవ సోదరులు విమర్శించాసాగారు. మరికొందరు ఇంకా ముందుకుపోయి వీడికి పైశాచిక శక్తులు పట్టుకున్నాయని తూలనాడారు. ఆ విధంగా తీవ్రమయిన వ్యతిరేకతను ఎదుర్కొంటూ ఆ మహానుభావుడు 1003లో తనువు చాలించాడు. (EB - 17/899)[8].

ఇస్లాంకు పూర్వం మనకు తెలిసిన చరిత్రలో ఎక్కడా శాస్త్రీయ విజ్ఞానానికి సంబంధించిన స్వేచ్ఛ ఉన్నట్టు కనిపించదు. ఈ కారణంగానే ప్రాచీన కాలంలో అక్కడక్కడా శాస్త్రీయమైన ఆలోచనలకు వ్యక్తిగత స్థాయిలో అంకురార్పణ జరిగినప్పటికీ అవి ముందుకు సాగలేకపోయాయి. భావ స్వాతంత్ర్యం లేని కారణంగా ఆలోచనలు వికసించకుండానే వాడిపోయేవి.

అయితే ఈ విషయంలో తొలిసారిగా నూతన శకానికి నాంది పలికింది ఇస్లాం. అది ధార్మిక విద్యలను – ప్రకృతి శాస్త్రాలను ఒకదానికోకటి వేరు పరచింది. ధార్మిక జ్ఞానానికి మూలాధారం దైవసంకేతమని, అది దివ్య ఖుర్‌ఆన్ రూపంలో సురక్షితంగా ఉందని స్పష్టం చేయటం జరిగింది. కాని ప్రకృతి శాస్త్రాల విషయంలో మనిషి స్వేచ్ఛగా ఆలోచించి, పరిశోధనలు జరిపి కొంగ్రొత్త ఆవిష్కరణలు చేసేందుకు అవకాశం ఉందని కూడా విశదీకరించటం జరిగింది.

సహీహ్ ముస్లిం (సంపుటి – 4) గ్రంథములోని ఒక అధ్యాయంలో – మహాప్రవక్త (సఅసం) సూత్రబద్ధంగా చెప్పిన ప్రతీ విషయాన్ని శిరసావహించాలని, అయితే ఆర్థిక వ్యవహారాలలో మటుకు ఆయన (స) పలుకుల నుండి వినాయింపు ఉందని తెలుపబడింది.

ఈ అధ్యాయం క్రింద ఇమామ్ ముస్లిం చేసిన సంకలనంలో ఇలా ఉంది. మూసా బిన్ తల్‌హా తన తండ్రి చెప్పిన దానిని ఇలా ఉంటంకించారు – నేను మహాప్రవక్త (సఅసం)తో కలసి పయనిస్తున్నాను. ఖర్జూరపు చెట్లు ఎక్కిన కొంత మంది మాకు కనిపించారు. 'వీళ్ళేం చేస్తున్నారు?' అని ఆయన (సఅసం) ప్రశ్నించగా, వీళ్ళు అంటు (Polination) గట్టుచున్నారని అక్కడున్నవారు సమాధానమిచ్చారు. అంటే ఖర్జురపు జాతికి చెందిన మగ వృక్షాలను ఆడ వృక్షాలతో సంపర్కం చేస్తున్నారు. అలా చేస్తే ఖర్జురపు చెట్టు బాగా కాపుకాస్తుంది. ఇలా చేయడం వల్ల లాభం కలుగుతుందని నేననుకోను" అని మహా ప్రపక్త (సఅసం) అభిప్రాయపడ్డారు. ఇది విని సహచరులు అంట గట్టే ప్రక్రియకు స్వస్తీ చెప్పారు. ఈ సంగతి మహాప్రవక్తకు తెలిసింది. "ఒకవేళ ఈ ప్రక్రియ ద్వారా వాళ్ళకి లాభం చేకూరుతున్నట్లయితే అలాగే చేయమనండి. ఎందుకంటే

నేను కేవలం నా అనుమానాన్ని వ్యక్తం చేశానంతే. మీకు నా అనుమానాన్ని (ఊహలను) అనుసరించకండి. అయితే నేను దైవానికి సంబంధించిన ఏ విషయం చెప్పినా దాన్ని అవలంబించండి. ఎందుకంటే గౌరవన్నతుడయిన దేవుని విషయంలో నేను ఎన్నడూ అబద్ధం చెప్పను".

హజ్రత్ ఆయిషా (ర.అన్ హా), హజ్రత్ సాజిత్, హజ్రత్ అసన్ (ర.అన్‌హూ) ల ఉల్లేఖనం ప్రకారం – దైవ ప్రవక్త (స) దారిన వెళ్ళుతూ కొంతమందిని చూశారు. వారు చెట్లకు అంటగడుతున్నారు. వాళ్ళు అలా చేయకుండా ఉంటే బావుండేది' అని ప్రవక్త గారు అభిప్రాయపడ్డారు. ఉల్లేఖకులు చెప్పిన దాని ప్రకారం, ఆ తరువాత ఖర్జురపు పండ్ల దిగుబడి బాగా తగ్గిపోయింది. రెండవసారి ప్రవక్త గారు అటువైపుగా సాగిపోతూ 'మీ ఖర్జురపు పంట ఎలా ఉందిని' అని దర్యాప్తు చేశారు. వాళ్ళు జరిగిందంతా వినిపించారు. అప్పుడు మహా ప్రవక్త ఇలా ఉపదేశించారు. "మీరు మీ పద్ధతి ప్రకారం చేయండి. ఎందుకంటే మీ బ్రతుకు తెరువు గురించి మీకే బాగా తెలుసు".

ఈహదీసల ప్రకారం – ఇస్లాంలో ధార్మిక చర్యను శాస్త్రీయ పరిశోధన (Scientific Research)[9] నుండి వేరు చేయబడిందని విధితమవుతోంది. ధార్మిక రంగంలో దైవ సందేశానికి పూర్తిగా కట్టుబడి ఉండాలి. అయితే శాస్త్రీయ పరిశోధనలను మానవ ప్రయోగాలను అనుభావాలను బట్టి ముందుకు తీసుకుపోవాలి. శాస్త్రీయ బద్ధమయిన చరిత్రలో నిస్సందేహంగా ఇది గొప్ప విప్లవం.

# ఒక చేదుసత్యం

ప్రాచీన కాలంలో వివిధ దేశాలలో వివిధ వ్యక్తులు జన్మించి, వ్యక్తి గత స్థాయిలో కొన్ని శాస్త్రీయ అద్భుతాలు చేసిన విషయం వాస్తవమే. కాని వాతావరణం అనుకూలంగా లేనందువల్ల ఆయా గొప్ప వ్యక్తులు ఇంటా బయట రాణించలేకపోయారు.

మ్యూస్యూలీబాన్ తన గ్రంథం – అరేబియా సంస్కృతి – లో ఇలా అంటాడు. ప్రాచీన కాలంలో ఎన్నో జాతులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. ఈరాన్, గ్రీకు, రోము చక్రవర్తులు వివిధ కాలాల్లో తూర్పు దేశాల పై అధికారం చెలాయించారు. అయితే ఆ దేశాల పై పడిన వాటి సాంస్కృతిక ప్రభావం బహు స్వల్పం. వారు ఆయా దేశాల్లో తమ మతాన్ని గాని, భాషను గాని, కళలను గాని వ్యాపింపజేయలేకపోయారు. బత్లి మూసియూలు, రోమనుల హయాములో ఈజిప్టు తనవంతు సంస్కృతిని చెక్కుచెదరకుండా కాపాడుకోగలిగింది. పై పెచ్చు విజేతలు పరాజితుల మత ధర్మాన్ని, జీవిత విధానాలను అవలంభించసాగారు. ఆఖరికి ఈ రెండు రాజవంశాల వారు కట్టిన కట్టడాలు కూడా ఈజిప్టు సంస్కృతిని పుణికి పుచ్చుకున్నట్లే ఉండేవి.

అయితే గ్రీకులు, రోమన్లు, ఈరానీయున్లు సాధించలేని లక్ష్యాన్ని అరబ్బులు అనతికాలంలో సాధించారు. అదీ ఎలా? ఎలాంటి బలాత్కారం చేయకుండా సాధించారు. ఒక పరజాతి భావాలను స్వీకరించటానికి ఏ మాత్రం సహించని ఈజిప్టు – ఒకే ఒక్క శతాబ్ధికాలంలో తన ఏడు వేల సంవత్సరాల కాలం నాటి సంస్కృతికి విడ్కోలిచ్చి ఒక నూతన సంస్కృతిని నూతన భాషను గ్రహించింది. ఇలాంటి బలమైన ప్రభావాన్నే అరబ్బులు ఆఫ్రికా దేశాలపైన సిరియాపైన, ఈరాన్‌పైన కూడా వేశారు. ఈ రాజ్యాలన్నిటా శ్రీఘ్రంగా ఇస్లాం వ్యాపించింది. ఆఖరికి వారు పరిపాలన చేయకుండా సాగిపోయిన దేశాలలో – కేవలం వ్యాపార సంబంధాలు పెట్టుకున్న దేశాలలో కూడా ఇస్లాం విస్తరించింది. ఉదాహరణకు : చైనా మొదలైనవి.

ప్రపంచ చరిత్రలో ఎక్కడా ఇలాంటి దృష్టాంతాలు – పరాజితులైన జాతులపై విజేతలు ఇంత గట్టి ప్రభావం వేసిన ఉదాహరణలు – కనిపించవు. ఈ జాతులన్నీ కేవలం కొన్ని సంవత్సరాల పాటు అరబ్బులతో గల సంబంధం వల్ల వారి సంస్కృతిని పుణికి పుచ్చుకున్నారు. కడకు కొన్ని విజేతలైన జాతులు కూడా వారి సంస్కృతి ముందు వినయంతో తలవంచాయి. ఉదాహరణకు తరుష్కులను, మొగలులను చూడండి వారు ముస్లింలను ఓడించిన తరువాత కూడ ఇస్లాం స్వీకరించుటయేగాక దానికి అండదండలుగా నిలబడ్డారు. నేటికీ – అరబ్బు సంస్కృతి జీవం కోల్పోయినప్పటికిని అట్లాంటిక్ సముద్రం నుంచి సింధునది దాకా, మధ్యదరా సముద్రం నుండి ఆఫ్రికా ఎడారి గుట్టల వరకూ ఒకే మతం ఒకే భాష నెలకొని ఉంది. అది ఇస్లాం ప్రవక్త మతం. అది ఆయన పలికిన భాష [10].

## (అరబ్బు సంస్కృతి)

మూస్యూలీఖాన్ ఇంకా ఇలా అంటాడు. అరబ్బుల ప్రభావం ప్రాచీన దేశాలపై ఎంతగా ఉండేదో పాశ్చాత్య దేశాల పై కూడా అంతే ఉండేది. వారి పుణ్యమా అని పాశ్చాత్య జగత్తు నాగరికత నేర్చుకుంది. కాకపోతే ఒక్క తేడా ఉంది. అరబ్బుల ప్రభావం ప్రాచ్య ప్రపంచంలో వారి మతం, భాష, శాస్త్రాలు, కళలు, పరిశ్రమల పై పడగా పాశ్చాత్య ప్రపంచంలో మతం పై అరబ్బు ప్రభావం అంతగా పడలేదు. పరిశ్రమలు మరియు లిపి పై పడినా ప్రభావం కూడా తక్కువే కాని శాస్త్రాలు, కళల పై మాత్రమే హెచ్చు ప్రభావం పడింది.

ఏకేశ్వరోపాసనా సిద్ధాంతం మరియు దాని ప్రభావం చేత జనించిన సంస్కృతి అరబ్బుల ద్వారా అన్ని వైపులా వ్యాపించింది. జన సామాన్యం నివసిస్తున్న ప్రాచీన జగత్తులో హెచ్చు భాగాన్ని అది ఆకట్టుకుంది. ఆ విధంగా శాస్త్రీయ పరిశోధనలు జరిపేందుకు, ప్రకృతి ప్రసాదిత వస్తువులపై అనుశీలన సాగించేందుకు అనువయిన స్వేచ్ఛాయుత వాతావరణం ఏర్పడింది.

## నాలుగు యుగాలు

ఇస్లాం రూపంలో ఏ ధర్మమయితే పంపబడిందో అది మానవాళి కొరకు 'మార్గదర్శకం మరియు కారుణ్యం కూడా' (అరబీ).. ఈ విషయం దివ్య ఖుర్ఆన్‌లో దాదాపు ఒక డజను సార్లు చెప్పబడింది. మార్గ దర్శకం (హిదాయత్) అన్నది మత పరమైనది అయితే కారుణ్యం (రహ్మత్) అనేది ఒక విధంగా ప్రాపంచికమైనది. అదెలాగంటే ఇస్లాం ద్వారా మనిషికి ఒక సత్యవంతమయిన జీవన ధర్మం ప్రాప్తిమయింది. మనిషికి – దైవానికి మధ్య సంబంధం నెలకొనటంతో అడ్డు తగులుతున్న కృత్రిమ అవరోధాలన్నీ శాశ్వతంగా రూపు మాపబడ్డాయి. ఖుర్ఆన్ మరియు సున్నత్ (ప్రవక్త ఆచరణ)ల రూపంలో శాశ్వత ప్రాతిపదిక గల ఒక మార్గదర్శకత్వపు హోదా నిలబెట్టడం జరిగింది. దాని ద్వారా అన్ని కాలాల, అన్ని యుగాల మానవుడు వెలుగును పొందగలుగుతాడు.

దాంతో పాటు మానవతకు కలిగిన మరో లాభం – అదనపు లాభం – ఏమిటంటే ఇస్లాం ద్వారా ప్రపంచంలో ఒక గొప్ప విప్లవం వచ్చింది. అది మనిషి కొరకు ప్రాపంచిక అనుగ్రహాల ద్వారాలను తెరచివేసింది. అది మానవ చరిత్రను చీకటి యుగాల నుండి వెలికితీసి వెలుగు యుగంలో ప్రవేశపెట్టింది. ఇస్లామీయ విప్లవం యొక్క ఈ రెండువ కోణాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ ప్రఖ్యాత ప్రాశ్చాత్య చరిత్రకారుడు హెన్రీ పెరీ (Henri Pirrence) ఇలా అన్నాడు. "ఇస్లాం భూగోళం రూపురేఖలన్నీ మార్చి వేసింది. చరిత్ర యొక్క సాంప్రదాయక శైలిని పెకలించివేయటం జరిగింది".

Islam Changed the face of the globel. The Treditional orde rof History was over thrown (p.46)[11]

దేన్నయితే ఆధునిక ప్రగతి శీలక యుగం అని అంటున్నారు. దేన్నయితే సైన్సు మరియు పరిశ్రమలయుగం అనిపిస్తున్నారు. ఇంకా దేన్నయితే స్వాతంత్ర్యం సమానత్వాల యుగం అని సగర్వంగా చెప్పుకుంటున్నారో అది ఇస్లాం యొక్క కారుణ్యం (రహ్మత్) అనుదాని ఫలితమే. ఈ యుగం ఇతర విశ్వజనీన సంఘటనల మాదిరిగా అంచెలవారీగా క్రమ వికాసమొందింది దాదాపు వెయ్యేళ్ల తరువాత అది పరాకాష్టకు చేరింది.

ఈ క్రమ వికాసాన్ని గనక స్థూలంగా విభజిస్తే నాలుగు దశలు ముందుకువస్తాయి. వీటిల్లో మొదటి మూడు దశలు ఇస్లామీయ విప్లవంతో ప్రత్యక్ష సంబంధం కలిగినవి. నాలుగవది పరోక్ష సంబంధం కలిగినది. ఆ నాలుగు యుగాలు – దశలు – ఇవి :

1. ఇస్లాం ప్రవక్త (సఅసం) కాలం : 610 – 632
2. ధర్మ ప్రభువులైన ఖలీఫాల కాలం: 632 – 661

3. బనూ ఉమయ్యా మరియు బనూ అబ్బాస్‌ల హయం. 661-1492

4. శిలువ యుద్ధాల తరువాత స్పెయిన్‌లోని ముస్లిం సంస్కృతీ నాగరికతల ప్రభావంతో క్రీ.శ పదిహేనవ శతాబ్దింలో ఐరోపాలో పెల్లుబికిన ఆధునిక విప్లవం.

## ఆధునిక మానవుడు

ప్రస్తుత శతాబ్దం ప్రారంభమయ్యే వరకు సభ్య ప్రపంచంలో సాధారణంగా ఏమనుకోవటం జరిగేదంటే, మానవ బృందాన్ని సనాతనం (Tradition) నుండి ఆధునికత్వం (Modermity) వరకు చేర్చటంలోనే విజయరహస్యం ఉంది. కాని ఈ పయనంలో ఆఖరి మజిలీకి చేరిన తరువాత మానవుడు మళ్ళీ నిరాశా నిస్పృహలకు లోనైపోయాడు. మానవుడు నిజమైన ప్రగతిని సాధించడానికి అంతకన్నా లోతైన పునాధి అవసరం అని ఇప్పుడతను భావిస్తున్నాడు. ఆ భావనా పరంపరంలో భాగంగానే ఇప్పుడు అనేక వ్యాసాలు ప్రచురించబడుతున్నాయి. వాటి మకుటం సాధారణంగా ఇలా ఉంటుంది.

Shallow are the roots

ఇప్పుడు ఖచ్చితంగా పాశ్చాత్య ప్రపంచంలోనే ఈ అంశం రచయితలకు హాట్‌కేక్‌లా ఉపయోగపడుతుంది. ఈ కోవాకు చెందిన పుస్తకాలలో ప్రొఫెసర్ కోనోలి రచించిన పుస్తకం 1988లో అచ్చుయి పాఠకుల ముందుకు వచ్చింది.

William E Connolly, (Political Pheory and Modernity, Block Well, London, 1988).

ప్రొ॥ కోనోలి ఏమంటాడంటే ఆధునికతతో కూడిన ప్రణాళికంతా తన బాహ్య విజయంతో పాటు సమస్యాభయిష్టమైనది. దీనికి కారణమేమిటంటే దేవుణ్ణి తొలగించిన తరువాత మొదట్లో - హేతువు ద్వారా, ప్రజాభిప్రాయం చేత చరిత్ర గతి తార్కికం చేత ఆలోటును భర్తీ చేసుకునే ప్రయత్నాలన్నీ నిష్ఫలం అయిపోయాయి. ఇందలి ప్రతి విషయమూ ఏదో ఒక దశలో - ఏదో ఒక తిరస్కృతికి వెళ్ళి అంతమవుతుంది.

The whole Project of Modernity, despite its stunning success, is highly problematic. This is because all attempts to fill the place which God was forced to vacate at the start of the project - with reason, with the general will, the dialectic of History have been of no avial, and each has ended up in one kind of nihilism or another[12].

ఇస్లాంకు పూర్వమున్న యుగం బహు దైవోపాసనతో నిండిన యుగం. ఆ కాలంలో మనిషి మస్తిష్కం పై బహుదైవారాదనా భావాలు భావనలు అలుముకుని ఉండేవి. సృష్టితాలే సృష్టికర్త స్థాయిని పొందాయి. మనిషి ఆ సంఖ్యాకమయిన దేవుళ్ల ఉచ్చులో బిగుసుకుపోయాడు. ఆ కారణంగా మనిషి ఆలోచనలు స్తంభించి పోయాయి. ఫలితంగా ప్రగతిశీలక ద్వారాలన్నీ అతని కొరకు మూసుకున్నాయి.

ఆ తరువాత ఇస్లాం ఆవిర్భవించింది. బహుదైవారాదనా బావాలతో కూడిన వ్యవస్థను నిర్మూలించి దేవుని ఏకత్వపు భావనకు ఆ స్థానం కల్పించాలన్నది ఇస్లాం ప్రధాన లక్ష్యం అయి ఉండింది. ఇస్లాం ప్రవక్త మరియు ఆయన ప్రియ శిష్యులు చేసిన అసాధారణ త్యాగాల ఫలితంగా షిర్క్ (బహు దైవోపాసనా భావం) దాదాపు తన ఆధిక్యతను కోల్పోయింది. దాని స్థానంలో తౌహీద్ (కేశ్వరోపాసన) వచ్చింది.

ఈ తౌహీద్ యుగం రమారమి వెయ్యేండ్ల వరకూ తన పూర్తి జవసత్యాలతో వర్ధిల్లింది. ఆ పైనే ఆధునిక పారిశ్రామిక యుగం (సాంస్కృతిక పునరుజ్జీవనం) మొదలయింది. దీనికి సూత్రధారి ఇస్లాం ధర్మమే. ఇస్లామీలో విప్లవ ప్రభావం వల్లనే ఈ సంస్కృతి ఐరోపాలో అడుగు పెట్టగలిగింది. ఆ తరువాత దాని మానవ కల్పితమైనవి. అందులో ఉన్న మంచి అంతా ఇస్లామీయ విప్లవ ప్రభావం యొక్క పారంపర్యం.

# ప్రగతివైపుకు పయనం

ఏసుక్రీస్తుకు పూర్వం ప్రపంచంలో నాలుగు నాగరికతా కేంద్రాలుండేవి. ఈరాన్, చైనా, భారతదేశం గ్రీక రాజ్యాలే ఆనాగరికతా కేంద్రాలు, అబ్బాసీ ఖలీఫా అల్ మన్సూర్ క్రీ.శ. 762లో బాగ్దాద్ నగరాన్ని ఆక్రమించకున్నాడు. ఆయన వివిధ ప్రదేశాల నుండి పండితులను, మేధావులను సమావేశపరచి ఇతర భాషల్లో ఉన్న గ్రంథాలను తర్జుమా చేయాల్సిన అవశ్యకతను నొక్కిచెప్పాడు. రాష్ట్ర స్థాయిలో భాషాంతరీకరణ కార్యక్రమం మొదలయింది. క్రీ.శ. 832లో ఖలీఫా అల్ మామూన్ బాగ్దాద్‌లో బైతుల్ హిక్మత్‌ను స్థాపించాడు. దాంతో పాటు ఒక నక్షత్రశాలను, ఒక గ్రంథాలయాన్ని, ఒక అనువాద విభాగాన్ని కూడా నెలకొల్పాడు. అందులో ఇతరత్రా భాషల నుండి అరబీలో అనువాదం జరిగేది. ఇది చాలా విస్తృత ప్రాతిపదికన జరిగేది. బాగ్దాద్ నగరం నెలకొన్న 80 సంవత్సరాల్లోనే గ్రీకు పుస్తకాల నిధి చాలా వరకు అరబ్బుల ఆధీనంలోకి వచ్చేసింది.

అబ్బాసీ యుగంలో కాగితం తయారీ ఓ కుటీర పరిశ్రమగా రూపొందింది. అత్యధిక సంఖ్యలో గ్రంథాలు రాయటం మొదలయింది. 10వ శతాబ్దంలో ఖుర్తబ (స్పెయిన్) గ్రంథాలయంలో నాలుగు లక్షలకన్నా పై చిలుకు గ్రంధాలుండేవి. అదే సమయంలో ఐరోపాలో పరిస్థితి ఏమిటో తెలుసా?! కేథలిక్ ఎన్‌సైక్లోపీడియా ప్రకారం కేంటర్‌బరి గ్రంథాలయాల్లో కెలా అగ్రగామిగా నిలిచింది.

9వ శతాబ్దం మధ్య కాలంలో ఖ్వార్‌జమి లేదా మరియు అతని సహచరులు కలసి భూమి పరిధి 20 వేలమైళ్ళని, దాని వ్యాసార్ధం 6500 మైళ్ళని కనుగొన్నారు. ఇది అత్యంత ఆశ్చర్యకరం. పైగా ఈ పరిశోధనలు జరిగిందెప్పుడు? భూమి బల్ల పరుపుగా ఉందని ఐరోపా అతా అనుమానిస్తున్న రోజుల్లో! 12వ శతాబ్ది మధ్యలో ఇలాదురేసి ప్రపంచ పటం ఒకటి నిర్మించాడు. ఆ పటంలో అతను నైలు నది పుట్టిన స్తలాన్ని కూడా చూపించాడు. ఐరోపా వాసులు 19వ శతాబ్దంలో గాని దాన్ని కనుగొనలేకపోయారు. భూమి గుండ్రంగా ఉ ందన్న విశ్వాసాన్ని యూరోపియనులకు కలుగజేయటానికి తోడ్పడన వారు ముస్లిములే. టాలెమీ (Ptoleny) క్రీ.శ. రెండవ శతాబ్దిలో చెప్పోకోదగ్గ ఖగోళ శాస్త్ర పండితుడు. ఆయన సౌర కుటుంబం యొక్క భూకేంద్ర (Earth - Centered) సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ సందర్భంగా ఆయన వ్రాసిన అల్‌మెజెస్ట్ (Almajest) గ్రంథం విశ్వవిఖ్యాతి గాంచినది. టాలెమీ సిద్ధాంతం దాదాపు వెయ్యిన్నరేండ్ల దాకా సభ్య ప్రపంచాన్ని శాసించింది. 16వ శతాబ్దిలో కోపర్ నీకస్, గెలీలియో, కెప్లెర్ వంటి శాస్త్రజ్ఞుల పరిశోధనలు వచ్చి కడసారిగా టాలెమీ సిద్ధాంతాన్ని చీల్చి చెండాడాయి. ఇప్పుడు ప్రపంచమంతటిలో ఎక్కడా టాలెమీ సిద్ధాంతాన్ని నమ్మే వారు లేరు.

భూ భ్రమణానికి సంబంధించిన ఒక తప్పుడు సిద్ధాంతం ఇంత సుదీర్ఘకాలం అధిపత్యం చెలాయించిందంటే దానికి కారణం ఏమిటి? పవిత్రం కాని దాని పవిత్రంగా చేసుకోవటం! భూమి ఒక పవిత్రమయిన భాగమనీ, దేవుని కుమారుడు (ఏసుక్రీస్తు) అందుకు జన్మించటమే అందుకు కారణమని క్రైస్తవ మహాశయులు నమ్మారు. ఆ కారణంగా భూమి స్థిరంగా ఉందన్న సిద్ధాంతాన్ని వారు ఈజీగా నమ్మేశారు. భూమి కేంద్ర స్థానం అని మిగతా విశ్వమంతా దాన్ని చుట్టూ తిరుగుతున్నదని విశ్వసించారు. భూమి పవిత్రమైందన్న భావన మదిలో మొదలగానే దాన్ని గురించి ఆరాలు తీయాలన్న ధ్యాస అంతరించిపోతుంది. అందుకే క్రైస్తవులు శతాబ్దాల తరబడి భూగోళ పరిశోధనల జోలికి పోకుండా ఉండిపోయారు. వాస్తవాల పెనుతుఫాను పెచ్చరిల్లే వరకూ వారు అమాయకుల్లాగానే ఉండిపోయారు.

ఎన్‌సైక్లోపిడియా (1984) ప్రాచీన విశ్వజనీన సిద్ధాంతాన్ని బట్టి భూమి విశ్వ వ్యవస్థ అంతటికీ కేంద్రంగా ఉండేది. మానవుడు భూభాగంలో అన్నిటికన్నా ఉన్నత సృష్టిగా ఉండేవాడు. (పాపపరిహారం ద్వారా లభించే మానవ మోక్షం భూమ్యాకాశాల్లో కెల్లా గొప్ప సంఘటనగా పరిగణించబడేది. అయితే భూమి అనేక గ్రహాలలో ఒక గ్రహం మాత్రమేనని, అది సూర్యుని చుట్టూ తిరుగుతున్నదని, సూర్యుడు సయితం విశ్వమండంలోని అసంఖ్యాకమయిన నక్షత్రాదులలో ఒక నక్షత్రం కన్నా ఎక్కువ స్థాయిని కలిగిలేదని పరిశోధనలు తేటతెల్లం చేసేసరికి మనిషి గురించిన క్రైస్తవ భావన దిమ్మ తిరిగిపోయింది. అనంతమయిన విశ్వ మండలం ముందు భూమి ఎక్కడో ఓ మూలన చిన్న మచ్చలా కానరాసాగింది. సువిశాలమయిన విశ్వ వ్యవస్థలో రేణువులాంటి మానవుడు తనకు పవిత్ర స్థానం ఉందని ఎలా దావా చేయగలడు. న్యూటన్ వంటి శాస్త్రజ్ఞులు ఈ ప్రశ్నకు సమాధానం కనుగొనడానికి ఉపక్రమించారు. (ఎన్/522)[13].

క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తును పవిత్రమయిన దేవుని త్రిత్వంలో ఒక భాగంగా నమ్మేశారు. మానవ పాప పరిహారంగా దేవుని కుమారుడు శిలువ ఎక్కడం చరిత్రలోనే అతి ముఖ్యమయిన సంఘటన అనే కృత్రిమ విశ్వాసాన్ని కల్పించుకున్నారు. ఆ విధంగా వారి విశ్వాస జగత్తులో భూమి పవిత్ర స్థాయిని సంతరించుకున్నది. కాబట్టి భూమి ప్రాముఖ్యతను తగ్గించే ఆలోచనలో ఎక్కడ పుట్టినా వారు వాటికి బద్ధ విరోధులైపోయారు. క్రైస్తవ మహాశయుల ఈ నమ్మకం సౌరకుటుంబం గురించిన పరిశోధనల్లో వారి పాలిట పెద్ద అడ్డంకిగా మారిపోయింది.

అలాగే పవిత్రేతరమయిన దాన్ని పవిత్రంగా చేసుకోవటం కూడా ప్రాచీన కాలంలో సకల ప్రగతిశీలక మార్గాలలో అవరోధంగా పరిణమించింది. చంద్రుణ్ణి పవిత్రమైనదిగా తలపోసిన తరువాత మానవుడు దాని పై కాలుమోపటం నిషిద్ధం అయిపోతుంది. నది గురించి ఏర్పడిన పవిత్ర భావన, దాన్ని ఉపయోగించుకుని దాన్నుంచి విద్యుత్తును పుట్టించే పథకానికి  అడ్డుతగిలేది. ఆవు గురించిన పవిత్ర భావన దాని మాసంలోని ప్రోటీన్నల ఆవశ్యకతను గుర్తించకుండా అడ్డుపడింది. ప్రకృతి ప్రాసాదితమయిన వస్తువులనో 'పవిత్రత' స్థానం నుంచి తొలగించి వాటిని మానవ దృష్టిలో సామాన్య వస్తువులుగా  తీసుకు వచ్చిన మీదటే వాటికి సంబంధించిన పరిశోధనాలు ప్రారంభమయ్యాయి.

ఇస్లాంకు పూర్వ నక్షత్రాలు కేవలం పూజనీయమయిన అంశంగా భావించబడేవి. ఇస్లామీయ విప్లవానంతరం తొలిసారి మానవుడు పెద్ద ఎత్తున నక్షత్రాశాలలు స్థాపించాడు. నక్షత్రాలను అధ్యయనాంశంగా చేసుకున్నాడు. భూగర్భ వనరులను, ఖనిజ సంపదలను అప్పటి వరకూ 'పవిత్ర' దృష్టితోనే చూసేవారు. ఇస్లాం అనుమాయులు తొలిసారిగా కెమిస్ట్రీ విద్యను ఆవిష్కరించి పదార్థాన్ని పరిశీలన మరియు విశ్లేషణాంశంగా చేశారు. అప్పటి వరకు భూమి కూడా దైనిక అంశంగానే భావించబడేది. (ఉదాహరణకు : ఆకాశం పురుషదేవత అనీ, భూమి స్త్రీ దేవత అని). ముస్లింలు తొలిసారిగా దాన్ని కొలచి దాని వైశాల్యాన్ని కనుగొన్నారు. అప్పటి వరకూ మానవుడు సముద్రాన్ని కేవలం పూజా వస్తువుగా పరిగణించేవాడు. ముస్లింలు మొట్టమొదటి సారిగా దాన్ని విస్తృత స్థాయిలోనౌకా యానం కొరకు ఉపయోగించారు. తుఫానును, ప్రచండ గాలులను మానవతాతీమయిన శక్తులుగా భావించి మానవుడు వాటిముందు చేతులు జోడించేవాడు. ముస్లిములు దాన్ని గాలిమర (Wind Mill) గా మార్చివేశారు.

వృక్షాలకు కట్టు కథలు ఆపాదించి వాటిని మహత్‌పూర్వకమైనవిగా ప్రచారం చేయటం సర్వసామాన్యం అయి ఉండేది. ముస్లిములు వృక్షాలపై పరిశోధన సాగించారు. ఆ విధంగా వారు వృక్షాల జాబితాను రూపొందించి వృక్ష విభాగంలో అదనంగా మరో రెండు వేల క్రొత్త వృక్షాల పేర్లు కనుగొన్నారు. ఏ నదులనయితే ప్రజలు పవిత్రమయినవిగా భావించి వాటి ప్రసన్నత కోసంతమ కన్న బిడ్డలను వాటిల్లో పడవేసి చంపేవారు. ఆ నదులు నుంచి పాయులు తీసి, కాలువలు త్రవ్వి ఆ నీటిని సేద్యం కొరకు ఉపయోగించారు. తద్వారా వ్యవసాయ రంగానికి నూతన ఒరవడి లభించింది.

ఆ కాలంలో ముస్లింలో ఇతర జాతులకన్నా ఎంతో ముందంజలో ఉన్నారు. స్పెయిన్ నుండి ముస్లిమలు తరిమివేయ బడే నాటికి ముస్లిములు నిర్మించిన ఎన్నో నక్షత్రశాలలు అక్కడ ఉండేవి. తీరా వారిని స్పెయిన్ నుండి వెడలగొట్టిన తరువాత అక్కడ క్రైస్తవులు ఆ నక్షత్ర శాలలను ఎలా అధ్యయనం చేయాలో తెలీక వాటినన్నింటినీ చర్చీలుగా మార్చివేశారు.

ప్రాచీన కాలంలో ప్రపంచమంతటా విగ్రహారాధన, మూఢనమ్మకాల ప్రజలి ఉండేవన్నది తిరుగులేని నిజం. ఈ విగ్రహారాధన మరియు మూఢ నమ్మకాలే ప్రగతి పథంలో ప్రధాన అవరోధంగా నిలిచే ఉండేవన్నది కూడా త్రోసిరాజనలేని నిజమే. అలాంటి పరిస్థితిలో ఇస్లాం ద్వారా వచ్చిన ఏకేశ్వరోపాసన విప్లవం చరిత్రలో తొలిసారిగా మూఢ నమ్మకాల వాతావరణాన్ని తన అదుపులోకి తీసుకోగలిగింది. ఆ తరువాత సహంజగానే మానవ చరిత్ర కొత్త మలుపు తిరిగి ప్రగతి పథంలో హాయిగా ముందుకు సాగిపోయింది.

ప్రాచీన కాలంలో, కొన్ని దేశాలలో సృజనాత్మక ఆలోచనలు వికసించిన విషయాన్ని కాదనలేము. కొంతమంది మేధావులు మూఢనమ్మకాల వాతావరణం నుండి తమను వేరుచేసుకుని స్వతంత్రంగా ఆలోచించారు కూడా కాని కాలం వారిని కనికరించలేదు. పరిస్థితులు వారికి అనుకూలించలేదు సరికదా తీవ్రమయిన ప్రతికూల పవనాల మధ్య వారి ఆలోచనలు ఆచరణ రూపం దాల్చలేకపోయాయి. 'జ్ఞానం' అనే వారి మొగ్గ వికసించకుండే వాడిపోయింది. ఇస్లామీయ విప్లవం వచ్చి పరిస్థితులను సానుకూలంగా మలిచేసరికి జ్ఞాన వరద పరవళ్లు తొక్కుతూ ప్రవహించింది. సహస్రాబ్దులుగా అడ్డుపడి ఉన్న మూఢ విశ్వాసాల ఆనకట్ట దీని ఉధృతికి తట్టుకోలేక తెగిపోయింది.

# జ్ఞానం మరియు ఇస్లాం

అలెగ్జాండరు చక్రవర్తి అనంతరం రెండవ టాలెమీ ఈజిప్టు ప్రాంతానికి పాలకుడయ్యాడు. అతను క్రీ.పూర్వం 3వ శతాబ్దానికి చెందినవాడు. అతను స్వతహాగా జ్ఞానపిపాసి. అలెగ్జాండ్రియాలో ఒక గ్రంథాలయం నిర్మించి వివధ శాస్త్రాలకు చెందిన 5 లక్షల గ్రంథాలను సమకూర్చారడు. అలెగ్జాండ్రియా గ్రంథాలయం (Library of Alexanderia) చరిత్రలో సుప్రసిద్ధం అయ్యింది. తరువాత ఈగ్రంథాలయం (ఇస్లాం యుగానికి పూర్వం) నాశనం చేయబడింది.

రెండవ ఖలీఫా హజ్రత్ ఉమర్ షారూఖ్ ఆదేశంతో ఈ గ్రంథాలయంల దగ్ధం చేయబడిందని అపనింద మోపటం జరిగింది. కాని యదార్ధానికి అది ఇస్లాం ఆవిర్భవించక చాలాకాలం ముందే క్రీ.శ. 4వ శతాబ్ధిలోనే అంతరించింది. ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా (1984) ప్రకారం, అది రోము పరిపాలన క్రింద క్రీ॥శ 3వ శతాబ్దం వరకు ఉండింది.ఆ పైన దాని ఉనికి మిగిలి ఉండలేదు. (1/227)[14].

యదార్ధానికి ఈ గ్రంథాలయంలో సగభాగాన్ని క్రీ.పూ. 47వ సంవత్సరంలోనే జూలియస్ సీజర్ (Julius Caesar) తగల బెట్టాడు. క్రీ.శ. 3వ శతాబ్దంలో ఆ ప్రాంతం క్రైస్తవుల వశం అయింది. ఆ రోజుల్లోనే బహుశా 391లో క్రైస్తవుల వశం అయింది. ఆ రోజుల్లోనే బహుశా 391లో క్రైస్తవులు దాన్ని తగలబెట్టి పూర్తిగా నాశనం చేసి ఉండవచ్చు. ఆ విషయాన్ని ఎన్ సైక్లోపీడియా ఈ విధంగా అంగీకరించింది.

These institutions survived until the main museum and library were deslroyed during the civil war of the 3rd century Ad, a subsidiary library was burned by chinstians in Ad 391 (1/479)[15]

రెండు చోట్ల ఈ వాస్తవాన్ని ఒప్పుకుంటానే ఎన్‌సైనూపీడియాలో మూడవచోట గ్రంథాలయ పతనంతో ముస్లిం పరిపాలకులకు లింకు కలపటం జరిగింది. 'సెన్సార్ షిప్'కు గురైన వ్యాసంలో అలెగ్జాండ్రియా గ్రంథాలయం వివిధ దశలలో నాశనం చేయబడినట్లు పొందుపరచటం జరిగింది. క్రీ.పూ. 47లో జూలియస్ సీజర్ చేత, క్రీ.శ. 391లో క్రైస్తవుల చేత, క్రీ.శ. 642లో ముస్లిముల చేత నాశనం చేయబడిందని చెప్పటం గమనార్హం. ఈ గ్రంథాల వల్ల క్రైసవానికి, ఖుర్ఆన్‌కు ప్రమాదం పొంచి ఉండింది. అని రెండు సందర్భాలలో అభిప్రాయ పడటం కూడా ప్రత్యేకించి గమనించదగిందే.

There are many accounts of the burning, in several stages, of part or all of the library at Alexandra, from the sieze of Julies caesar in 47 BC to its distruction by Christians in AD 391 and by Muslims in 642. In the latter two instances, it was alleged that pagam literature presented a deanger to the old and new testaments or the Quaram (3/1084)[16]

ఇక్కడ అలెగ్జాండ్రియా గ్రంథాలయాన్ని దగ్ధం చేసిన సంఘటనను ఇస్లాంతో జోడించటం ఎంత మాత్రం సబబు కాదు. స్వయంగా బ్రిటానికాలోని వెనుకటి భాగాలు ఈ ఆరోపణను తిప్పి కొదుతున్నాయి. ఇస్లాం స్వత : సిద్ధమయిన తన నైజం దృష్ట్యా జ్ఞానాన్ని ప్రోత్సహిస్తుంది. జ్ఞానాన్ని నీరు గార్చటంతో ఇస్లాంకు ఎలాంటి సంబంధం లేదు.

డా.ఫిలిప్ హిట్టీ తన గ్రంధమయిన "హిస్టరీ ఆఫ్ ది అరబ్స్"లో ఇలా వ్రాశాడు. అలెగ్జాండ్రియా గ్రంథాలయాన్ని హజ్రత్ ఉమర్ సర్వనాశనం చేశారన్నది గానివ్వండి, నగరంలోని అసంఖ్యాకమయిన భట్టీలు పుస్తకాలు కాల్చడానికి 6 నెలల దాకా ఉపయోగించబడ్డాయన్న విసయం కానివ్వండి – ఇవన్నీ అందమయిన కట్టుకథలు. ఈ కథలు చెప్పుకోవటానికైతే అందమైనవేగాని చరిత్రను ముట్టుకు చెరచివేస్తాయి. వాస్తవమేమిటంటే

టాలెమీ నెలకొల్పిన మహా(గ్రంథాలయం ఇస్లాంకు చాలా కాలం పూర్వమే – (క్రీ.పూ. 48 లోనే – జూలియస్ సీజర్ ద్వారా దగ్ధం చేయబడింది. దానికి ఉప(గ్రంథాలయంగా ఉన్న మరో (గ్రంథాలయం కూడా థియోడోసియస్ (Theodosins) చ(క్రవర్తి ఆజ్ఞతో (క్రీ.389లో కాల్చివేయబడింది. కాబట్టి అరబ్బులు జయించే నాటికి అలెగ్జాం(డియాలో చెప్పుకో దగ్గ (గ్రంథాలయమేదీ మిగిలి ఉండలేదు. అదలా ఉంచితే ఏ ఒక్క చరి(త్రకారుడు కూడా ఖలీఫా హ(జత్ ఉమర్ పై ఆరోపణ చేయలేదు. అబ్దుల్లతీఫ్ అల్ బుగ్దాది ఒక్కరే ఆ కాలంలో అలాటి కట్టుకథలల్లాడు. హి(జీ 629 ((క్రీ.శ. 1231)లో మరణించిన ఇతను ఎందుకుఇలా చేశాడో మనకు తెలియదు గాని అతను చనిపోయిన మీదట అతని అభి(ప్రాయాలు మా(త్రం నకలు చేయబడ్డాయి. అతని తదనంతర రచయతలు వాటికి లేనిపోని (ప్రాధాన్యత నిచ్చి వ్యాపింపజేశారు.

Philip K. Hithi, History of the Arabs, London 1970,P. 166[17].

ఇస్లామీయ సంస్కృతి తౌహీద్ (ఏకేశ్వరోపాసన) సూ(త్రం పై నిలబడి ఉంది. అది ఇతర (ప్రాచీన సంస్కృతులకంటే విలక్షణమైంది. ఇస్లామీయ సంస్కృతి మానవుడికి భావ స్వాతం(త్ర్యం (ప్రసాదించింది. అటువంటి స్వాతం(త్ర్యాన్ని అంతకు ముందు ఉన్న సంస్కృతులన్నీ అణచిపెట్టాయి. ఆ విధంగా ఇస్లామీయ సంస్కృతీ నాగరికతల వాతవరణంలో జ్ఞానం పురోగమించే అవకాశాలు పుష్కలంగా దొరికాయి. ఇతర (ప్రాచీన సంస్కృతుల్లో శా(స్త్రాలు శా(స్త్రవేత్తల బలవంతంగా హింసకు వేధింపులకు గురికావలసి వచ్చింది. అయితే ఈ విషయంలో ఇస్లామీయ సంస్కృతిని ఇతర సంస్కృతులతో జోడించటం నిస్సంశయంగా అన్యాయమే.

అంతేకాదు, ఆధునిక సైన్సుయుగాన్ని (ప్రారంభించింది. కూడా వాస్తవానికి యూరప్‌కాదు. అది కూడా ఇస్లామే. ఇది (త్రోసి రాజనలేని చారి(త్రక సత్యం ఇస్లాం యుగంలో విజ్ఞానానికి (ప్రోత్సాహం లభించింది. అన్ని రంగాలలోను పెద్ద పెద్ద పండితులు, పరిశోధకులు పుట్టారు. ఈ విషయాన్ని సర్వసామాన్యంగా చరి(త్రకారులు అంగీకరించారు.

(ప్రొఫెసర్ హోల్డ్ (P.M. Holt) తదితర నిపుణులు కలసి ఇస్లామీయుచరి(త్ర పై ఒక పెద్ద (గ్రంథం తయారు చేశారు. ఈ (గ్రంథం “కేం(బ్రిడ్జ్ హిస్టరీ ఆఫ్ ఇస్లాం” పేరుతో నాలుగు సంపుటాలలో (ప్రచురితమయ్యింది.

The Cambridge History of Islam

ఈ (గ్రంథంలోని రెండవ సంపుటి – బిలోని ఒక అధ్యాయం మధ్య కాలంలో ఇస్లాం పాశ్చాత్య జగుత్తులోని శా(స్త్రాల పై సంస్కృతిపై చెరగని ము(ద్రవేసిన విషయం వివరంగా (వ్రాయబడింది. ఆ ఆధ్యాయం పేరు ఇది.

Litrarg Impact of Islam on the modern west.

కూలంకష వివరణానంతరం ఆ వ్యాసరచయిత చివరిలో ఇలా అంటాడు : మధ్య యుగాల కాలంలో విజ్ఞాన వీచికలు దాదాపు (ప్రాచ్యం నుండి పాశ్చాత్యం వైపుకు వీచాయి. అదే సమయంలో ఇస్లాం పాశ్చాత్య (ప్రపంచానికి అధ్యాపకురాలుగా ఉండేది.

... during the middle ages the trend was almost entirely from east to west (when Islam acted as the teacher of the west) (P.888-89)[18]

బారోనా కారా డీవాక్స్ (Barron Carra de Vanx) (ఫ్రాన్స్‌కు చెందిన విద్యావేత్త. వైజ్ఞానిక రంగంలో అరబ్బులు సాధించిన విజయాలను ఒప్పుకుంటూ అతను ఇలా అంటాడు.

The Avarbs have really achieved great things in science

అయితే అతని వాదన ఏమిటంటే గ్రీకుల్లో ఉన్న ఆ గొప్పదక్షత, ఆ సృజనాత్మకత, ఉత్సాహం, ఆలోచనల నూతనత్వం అరబ్బుల్లో కూడా ఇప్పటికీ ఉంటుందని మనం ఆశించలేము. అరబ్బులు అన్నిటికన్నా ముందు గ్రీకుల శిష్యులు. వీరి సైన్సు వాస్తవానికి గ్రీకుల సైన్సుకు పారంపర్యం వంటిది మాత్రమే.

The Legacy of Islam (1931)[19]

మాంటిగో మరి పై వాదనను ప్రస్తావిస్తూ (పేజి : 226) అరబ్బులు కేవలం గ్రీకు శాస్త్రాలు అనువాదకులన్న అభిప్రాయాన్ని ఖండించాడు. ఆయన అరబ్బులకు అనువాదానికి మించి ఉన్నత శ్రేణి నిచ్చాడు. అరబ్బుల విజ్ఞానం, వారి తాత్వికత ఐరోపా ప్రగతిలో ప్రముఖ పాత్ర నిర్వర్తించిందని ఆయన నొక్కి వక్కాణించాడు.

Arab Science and Philosphy... contniuted greatly to development in europe (p.232)[20].

అయితే మాంటిగో మరి ఆ తరువాత వెలిబుచ్చిన అభిప్రాయం మొదటి దానికి భిన్నంగానూ, వ్యాఘాతం గానూ ఉంది. ఆయన ఇలా వ్రాశాడు : అరబ్బులు గ్రీకుల శిష్యులనటంలో ఎలాంటి సందేహం లేదు. గ్రీకు గ్రంథాల అనువాదాలతోనే అరబ్బుల సైన్సులోనూ, తత్వ శాస్త్రంలోనూ చలనం వచ్చింది.

Science and Philopshy in Arabic come into existence through the stimulus of treanslotions from Greek (P.226)[21]

అరబ్బులలో శాస్త్రీయ భావాలు పుట్టడానికి కారణం గ్రీకు దేశమేనన్న మాంటిగో మరి వాదన సరైనది కాదు. అరబ్బు గ్రీకు తర్జుమాలను చదివిన తరువాతనే వారిలో శాస్త్రీయ పరమయిన ఆలోచనలు వికసించాయన్న విషయంలో ఎంత మాత్రం నిజం లేదు. వాస్తవమేమిటంటే – అరబ్బులలో ఖుర్ ఆన్ అవగాహన ఉంది. ఖుర్ ఆన్ మరియు ఏకేశ్వరోపాసనా విశ్వాసం ద్వారా వారిలో శాస్త్రీయ తరహా ఆలోచన జనించింది. ఆ తరువాత వారు గ్రీకుల ఇతర దేశస్థుల గ్రంథాలను అనువదించారు. ఆ పైన తమ పరిశోధనల ద్వారా సైన్సు మరియు తత్వశాస్త్రాన్ని డెవలప్ చేశారు. చారిత్రిక పరిశోధకుల అభిప్రాయం ప్రకారం అరబ్బులు శాస్త్రీయ మరియు తాత్విక రంగాలలో గ్రీకుల శిష్యులన్న విషయాన్ని త్రోసి పుచ్చలేకపోయినప్పటికీ వారు కేవలం గ్రీకు శాస్త్రాల అనువాదకులు మాత్రమే కాదన్న అంశాన్ని మనం గుర్తించాలి. వారు తమ వంతుగా అందులో ఎంతో వృద్ధి చేశారు.

(మాంటిగో మరి – పేజి : 226)[22]

ఉదాహరణకు అరబ్బులు గ్రీకుల నుండి వైద్య శాస్త్రాన్ని గ్రహించాడు. తరువాత దాన్ని అభివృద్ధి చేయటానికి వాళ్ళు మెడికల్ కాలేజీలను తెరిచారు. ఆసుపత్రులు నెలకొల్పారు. ఈలాంటి వినూత్న ప్రయోగాలు అంతకుముందు గ్రీకులు చేసి ఉండలేదు. అబ్బాసీ ఖిలాఫత్‌లో బగ్దాద్‌లో తొలిసారిగా ప్రపంచంలోనే మొట్ట మొదటి కాలేజీ స్థాపించబడింది. ఒకే సమయంలో 8000 మందికి వసతి గల కైరో నగరంలో ఒక ఆసుపత్రి నిర్మించబడింది. అందులో పురుషుల వార్డులు స్త్రీల వార్డులు వేర్వేరుగా ఉండేవి. అలాగే వివిధ జబ్బుల కోసం వేర్వేరు వైద్య విభాగాలుండేవి. వివిధ వ్యాధులలో నిపుణులైన వైద్యుల సేవలను ఆ వైద్యశాల పొందేది. ఇతరత్రా సౌకర్యలతో పాటు ఆసుపత్రిలో ఒక గ్రంథాలయం, లెక్చర్ హాల్ కూడా ఉండేవి (పేజి : 227)[23]

ఇదే విధంగా అరబ్బులు తమ పరిశోధనాల ద్వారా వైద్య శాస్త్రంలో అసాధారణమయిన ప్రగతి వికాసాలను సాధించారు. జకరియా అల్ రాజి (మరణం క్రీ.శ.923) ప్రపంచంలోనే తొలి మెడికల్ ఎన్ సైక్లోపీడియా (అల్‌హాది)ని నిర్మించాడు. లావుపాటి ఆ గ్రంథంలో అన్ని రకాల వ్యాధులు వాటి చికిత్సా వివరాలు పొందుపరచబడినాయి. ఆ గ్రంథాన్ని ఆయన తదనంతరం ఆయన శిష్యులు సంపూర్తి చేశాడు. ఆల్–రాజీ ఆ

గ్రంథంలో అన్ని రకాల జబ్బులకు సంబంధించి గ్రీకుల, సిరియన్ల భారతీయుల, ఈరానీయు ల,అ రబ్బుల దష్టికోణాలను కూడా విశ్లేషించారు. ఆ విశ్లేషణలతో పాటు తన అనుభవాలను పరిశోధనాలను కూడా జోడించాడు. ఈ గ్రంథంలాటిన్ భాషలో అనువదించబడి యావత్తుయూరప్‌లో ప్రాచుర్యం పొందింది.

ఇబ్నె సీనా (మరణం క్రీ.శ. 1037) వైద్య శాస్త్రవేత్తల్లో అపారమయిన ఖ్యాతినార్జించాడు. అతను రచించిన గ్రంథం – “కితాబుల్ ఖానూక్ ఫిత్తిబ్” – 12వ శతాబ్దంలో లాటిన్‌లో తర్జుమా అయి యూరప్‌లో ప్రాచుర్యం పొందింది. ఈ గ్రంథం ఐరోపాలో జాలీనోస్ వంటి వైద్య నిపుణుల గ్రంథాలకన్నా అధికంగా ఖ్యాతి గడించింది. ఇబ్నె సీనా గ్రంథం ఐరోపాలోని వైద్య జగత్తును 16వ శతాబ్దంలో ఆ ప్రతిహతంగా శాసించగలిగింది. ఒక్క 15వ శతాబ్దంలోనే ఐరోపాలో ఆ గ్రంథం 16 ఎడిషన్లుగా వచ్చిందంటే వైద్య నిపుణులను అది ఎంతగా ఆకట్టుకుందో ఊహించవచ్చు. అరేబియా వైద్యం 11వ శతాబ్ద ఆరంభంలోనే ఉచ్ఛ స్థితికి చేరుకుని 17వ శతాబ్ధి వరకూ వర్థిల్లింది (228 పేజి)

Montegomery Watt, The Majesty that was Islam, London, 1984[24].

అబ్బుల్లా బిన్ బీలార్ (మరణం క్రీ.శ. 1248) వృక్షశాస్త్రంలో గొప్ప నిపుణులడుగా కీర్తి నార్జించాడు. ఫిలాఫ్ హిట్టీ ఈయన్ని గురించి ప్రసావిస్తూ, వృక్ష శాస్త్రం గురిచ క్షున్ణంగా అధ్యయనం చేసేందుకు ఈయన ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని అనేక ప్రాంతాలలో పర్యటించి ఆసంఖ్యాకమయిన మొక్కల వైద్య ఆవశ్యకత పై పరిశోధనలు సాగించాడని వ్రాశాడు.

అబ్దుల్లా బిన్ అల్ బీతార్ పరిశోధనలు మరియు స్వానుభవం తరువాత రెండు పెద్ద గ్రంధాలు రచించాడు. వాటిలో దాదాపు 1500 మొక్కల గురించిన వివరాలు పొందుపరిచాడు. అతని హాయంలో ఆ పుస్తకాలు వృక్ష విభాగం పై తిరుగులేని గ్రంధాలుగా చెలామణి అయ్యేవి. అతని గ్రంథం క్రీ.శ. 1758లో లాటిన్‌లో అనువదించబడింది. ఆ తరువాత అల్‌బీతార్ ఆవిష్కరణలు ఐరోపా అంతటా వ్యాప్తినొంది యూరొపియన్లకు జ్ఞాన వెలుగును పంచి పెట్టడంలో ప్రధాన పాత్రను పోషించాయి. (పేజి. 575–76)[25]

వైద్య, ఖగోళ, గణిత శాస్త్రాల తరువాత ముస్లిం పరిపాలనా యుగం ప్రసాదించిన అన్నిటికన్నా గొప్ప కానుక రసాయనిక శాస్త్రం. ముస్లిం శాస్త్రావేత్తలు రసాయనిక శాస్త్రాన్ని రసాయనికి పరిధుల నుండి బయటికి తీసి దానికి ఒక ప్రయోగాత్మక ఒరవడినిదిద్దారు. వాటి మూలంగానే ప్రపంచం తొలిసారిగా శాస్త్రీయ పద్ధతి (Scientific Mehod) గురించి తెలుసుకోగలిగింది.

భౌతిక శాస్త్రంలో బాహ్య ప్రయోగాలకు నాంది పలికిన వారు కూడా ముస్లీములే. అల్ – రాజ తరువాత మధ్య యుగాలలో రసాయనిక శాస్త్రంలో అంతటి పేరు గడించిన వారు జాబిర్ బిన్ హయాన్ (క్రీ.శ.761–815). ఏ ప్రాచీన రసాయనిక శాస్త్రవేత్తా ఇవ్వనంత ప్రాధాన్యతను జాబిర్ బిన్ హయా ప్రయోగాలకు ఇచ్చేవాడని ఫిలిఫ్ హిట్టీ అభిప్రాయపడ్డాడు. సైద్ధాంతికంగానే గాక ప్రయోగాత్మకంగా కూడా ఈయన చెప్పుకోదగ్గ ప్రగతిని సాధించాడని హిట్టీ అంటాడు.

The more orearly recognised and stated the importance of expenimenting than any other early alchemist and made note worthly advance in both the theory and practice of chemistry (P.380)[26]

జాబిర్ గ్రంథాలు క్రీ.శ. 15 శతాబ్దాం వరకూ పాశ్చాత్య ప్రపంచంలో ప్రమాణబద్ధమైన గ్రంధాలుగా చెలామణి అయ్యేవి 18వ శతాబ్ధిలో అభివృద్ది చెందిన పాశ్చాత్య రసాయనిక శాస్త్రానికి సూత్రధారి జాబిర్ అన్

హయానే. జాబిర్ బిన్ హయాన్ వివిధ శాస్త్రాల పై దాదాపు రెండు వేల పుస్తకాలు వ్రాశాడని చెబుతారు. ముస్లిములకు పూర్వం ఇలా ఏ ఒక్క వ్యక్తి ఇన్ని శాస్త్రీయ గ్రంథాలు రచించిన దాఖలాలు చరిత్రలో ఎక్కడాలేవు.

ఇవీ ముస్లిముల పూర్వ వైభవమునకు సంబంధించిన కొన్ని వేర్వేరు దృష్టాంతాలు. అయినా ఈ కొన్ని దృష్టాంతాలు చాలు – ఇస్లాం జ్ఞానానికి శత్రువు కాదని, పై పెచ్చు అది జ్ఞానాన్ని పెంచిపోషిస్తుందని నిరూపించడానికి ప్రాచీన కాలంలో బహు దైవారాధాన, మూఢ విశ్వాసాల పాతి పదిక పై నెల కొల్పబడిన మతాలు మాత్రమే విజ్ఞాన వీధిలో అవరోధాలుగా నిలిచాయి కాగా! ఇస్లాం బహు దైవోపాసనా భావాలను మూఢ నమ్మకాలను నిర్మూలించింది. మతాన్ని అది ఫక్తు ఏకేశ్వరోపాసన పునాది పై నెలకొల్పింది. అటువంటప్పుడు ఇస్లాం విజ్ఞాన వికాసానికి కొత్త ఆవిష్కరణలకు విరోధి అన్న ప్రశ్న ఉత్పన్నం కానేకాదు. కాకూడదు కూడా విజ్ఞానవి కోసం షిర్క్ (బహుదైవారాధన) పాలిట మరణ శాసనం వంటిది. అందుకే బహు దైవోపాసనాభావంతో కూడిన మతం విజ్ఞాన వికాసానికి అడ్డుగోడగా నిలుస్తుంది. అయితే ఏకేశ్వరోపాసన వ్యవహారం అందుకు భిన్నమైంది. విజ్ఞాన వికాసం ఏకేశ్వరోపాసన భావనను మంచి దృఢ తరం చేస్తుంది. ఈ కారణంగానే ఏకదైవారాధనతో కూడిన మతం విజ్ఞానాభివృద్ధిని సర్వతోముఖంగా ప్రోత్సహించి వెన్నుతడుతుంది. ఈ దృష్టి కోణాన్ని అర్థం చేసుకునేందుకు మోరిస్ భుకాయితే' గ్రంథం చదవాల్సిందే.

Maurice Bucaille, The Bible, The Qur'm and Sciences

## ఇస్లాం మార్గం సుగమం చేసింది

మూఢ నమ్మకాలకు నిలయమైన ప్రాచీన యుగంలో ఎంతసేపటికీ మూఢ భావాలే వ్యాప్తి పొందేవి. శాస్త్రీయ వైజ్ఞానిక వృద్ధీ వికాసాలకు పరిస్థితులు ఎంత మాత్రం అనుకూలంగా ఉండేవికావు. ఈ కారణంగానే ప్రాచీన కాలంలో, ఏ దేశంలోనూ సైన్సు మరియు శాస్త్రాలు పురోగమించలేకపోయాయి. ఇస్లామీయ విప్లవం వచ్చి బహుదైవారాధనా భావ ఆధిక్యతను అంతమొందించి సానుకూల వాతావరణాన్ని సృజించిన తరువాతనే ఈ పని ప్రభావవంతమైన రీతిలో మొదలయ్యింది.

## ప్రాచీన గ్రీకు

ప్రాచీన గ్రీకు పౌరులపై దేవతల ప్రభావం అమితంగా ఉండేది. గ్రీకు మైథాలజీ (Greek Mythology) పై పెద్ద పెద్ద గ్రంథాలు తయారవటమేగాక 'ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ గ్రీక్ మైథాలజీ' పేరుతో ఈ అంశం పై ఒక సవివరమయిన ఎన్‌సైక్లోపీడియానే రూపొందించబడింది.

ప్రాచీన కాలంలో దేవతల, కథానాయకుల పేర్ల పై అసంఖ్యాకమయిన కథలు – కడువిచిత్రమయిన కథలు – కడువిచిత్రమయిన కథలు – ప్రాచుర్యం పొందాయి. వాటిని గ్రీకు ప్రజలు అక్షరసత్యాలుగా విశ్వసించేవారు. అటువంటి వాతావరణంలో నిజమయిన సైన్సు అభివృద్ధి చెందటం ఎంతకీ సాధ్యపడదని వేరే చెప్పనవసరం లేదు. కవుల, కళాకారుల భావుకతకు మాత్రమే ఆ వాతావరణం సానుకూలంగా ఉండేది. అందుచేత వారి మధ్య అనేక మంది కవులు, కళాకారులు పుట్టారు – తమ తమ రంగాలలో నికార్సుగా నెగ్గుకువచ్చారు. అయితే అక్కడి పరిస్థితులు శాస్త్రీయ పరిశోధనలకు అనుకూలంగా లేనందున పరిశోధకులు – నేటి పరిభాషలో చెప్పాలంటే – సైంటిస్టులు పుట్టలేకపోయారు. పుట్టినా నెగ్గుకు రాలేకపోయారు.

ప్రాచీన గ్రీకులో ప్రతి దానికి ఒక దేవత ఉండేది. వాటికి సంబంధించి కాకమ్మ కథలెన్నో వ్యాపించి ఉండేవి. కవులు, కళాకారులు సహజంగానే వాటిని ఉపయోగించుకుని హాయిగా బ్రతికేస్తారు. గ్రీకు మైథాలజీ నుంచి ప్రేరణ పొంది కవితలల్లిన కవులు, కళాసృష్టి చేసిన ఆర్టిస్టులు ఐరోపాలో కోకొల్లలు. ఆఖరికి పాశ్చాత్య సాహిత్యం పైన సయితం గ్రీకు దేవతల వృత్తాంతాల ప్రభావం కనిపిస్తుంది. (8/405–406)

గ్రీకు నాగరికత – ప్రాచీన కాలంలోని సుప్రసిద్ధ నాగరికతలలో ఎన్నదగినది. అయినా అది ఐరోపాలో శాస్త్రీయ ప్రక్రియకు సూత్రధారి కాలేకపోయింది. ముస్లిముల ద్వారా ఐరోపాలో సైన్సు తరహా ఆలోచనలు ప్రవేశించిన మీదటగాని ఆ ఉద్యమం ప్రారంభం కాలేకపోయింది. ఇంతకు ముందే అనేకసార్లు అభిప్రాయపడినట్లు బహుదైవారాధనా భావన ప్రగతి మార్గంలో ప్రతిబంధకంగా ఉంటే ఏకదైవారాధనాతత్వం ప్రగతికి పూల బాట అయింది.

## రోము సంస్కృతి

ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా (1984) వ్యాస రచయిత ఇలా వ్రాస్తున్నాడు : క్రైస్తవ యుగానికి పూర్వం రోము సామ్రాజ్యం యావత్తు మెడిదేవియన్ ప్రపంచంపై తన అధిపత్యాన్ని సంపాదించింది. అయినప్పటికీ విద్యా శాస్త్రాలకు సంబంధించి చరిత్రకారులకు రోము ఒక మోడల్‌గా మారి ఉండేది. రోము నాగరికత అత్యంత సుదృఢమయిన నాగరికత. యుద్ధ తంత్రాలలో అది అపారమయిన ప్రగతిని సాధించింది. దానికి తోడు విజ్ఞాన వారసత్వం వరకూ దానికి ప్రత్యక్ష సంబంధం ఉండేది. అయినప్పటికీ అది తన వెయ్యేళ్ల యుగంలో ఒక్క సైంటిస్టును కూడా ఆవిష్కరించలేకపోయింది.

It failed to produce a single scientist (16/37)[27]

సైన్సు రంగంలో రోము పాలకులు ఘోరవైఫల్యం చెందడానికి గల కారణాలను వివరించడానికి చరిత్రకారులు తంటాలు పడ్డారు. బహుశా రోము సమాజం సుదీర్ఘ కాలంగా జాల విద్యల వంటి వికృత రూపాలతో కూడుకుని ఉండటం మూలాన ప్రకృతి జగత్తు విషయంలో ఒక నిర్ణీత శాస్త్రీయ పరిశోధనా మార్గములో పయనించటం దానికి గగనమైపోయిందని అంటుంటారు. బహుకొద్ది నాగరికతా సంస్కృతులలో మాత్రమే సైన్సు ప్రగతి సాధించింది అనే ఆలోచన ఒక వ్యక్తికి కలిగినపుడు అతని మదిలో ఉత్పన్నమయ్యే ప్రశ్నాతీరు కూడా మారిపోతుంది. రోము సామ్రాజ్యం సైన్సుకు దూరమయిన విషయాన్ని అతను చాలా ఈజీగా తీసుకుంటాడు. అదే సమయంలో అతను ప్రాచీన గ్రీకును అద్భుతమయిన ప్రదర్శనా స్థలంగా ఖరారు చేస్తాడు. దాన్ని గురించి విడమరచి చెప్పటం కష్టతరమైనప్పటికీ! (ఇబి–16/367)[28].

సాధారణ చరిత్రకారులెవరూ ఈ ప్రశ్నకు ఖచ్చితమయిన సమాధానాన్ని ఇంతవరకు కనుగొనలేకపోయారు. అయితే – రోము ప్రజలు విగ్రహారాధనలో మునిగిఉన్నారన్న విషయాన్ని గ్రహించిన వారికి దాని సమాధానం దొరికిపోతుంది. వాస్తవానికి రోమునులను సైన్సు క్షేత్రంలో పరిశోధనలు జరపకుండా అడ్డుకున్నది వారుచేసే విగ్రహరాధన మాత్రమే. వస్తువులను పవిత్రంగా భావించే వారి మత విశ్వాసం ఆ వస్తువుల పై పరిశీలన చేయకుండా అడ్డొచ్చింది.

## ఒక ఆధారం

ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా (1984) వ్యాస రచయిత "హిస్టరీ ఆఫ్ సైన్సు'లో ఇలా వ్రాశాడు. ప్రకృతి ప్రపంచాన్ని నేడు ఏ దృష్టితో తిలకించటం జరుగుతోందో అది మానవ చరిత్రలోనే క్రొత్తది. గతంలో పెద్ద పెద్ద సంస్కృతీ నాగరికతలు విద్య, మతం మరియు శాసనాంగం వంటి రంగాలలో అభివృద్ధి సాధించటం మాత్రమే సాధ్యమైంది. కాని ఆ సమయంలో సైన్సు గురించి ప్రస్తుత దృష్టికోణం బొత్తిగా లేకుండింది. ఈజిప్టు, మెసపోటోమియా, ఇండియా మొదలైన దేశాలలో కూడా ప్రాచీన కాలంలో ఇదే పరిస్థితి నెలకొని ఉండేది. ప్రాచీన జాతులు సైన్సు విషయంలో తమకేమీ పట్టనట్లు గానే ఉండేవి. రెండున్నర వేల సంవత్సరాల క్రితం గ్రీకులు శాస్త్రీయ వ్యవస్థను పోలిన ఒక ఆలోచనా వ్యవస్థను సృష్టించినప్పటికీ ఆ తరువాత శతాబ్దాలలో దాన్ని ముందుకు తీసుకుపోయే వారులేకపోయారు. కనీసం ఆతత్వ శాస్త్రాలను అర్థం చేసుకునేవారు కూడా లేకుండా పోయారు. ప్రస్తుతం సైన్సు యొక్క బ్రహ్మాడమయిన శక్తి, జీవితపు సమస్య రంగాలపై దాని బలమైన ప్రభావం ఒక వినూత్న విషయంగా కనబడుతున్నది.

ఐరోపాలో సైన్సుకు శుభోదయ సాంప్రదాయకంగా జరిగింది. గ్రీకు తత్వవేత్తల ద్వారానే క్రీ.పూ. 5,6 శతాబ్దాలను చెందిన తాత్వికులతోనే అది జరిగింది. వారి రచనలు కూడా పాక్షికంగా మన శాస్త్రాల్లో చోటు చేసుకున్నాయి. అదీ ఎవరి ద్వారా? వారికి కొన్ని వందల సంవత్సరాల తరువాత పుట్టిన రచయితల ద్వారా ఆ రచయితలు తమ పుస్తకాలలో ఆ మహానుభావులకు సంబంధించిన కొన్ని రెఫరెన్సుల్ని మాత్రం ఇచ్చారు[29].

ఆ ముక్తసరు రెఫరెన్సులు కూడా తప్పుల తడకల్లా ఉన్నాయి. ఉదాహరణకు తత్వవేత్త థలెస్ ప్రవచనాన్ని సంకలనం చేస్తూ 'ప్రతి వస్తువూ నీరే' మట్టుకే తీసుకున్నారు. చూడ్డానికి ఇదోక శాస్త్రీయమైన పలుకు లాగా కనిపిస్తుంది. కాని ఆ తాత్వికుని పూర్తి ప్రవచనాన్ని పరిశీలిస్తే అదోక మూఢ నమ్మకంతో కూడిన అభిప్రాయం అని ఇట్టే తెలిసిపోతుంది. ఆయన పూర్తి ప్రవచనం ఇలా ఉంది : " ప్రతి వస్తువూ నీరే. ప్రపంచమంతా దేవతలతో నిండి ఉంది" ఆంగ్లానువాదంలో ఆ వాక్యం ఇలా ఉంది.

All is water, and the world is full of Gods (16/366)[30]

థెలెస్ (Thales) ప్రాచీన గ్రీకు తత్వవేత్త. ఆయన క్రీ.పూ. 6వ శతాబ్ధికి చెందిన వారు కావచ్చునని అంటుంటారు. గ్రీకు రాజ్యానికి చెందిన అనేక మంది ప్రాచీన తత్తవేత్తల మాదిరిగానే ఈయన జీవిత చరిత్ర గురించి కూడా ప్రామాణికమయిన ఆదారాలు లేవు. ఈయన ప్రాచీన ప్రపంచంలోని ఏడుగురు బుద్ధిజీవులలో ఒకడైనప్పటికీ నేడు ఈయన రచించిన గ్రంథమేదీ సురక్షితంగా లేదు. ఈయన జీవితానికి సంబంధించిన డాక్యుమెంటరీలు కూడా ఏమీ లేవు. (1ఒ/920)

నిజానికి గ్రీకులకయినా, రోమునులకయినా సైన్సు క్షేత్రంలో ముందుకు సాగకుండ అడ్డుకున్న అతి పెద్ద అవరోధం బహుదైవారాధనా మనస్తత్వం శాస్త్రీయ పరిశోధనలను కావలసిన వాస్తవికాతా బుష్టిని ఈ బహుదైవోపాసనాతత్వం వారి నుండి కబళించింది. అలాంటి పరిస్థితిలో పాపం వారు ఎంత తెలివిగలవారైనప్పటికీ వైజ్ఞానిక శిఖరాలను ఎలా అధిరోహించగలుగుతారు?

## విజ్ఞానం వైపుకు పయనం

ఐరోపాలోని ఒక రాజ్యం గ్రీకు ప్రాచీన కాలంలో అక్కడ ఎందరో గొప్ప శాస్త్రీయ మనస్తత్వం గల వారు పుట్టారు. ఈ సందర్భంగా ఆర్కిమెడిస్ (Archimedes) జ్ఞప్తికి రాకుండా ఉండదు. అతడు ప్రారంభ దశకు చెందిన ఒక మామూలు యంత్రం వాటర్ స్క్రూ (water screw)ను ఆవిష్కరించాడని ప్రతీతి. కాని ఆశ్చర్యకరమయిన విషయం ఏమిటంటే గ్రీకు దేశానికి చెందిన ఈ అపూర్వ మేధావక్తులు తృటిలో వెలిగి ఆరిపోయారు. వారు గ్రీకునుగాని, ఐరోపానుగాని వైజ్ఞానిక, పారిశ్రామిక యుగాలలో ప్రవేశపెట్టలేకపోయారు. స్వయంగా ఆర్కిమెడిస్ అంతం కూడా అత్యంత దయనీయమైన రీతిలో జరిగింది. నగరం వెలుపల ఒక ఇసుక గుట్ట పై కూర్చుని లెక్క వేస్తుండగా ఒక సైనికుడు అతన్ని హతమార్చడు.

ప్రాచీన గ్రీకు జ్ఞానానికి – నవీన ఐరోపా సైన్సుకు మధ్య విద్యా విషయకంగా అతి పెద్ద అంతరం కానవస్తుంది. ఆర్కిమెడిస్ క్రీ.పూ. 260లో నూలు వడకు యంత్రాన్ని తయారు చేయగా, జర్మనీకి చెందిన గూటన్‌బర్గ్ (J.Gutenburg) తోలి ముద్రణా యంత్రాన్ని క్రీ.శ.1450లో ఆవిష్కరించాడు. రెండు ఆవిష్కరణల మధ్య వెయ్యిన్నర సంవత్సరాల కన్నా ఎక్కువ అంతరం ఉంది.

ఎందుకని? ప్రాచీన గ్రీకు వైజ్ఞానిక పరంపర గ్రీకు దేశంలోగాని, ఐరోపాలో ఎందుకు నిరాటంకంగా కొనసాగలేకపోయింది? దీనికి ముఖ్య కారణం ఏమిటంటే; ఇస్లామీయ విప్లవానికి పూర్వం స్వేచ్ఛాయిత వాతావరణంలో శాస్త్రీయ పరిశోధనలు జరిగే పరిస్థితులు ఏర్పడలేదు. ఏకేశ్వరోపాసన (తౌహీద్) ప్రాతిపదికగా ఇస్లాం ఓ విప్లవానికి నాంది పలికిన మీదట విజ్ఞాన వీధుల్లోని అవరోధాలన్నీ తొలగిపోయి శాస్త్రవేత్తలకు మార్గం సుగమం అయింది.

నిరంతర ప్రక్రియకు మరోపేరే వైజ్ఞానిక ప్రగతి. కాని ప్రాచీన గ్రీకు మేధావుల ప్రయత్నాలు – వ్యతిరేక పవనాల మూలంగా – నిరాఘాటంగా కొనసాగలేకపోయాయి. వారు తాత్కాలికంగా తళుక్కున ఓ మెరుపులా మెరిసి మాయమైపోయే వారు. అయితే క్రీ.శ. 7వ శతాబ్దిలో ఇస్లామీయ విప్లవం వచ్చి మూఢ విశ్వాసాలను చీల్చి చెండాడిన తరువాత శాస్త్రీయ ప్రక్రియకు ద్వారాలు తెరచుకున్నాయి. ప్రపంచ పరిస్థితులు సానుకూలంగా పరిణమించాయి. ఫలితంగా శాస్త్రీయ పరిశోధనల ప్రక్రియ నిరంతరం ప్రక్రియగా కొనసాగింది. అలా అలా అది ప్రస్తుత అభివృద్ధి చెందిన యుగం వరకూ వచ్చి చేరింది.

పరిస్థితుల ఈ వ్యతిరేకత మూలంగా గ్రీకు మేధావుల ఆచరణ చాలా వరు భావాలు, భావనల వరకే పరిమితమయ్యింది. సైద్ధాంతిక పరిధులను దాటి వారు బాహ్య ప్రయోగాలకు పూనుకోలేకపోయారు. ఉదాహరణకు అరిస్టాటిల్ ప్రకృతి శాస్త్రం అనే అంశం పై రచన చేశాడు. కాని జీవితం మొత్తంలో అతడు శాస్త్ర బద్ధమైన ప్రయోగం ఒక్కటీ చేయలేదు. తర్కంలో గ్రీకు పండితులు అందవేసిన చేయిలా అగుపిస్తారు. కాని ప్రయోగాత్మక సైన్సులో వారి ఆచూకీ లభించదు. మనిషిలో విచారణాత్మక భావన (Spirit of Engnirу) స్వేచ్ఛాయుత వాతావరణంలో పుట్టి పరిఢలిల్లిన నాడే సైన్సులో యొక్క నిజమయిన యుగం ఆరంభమవుతుంది. ప్రాచీన కాలంలో ఈ భావన వ్యక్తిగత స్థాయిలో అక్కడ కూడా తాత్కాలికంగా కలిగినా పరిస్థితుల అనుకూలత మూలంగా అది వ్రేళ్లూను కోలేకపోయేది.

స్వేచ్ఛగా పరిశోధనలు జరపడానికి అవసరమయిన ఈ సానుకూల వాతావరణం ఇస్లామీయ విప్లవానంతరమే ఏర్పడింది. ఉన్న ఫలంగా అది మొత్తం వాతావరణాన్నే మార్చివేసి నూతన పరిస్థితుల్ని సబుష్టించింది. ప్రకృతిని శోధించి కొంగ్రొత్త ఆవిష్కరణలో చేసేందుకు ఆ పరిస్థితులు పూర్తిగా సహకరించాయి. శాస్త్రీయ పరమయిన ఈ తరహా ఆలోచనలు తొలుత మక్కాలో పుట్టి, తరువాత మదీనాలోకి ప్రవేశించాయి. అక్కడి నుండి అవి డెమాస్కస్ వైపుకు పయనించి అలా అలా బగ్దాద్‌ను తమ కేంద్ర స్థానంగా చేసుకున్నాయి. ఆ పైన స్పెయిన్, సిసలీ, ఇటలీలను తన స్థావరాలుగా చేసుకుని ఐరోపా అంతటా వ్యాపించాయి. యావత్తు ప్రపంచ మానవళి మనులను మార్చివేసే దాకా అవి వ్యాపిస్తూనే ఉన్నాయి.

జ్ఞాన సంబంధమయిన ఈ క్రమ వికాసం ఇస్లామీయ విప్లవానికి మునుపు సాధ్యం కాలేకపోయింది. ఇస్లాంకు పూర్వం నిర్మాణాత్మకమయిన భావాలు ఎక్కడ పుట్టినా అవి వ్యక్తి గత స్థాయిలో పుట్టి. ప్రతికూల వాతావరణంలో ఎదురేది అంతరించేవి. కాగా; ఇస్లాం తొలిసారిగా సామూహిక స్థాయిలో – బారీ ఎత్తున – వైజ్ఞానికి ప్రగతికి అనుకూల వాతావరణాన్ని సృజించింది.

# రెండవ అధ్యాయం

# దైవేతర శక్తులను పవిత్రమైనవని నమ్మటం

నాథన్ సోడర్ బ్లోమ్ (Nothan Soderblom) 1913లో ఏమన్నాడంటే, మతం యొక్క మూలభావన (Central Motion) పవిత్ర విశ్వాసం. అప్పటి నుండి ఇప్పటి వరకూ చరిత్రలో మతాల పై విస్తృత స్థాయిలో అధ్యయనం జరుగుతూ వచ్చింది. జర్మనీ, ఫ్రెంచి, ఆంగ్ల భాషలలో అసంఖ్యాకమయిన పరిశోధనాత్మక గ్రంథాలు వచ్చాయి. మతానికి మూలభావన పవిత్ర (Holiness) విశ్వాసమేనన్న విషయంతో ప్రస్తుత పండితులు, మతాచార్యులు ఏకీభవిస్తారు. అంటే మానవుల్లో సాధారణంగా కనిపించని అతీతమయిన శక్తులు, దివ్యమయిన గుణాలు వస్తువులలో ఉన్నాయని నమ్మటం. ఎన్సైకోప్లీడియా ఆఫ్ రెలిజియన్ అండ్ ఎథిక్స్‌లో ఈ అంశం పై 'Holiness' అనే శీర్షికతో సుదీర్ఘమైన చర్య కొనసాగింది.[31]

'పవిత్రత' అనబడే ఈ విశ్వాసం తాత్కాలికమో, కాల్పనికమో కాదు. అది మానవనైజంలో ఆఖరి అంచుదాకా అణువణువునూ పెనవేసుకుని ఉంది. దాన్ని ఉపయోగించుకునే సరైన పద్ధతి ఏమిటంటే, మనిషి తన మనోభావాలను ఒకే దైవం కొరకు ప్రత్యేకించాలి. కాని సాధారణంగా జరిగేదేమిటి? మనిషిలో ఈ భావం దైవేతరశక్తి వైపుకు మొగ్గుచూపుతుంది. ఏ పవిత్రభావమైతే వాస్తవానికి సృష్టికర్త వైపుకు మరలాలో అది సృష్టితాలవైపుకు మరలుతుంది.

దీనికి ప్రధాన కారణం ఏమిటంటే దైవం ఒక అగోచర సత్యం. మనిషి దాన్ని తన కళ్ళతో చూడలేకపోతాడు. అందుచేత అతను పరిసర ప్రాంతాలలో ప్రస్ఫుటంగానూ, గొప్పగానూ కనిపించే వాటికి దివ్యమైనవని తలపోసి పూజించసాగుతాడు. ఈ రకమయిన మనోభావాలే ప్రాచీన కాలంలో మానవళిని చుట్టుముట్టి ఒక సరికొత్త పోకడకు కారణభూతమయ్యాయి. అదే మతం పరిభాషలో షిర్క్ (బహు దైవారాధన) గానూ, శాస్త్రీయపరిభాషలో ప్రకృతి పూజ (Nature Worship) గానూ వ్యవహరించబడుతుంది. దేన్నో ఒకదానిని పావనమైనదిగా తలపోసి సేవించమని మనిషిలోని మనోభావన మాటి మాటికి రెచ్చగొడుతుండేసరికి తనకు ఉన్నతంగా – దివ్యంగా – కానవచ్చినదాన్నల్లా అతడు మొక్కసాగాడు. ఉదాహరణకు : సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు కొండలు, గుట్టలు, నదీనదాలు, భూకంపాలు, పశువులు మొదలైనవన్నీ అతని కంటికి దివ్యమైన శక్తులుగా కనిపించాయి. అదే సమయంలో దైవ ప్రవక్తల ప్రబోధనల వల్ల అద్వితీయుడైన ఒక్క దేవుని భావన కూడా మానవతలో ఉండేది. అయితే ఈ అద్వితీయ దేవుడు సప్తాకాశాలపైన ఎక్కడోన ఎత్తున ఉన్నాడని, భూమ్యాకాశాల్లోని ఇతరత్రా వస్తువులన్నీ అతనికి లోబడి ఉండే దేవీ దేవతలేనని ప్రజలు తలపోసేవారు. (EB-12/877)[32]

పవిత్ర విశ్వాసమే మతం యొక్క సారాంశం అన్న విషయంలో నేటికాలపు మతాచార్యులలో ఏకాభిప్రాయం ఉంది. అంటే ఇతరుల్లో లేని గుణాలు శక్తులు బుద్ధికందని ఏవో అనిర్వచనీయమైన లక్షణాలు ఫలానా ఫలానా వస్తువుల్లో ఉన్నాయని నమ్మటం అన్నమాట.

దీని మూలంగానే ఆ పవిత్ర వస్తువుల పట్ల భయభక్తుల భావన ఏర్పడుతుంది. వాటిపట్ల ఆశలు రేకెత్తుత్తాయి. వాటికి ముందు మనిషి తనను అశక్తుడుగా, అల్పుడుగా ఊహించుకుంటాడు. తన స్వంత ప్రయత్నాలకు ఆఖరి హద్దు ఇదేనని భావిస్తాడు. ఈ పవిత్ర వస్తువులు అనేకరకాలు కావచ్చు. ఉదాహరణకు : రాళ్ళు, రప్పలు, పశువులు, సూర్యచంద్రులు, అలాగే కాలపు చక్రవర్తులు, మతాధిపతులు మొదలగువారు. ఈ విధంగా మనిషి, తాను పవిత్రమైనవని భావించిన వాటినల్లా పూజించటం మొదలెడతాడు. వాటి పేర మొక్కుబడులు చెల్లిస్తాడు. వాటిని ప్రసన్నం చేసేందుకు ఆచారాలు చేస్తాడు. వాటి ఆగ్రహానికి గురికాకుండా ఉండటానికి అసాధారణమయిన త్యాగాలు (బలిదానాలు) చేస్తాడు.

ఎన్‌సైక్లోపీడియా బ్రెటానిక్ (1984) రచయిత ఇలా అంటాడు : పవిత్ర విశ్వాసం అనేది మహనీయుల, సన్యాసుల నుండి పుట్టుకొస్తుంది. ఉదాహరణకు మతాచార్యులు, చక్రవర్తులు, దేవాలయాలు, విగ్రహాల నుండి కూడా అది ఉద్భవిస్తుంది. అలాగే నదులు, సూర్యచంద్రులు, కొండలు, వృక్షాల వంటి ప్రకృతి వస్తువలు కూడా ఈ పవిత్ర విశ్వాసానికి కేంద్రాలు అవుతాయి. దైవారాధనా ప్రక్రియలో మతాచార్యుడు ఒక ప్రత్యేక ప్రతిపత్తిని సంతరించుకుంటాడు. లాంఛనప్రాయంగా అతను నిర్వర్తించే పనులు (పూజా పురస్కారాలు) భక్తుల తరపున ప్రాతినిధ్యంగా పరిగణించబడతాయి. అలాగే చక్రవర్తి భూమికి – ఆకాశానికి వారధిగా వర్ధిల్లుతాడు. ఈ కారణంగానే ఇవిన్నీ ఆకాశ పుత్రుడుగా, దైవసారిధిగా ప్రజలు బిరుదులు ఇస్తూ ఉంటారు.

మానవ శాస్త్రానికి చెందిన పరిశోధకులు కూడా పవిత్రతే Holiness మతం అని నిర్ధారణకు వచ్చారు. అలాంటి వారిలో కొందరి పేర్లు మచ్చుకు ఇక్కడ పొందుపరుస్తున్నాము.

Nothan Soberblom, Rudolf otto, Emile Durkhan, Max Scheler, Geraroms Vander Leeuw, W.Brede Kristemson, Friedrich Heiber, Gustor Mensching, Roger Caillois, Mircia Eliade (16/24)[34].

ఆధునిక మతాచార్యులేమంటారంటే, మతానికి మూలం పవిత్ర సహజసిద్ధమయిన భావనే అయినప్పటికీ ఒక్క నిజదైవాన్ని తప్ప వేరితరులను పవిత్రమైనవిగా నమ్మితే అది మానవ నైజం వాంఛించేదని దుర్వినియోగం చేసుకోవటమే. ఇదే సకల రుగ్మతలకు మూలం. మానవుడు పవిత్రం కాని వాటిని పవిత్రమైనవిగా చేసుకున్నాడంటే చాలు – ప్రగతి శీలకమయిన ద్వారాలన్నిటినీ తన కొరకు మూసినట్లే లెక్క.

పవిత్రేతరమయినదాన్ని పవిత్రంగ నమ్మే విధాలు రెండు : 1. ప్రకృతి వస్తువులను పవిత్రంగా నమ్మటం. 2. మానవుల్లోనే ఎవరినయినా పవిత్రంగా భావించి విశ్వసించటం. ఈ రెండు రుగ్మతలు ప్రాచీన కాలంలో ఎల్లడలా ఏదో ఒకస్థాయిలో – ఏదో ఒక రూపంలో – గోచరమయ్యేవి. ఈ చెరుగులు మానవత్వం అణువణువునూ అల్లుకుపోయి అతని విచారధారను నిర్హేతుకమయిన విచారధారగా మార్చివేసినై.

'పవిత్రత' అనేది మనిషి మనోమయ భావాలతో గట్టిగా ముడిపడి ఉంటుంది. ఈ రకమయిన మనోమయభావాల గురించి ఒక్క ముక్కలో వివరించటం చాలా కష్టం. మనిషి అంతరంగంలోని భావాలు, అనుభూతులను గురించి ప్రయోగించే పదాలన్నీ అంచనాల పైనే ఆధారపడి ఉంటాయి తప్ప ఖచ్చితమైనవి మాత్రం కాజాలవు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నేను 'పవిత్ర విశ్వాసం మతం యొక్క సారం' అనే అధునాతన మతాచార్యులు ఊహిస్తున్నట్లు ఈ పవిత్రభావన కాల్పనికం కాదని, అది సత్యబద్ధమైనదని అంటాను.

వాస్తవానికి ఇదొక సహజసిద్ధమయిన భావన. అది ప్రతి మనిషిలోనూ జన్మతా ఉంటుంది. మనిషి తనలోని అంతరంగిక భావనకు కట్టుబడి, తాను ఎవరినయినా పవిత్రమైనదిగా విశ్వసించి అతనిముందు కిర్నిబంధంగా లొంగిపోవాలని కాంక్షిస్తారు. ఈ మనోభావనను వెలిబుచ్చే విధములు రెండు.

ఒకటి : ఏకేశ్వరోపాసన, రెండు : బహుదైవోపాసన.

మనిషి గనక ఒక దైవాన్ని విశ్వసించి, ఆయననే దాస్యం చేసినట్లయితే అతను తన సరైన భావనమే సరైన స్థానం ఇచ్చాడన్నమాట. నిస్సందేహంగా పవిత్ర గుణం కలిగి ఉన్నవాడు ఆ అద్వితీయదేవుడే. కాబట్టి ఆ ద్వితీయ దేవుణ్ణి పవిత్రుడుగా నమ్మటమంటే తిరుగులేని ఒక యదార్థాన్ని గుర్తించి అంగీకరించటం అన్నమాట.

కాని సాధారణంగా మనిషి తనకు ఉన్నతంగా కనిపించినదాన్నల్లా లేదా తనకంటే విలక్షణంగా గోచరించినదాన్నల్లా దండంపెట్టి దానికి పవిత్రతను ఆపాదిస్తాడు. దాని దాస్యంలో లీనమైపోతాడు. నిజానికి ఇది సరైన మనోభావన యొక్క దురుపయోగం. మానవనైజానికి విరుద్ధాంశం. అంటే అతను దేవునికి ఇవ్వాలనుకున్నదాన్ని దైవేతరులకు ధారబోస్తున్నాడు! మతం పరిభాషలో దీనిపేరు షిర్క్ (బహుదైవోపాసన). వేరే మాటల్లో దీన్ని మూఢత్వం (Super - Stition) అనవచ్చు.

దైవాన్ని తప్ప ఇతరత్రా వాటిని పవిత్రమైనవిగా తలపోసే ఈ 'అపచారమే' ప్రాచీనయుగంలో సైన్సు ఆవిర్భవించకుండా వందలాది సంవత్సరాలపాటు అడ్డు తగిలింది. కేవలం ఒక్క దైవాన్ని గనక పవిత్రంగా భావించిన పక్షంలో శాస్త్రీయంగా గాని, భావనాపరంగాగానీ, ఏ సమస్యా ఉత్పన్నం కాదు. ఎందుకంటే దేవుడు మన స్వేచ్ఛాధికార పరిధికి అవతల ఉన్నవాడు. ఆయన ఆకాశాలకు పైన ఉన్నాడు. అక్కడ మనుషులు విహరించారు.

కాని నిజదైవం తప్ప – వేటికయితే మనిషి పవిత్రతను అంటగట్టాడో అవన్నీ మన స్వేచ్ఛా పరిధుల్లోపలే ఉన్నాయి. అవి ఎలాంటి వస్తువులంటే వాటి రహస్యాలను చేధించిన మీదట గాని వైజ్ఞానిక ఉన్నతికి మార్గం సుగుమం కాజాలదు. కాని వాటినే 'పవిత్రమైనవి' అని అమాయకంగా సమ్మేశామనుకోండి. వాటిని గురించి ఆరాలు తీయాలి, ఆవిష్కరణలకు పూనుకోవాలి అనే ఊసే రాదుమరి.

దేవుడు మినహా ఈ జగతిలో ఉన్నవన్నీ సృష్టితాలే. వాటినే సర్వసామాన్యంగా ప్రకృతి దృశ్యాలని అంటారు. ఈ ప్రకృతి దృశ్యాలే సైన్సు ప్రక్రియకు ప్రధాన క్షేత్రం వంటివి. ఈ ప్రకృతి దృశ్యాలను అధ్యయనం చేయటం వాటి పై అదుపు సాధించటం యొక్క మరో పేరే సైను.

ప్రాచీన కాలంలో మానవ జాతులన్నీ ప్రకృతి దృశ్యాలను పావనమైనవిని తలపోయటం వల్ల అవన్నీ వాటి కొరకు పూజ్యనీయమైన అంశం అయి కూర్చున్నాయి – అవి మానవుల పాలిట పరిశోధనాత్మక వస్తువులు కాలేకపోయాయి. భావనాపరమయిన ఈ మార్గవిహీనతే ప్రాచీన కాలంలో శాస్త్రీయపరిశోధనా ప్రక్రియను వేలాది ఏండ్లపాడు నిలిపి ఉంచింది. తౌహీద్ (ఏకేశ్వరో పాసన) విప్లవం వచ్చి మనుషుల మనసులను మార్చివేసి ప్రకృతి సాధనాలను 'పవిత్ర' స్థానం నుంచి తొలగించిన మీదటే ఈ ప్రగతిపథం యొక్క ద్వారం తెరుచుకోగలిగింది.

# ఒక ఉదాహరణ

మాజీ ప్రపంచంలో ఎదురయిన వివిధ సంఘటనలను గురించి ఒక అవగాహనకు రాగోరేవారికి ఇప్పటికే భారతదేశం ఒక ఉదాహరణగా మిగిలి ఉంది. ప్రపంచంలో బహుదైవోపాసనమిప్పటికీ బలంగా వేళ్ళూనుకుని ఉన్న దేశాలలో ఏకైక దేశం భారతదేశం. శాస్త్రీయ పరిశోధనలు స్వేచ్ఛాయుత వాతావరణంలో సాగకుండా షిర్క్ (బహుదైవోపాసన) ఎలా అడ్డుకుంటుందో ప్రత్యక్షంగా చూడదలచిన వారికి – పాక్షికంగానయినా సరే – భారతదేశంలో దృష్టాంతాలు నేటికీ కనిపిస్తాయి.

1967లో ఢిల్లీకి చెందిన ఒక ఆంగ్ల పత్రికలో ఓ భారత్ శాస్త్రవేత్త ఇచ్చిన ఇంటర్వ్యూ అచ్చయింది. ఆ ఇంటర్వ్యూ భారతదేశమంతటా సంచలనం సృష్టించింది. ఆ ఇంటర్వ్యూలో ఏమనబడిందంటే; మాంసకృత్తుల మాంద్యాన్ని గురించి గనక పట్టించుకోకపోతే భారతదేశం రానున్న రెండు దశాబ్దాలలో పెద్ద ఎత్తున మేధాకొరత (కురచత్వాన్ని) ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది.

India may love to face the danger of large - scale intelectual dwarfing in two decodes if the problem of mabrutrition and protein hunger was not tackled soon.

- Statesman, Delhi, September 4, 1967.[35]

దీన్ని వక్కాణించిన వారు డా.ఎం.ఎస్. స్వామినాథన్. ఆ కాలంలో ఆయన ఇండియన్ అగ్రికల్చరల్ ఇన్‌స్టిట్యూట్ (న్యూఢిల్లీ)లో డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు : సమతూకంతో కూడిన ఆహారం తీసుకోవాలన్నా దృక్పథం మనకు కొత్తది కాదు గాని మనోవికాసానికి సంబంధించి దీని ప్రాముఖ్యం జీవ శాస్త్రపరంగా కూడా రూఢీ అయ్యింది.

దీనికి సంబంధించి మరో కొత్త విషయం ముందుకు వచ్చింది. నాలుగేళ్ళ వయసులోనే మానవమేథ 80 శాతం నుండి 90 శాతం దాకా తన పూర్తి బరువుకు చేరిపోతుంది. కీలకమయిన ఆ సమయంలో గనుక పిల్లలకు తగిన పాళ్ళలో ప్రొటీన్లు లభించకపోతే మేధ తగురీతిలో పరిణితి చెందకపోవచ్చు.

పౌష్టికాహారలోపం, (ప్రొటీన్ల మాంద్యం (Protien Hunger) సమస్యపట్ల మనం తక్షణం శ్రద్ధ వహించకపోయినట్లయితే రానున్న రెండు దశాబ్దాలలో మన తీవ్రమయిన పరిస్థితిని ఎదుర్కొనవలసి రావచ్చు. ఒకవంక నాగరిక జాతుల మేధాశక్తి (Intelectual dwarfs) శీఘ్రంగా పెరిగిపోతూ ఉంటే మరోవంక మన దేశంలో మేథ కుంచించుకుపోతుంటుంది. నవ తరాన్ని గనుక మనం ప్రోటీన్ల ఆకలి బాధ నుండి తక్షణం కాపాడకపోయి నట్లయితే ప్రతిరోజు మన దేశంలో పది లక్షల మేధా మరుగుజ్జులు (Intelectual) ఉనికిలోకి వచ్చే ప్రమాదముంటుంది. గత కొన్నేఏండ్లుగా దీని దుష్ప్రభావం మనపై పడి ఉండవచ్చు కూడా అని ఆ॥ స్వామినాథన్ అభిప్రాయపడ్డారు.

ఈ సమస్యకు పరిష్కారం ఏమిటీ అని ప్రశ్నించగా ఆయన ఇలా బదులిచ్చారు : ప్రభుత్వం దీని కొరకు చర్యలు గైకొనాలి. ప్రజల్లో ప్రొటీన్ల చైతన్యాన్ని (Protein Conciousness) కలుగజేయటానికి ప్రయత్నించాలి. ఈ విషయమై ప్రజాభిప్రాయాన్ని మలచాలి. ప్రొటీన్లను పరిమాణం రీత్యానే గాకుండా తరహాల రీత్యా కూడా సమకూర్చుకోవాలి. కొన్ని ఆహార పదార్థాలలో కొన్ని రకాల ఏసిడ్, ఉదాహరణకు : లైసిన్ (Lysine) మరియు మెథియోనిన్ (Methoine) ఉండటం పరిపాటి. కాగా జొన్నలలో 'ల్యూసీన్' అధికంగా ఉండి అనేక ప్రాంతాలలో వ్యాధులు ప్రబలడానికి కారణం అవుతుంది. ఎందుకంటే ఆయా ప్రాంతాల వారికి జొన్న ప్రధాన ఆహారంగా ఉంటుంది. జంతువుల ద్వారా లభ్యమయ్యే ఆహారం (పాలు) పుష్కలంగా వాడటం మంచిదేననుకోండి, కాని అది అంత సులువుగా లభించదు. చాలా పిరంగా ఉంటుంది. ఎందుకంటే శాఖాహారాన్ని జంతువుల ద్వారా రాబట్టాలంటే చాలా ఖర్చుతో కూడిన పనిమరి (స్టేట్స్‌మన్ : 4-9-1967).

డా. స్వామినాథన్ ఇంటర్వ్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (7-9-1967) కూడా స్పందించి సంపాదకీయం వ్రాసింది. దాని మకుటం పేరు Hunger (ప్రొటీన్ల ఆకలి) ఆ సంపాదకీయంలో ఇలా అభిప్రాయపడటం జరిగింది. కేంద్రప్రభుత్వం ఆహార ధాన్యాల విషయంలో మద్దతు విధాన్ని అవలంభించాలని నిర్ణయించుతున్నప్పుడు - దేశంలో ఆహారధాన్యాలు పుష్కలంగా ఉండి కూడా ప్రజలు ప్రోటీన్ల ఆకలిని అనుభవించాల్సి వస్తుందని ఇండియన్ అగ్రికల్చరల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా.స్వామినాథన్ తరహాలో ఎవరూ ఊహించి ఉండరు. ఆహారధాన్యాల పట్ల మితిమీరిన విశ్వాసం ఉంచిన కారణంగా ప్రతిరోజూ సుష్టుగా భోంచేసేవారు సయితం పౌష్టకాహారలోపానికి గురయ్యే పరిస్థితి ఏర్పడనుంది. ఎవరయితే ప్రొటీన్ల మాంద్యానికి లోనవుతారో వారు శారీరక మయిన భాదల్ని అనుభవించటమే గాక వారి బుద్ధి కూడా మందగిస్తుంది. పిల్లల మనోవికాసం ఆధించిన విధంగా - పూర్తిగా - జరగదు.

ఇండియన్ ఎక్స్‌ప్రెష్ ఇంకా ఏమని నొక్కి చెప్పిందంటే; పరిస్థితుల స్వరూపాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత వ్యావసాయ విధానాన్ని పున:పరిశీలించవలసిన అవసరం ఉంది. అయితే అంతకన్నా ముఖ్యమైనది పరిమితు (Limitations) లది  ప్రభుత్వం ఏది చేసినా తన పరిమితులకు కట్టుబడే చేయవలసి ఉంటుంది కదా. వ్యవసాయోత్పత్తులను పశువల నుండి లభ్యమయ్యే ప్రొటీన్లుగా మార్చటం అనేది అత్యంత వ్యవ ప్రయాసలతో కూడుకున్నది. సమపాళ్ళతో కూడిన ఆహారం - మాసం, గ్రుడ్డులు, చేపలు ఎక్కువగా వాడాలని చెప్పి విస్తృతంగా ప్రచారం చేస్తున్నప్పటికీ ప్రజలు తమ అలవాట్లను (Food Habbits) మార్చుకోవటంలో మరీ బద్ధకస్తులుగా అలవాట్లను ఉన్నారు (ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : 7-9-1967)[36].

డా. స్వామినాథన్ ఇంటర్వ్యూ పత్రికల్లో ప్రచురితం కాగానే దేశమంతాటా కాకిగోల మొదలయింది. కొంతమంది ఛాందసులు ఇంకా ముందుకుపోయి, డా.స్వామినాథన్ తన పదవికి రాజీనామా చేయాలని, జాతీయ సంస్థకు సారథ్యం వహించేందుకు ఆయన అర్హుడు కాదని డిమాండు చేశారు. డా. స్వామినాథన్ కూడా మౌనంగా ఉండిపోవటంతో ఆ విషయం అంతటితో సద్దుమణిగింది.

డా. స్వామినాథన్ అభిప్రాయాలపై ఇంతటి రభస జరగడానికి కారణం ఏమిటంటే, భారత సనాతన ధర్మంలో జీవహింస మహాపాపకం. మాంసాన్ని ఆహారంగా ఉపయోగించాలంటే ప్రాణిని చంపాల్సి ఉంటుంది. కాబట్టి ఇక్కడ  ఆనవాయితీగా శాఖాహారాన్ని (Vegetarianism) ప్రామాణికమైన ఆహారంగా ఖారు చేయటం జరిగింది. ప్రత్యేకించి ఇక్కడి సనాతన ధర్మంలో ఆవు ఒక సాధుజంతువు. రుగ్వేదంలో ఆవు దేవి (...) గా వర్ణించబడింది. (III / 206). ఈ దృష్టాంతాన్ని బట్టి అంచనా వేయవచ్చు - బహుదైవోపాసనా విశ్వాసం ఏ విధంగా మానవ ప్రగతి పథంలో ప్రతి బంధకంగా నిలిచిందో ![37]

భారతదేశంలో వనరులకు, అభివృద్ధి అవకాశాలకు ఎలాంటి లోటూ లేదు. ఇక్కడ వనరులు విరివిగా ఉన్నాయి. అయినా దేశం ఇంతవరకు నిజభావంతో అభివృద్ధి చెందిన దేశం కాలేకపోయింది. దీనికి కారణం పైన పేర్కొనబడిన మూఢత్వపు కట్టుబాట్లే. నిరాధారమయిన ఈ శృంఖలాల నుండి దేశాన్ని విముక్తం చేయనంతవరకూ ఈ ప్రగతి బాట స్తంభించుకుపోయి ఉంటుంది.

# సైన్సు ఆవిర్భావం

ఐరోపా చరిత్రలో క్రీ.శ. 6వ శతాబ్దం నుంచి 10వ శతాబ్దం వరకు గల కాలాన్ని అంధకారయుగం (Dark Ages) గా వ్యవహరిస్తారు. ఈ కాలంలో ఐరోపా సమాజం సంస్కృతి నాగరికతలకు సాంతం దూరమయింది. అది ఐరోపా పాలిట మేధా తపస్సు. ఇంకా అదొక అమానుష యుగం.

A Period of Intelectual darkness and barbarity (iii/380)[38]

అయితే ఈ అంధకారం కేవలం ఐరోపాకే పరిమితం. సరిగ్గా ఐరోపాలో చీకటి అలుముకున్న కాలంలోనే ఇస్లామీయ జగత్తులో సంస్కృతీ నాగరికతలు ఒక వెలుగు వెలిగాయి. బెర్ట్రండ్ రసెల్ మాటల్లో – సరిగ్గా అదే కాలంలో – భారతదేశం నుండి స్పెయిన్ వరకు బ్రహ్మాండమయిన నాగరికత ఉద్భవించింది.

From India to Spain, the brilliant civilization of Isalm flousished (P.395)[39]

సిసిలీ, స్పెయిన్‌లలో ప్రవేశించి ఐరోపాలో అడుగుపెట్టి ఇస్లామీయ సంస్కృతి యూరోపియన్లను అమితంగా ప్రభావితం చేసింది. పశ్చిమ యూరప్‌కు చెందిన విద్యార్థులు విద్యార్జన కోసం స్పెయిన్‌లోని ఇస్లామీయ విశ్వ విద్యాలయానికి తరలిరాసాగారు. ముస్లిం జగత్తులోని అనేక మంది ఐరోపా వైపుకు ప్రస్థానం చేసేవారు. విద్యా విషయకంగా ముస్లింలు ఎంతో ముందంజ వేశారన్న సంగతి తెలిసిన మీదట యూరోపియన్లు ముస్లింల గ్రంథాలను లాటిన్ భాషలోకి అనువదించటం మొదలెట్టారు. ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా (1984) వ్యాస రచయిత ప్రకారం ఆ కాలంలో ముస్లింల గ్రంథాలయాలలో పుస్తకాల సంఖ్య 'లక్ష'కు మించకపోయేది. ఆ సాహిత్యమంతా ఐరోపాలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రేరణ అయింది. మరో విధంగా చెప్పాలంటే అది ముస్లిం గ్రంథాలయాలలోని అరబీ పుస్తకాలను హోదాల ద్వారా గ్రహించటం జరిగింది :

Most of the classical literature that spurred the European remaissuance was obtained from translations of Arabic mauscripts in Muslim libraries (15/646)[40].

అరబ్బుల పరిశోధనల ద్వారా ఐరోపాలో ఆధునిక సైన్సు యుగం ప్రారంభమయిందని స్పష్టంగా చాటి చెప్పే పరిశోధనలు ఈ మధ్యకాలంలో ఎందరో జన్మించారు. ఉదాహరణకు : గస్తావలిబా, రాబర్ట్ బ్రీఫార్ట్, జె.ఎం.రాబర్ట్స్, మాంటిగోమరివాట్ మొదలగువారు.

దీని దృష్ట్యా ఇక్క చెప్పబడే విషయం శాస్త్రబద్ధంగా స్వీకృత పొందిన విషయం. కాకపోతే ఒక చిన్న తేడా ఉంది. అదేమంటే కొంతమంది ఈ సంఘటనను 'ముస్లిం చరిత్ర'లో పొందుపరిచారు. దానికి సంబంధించినంతవరకు మా అభిప్రాయం ఏమిటంటే దాన్ని "ఇస్లాం చరిత్ర"లో పొందుపరచాలి. దాన్ని మానవాలయం నుంచి తీసివేసి దేవుని ఆలయంలో వేయాలి.

# కొన్ని దృష్టాంతాలు

ప్రాచీనకాలంలో బహుదైవోపాసనా విశ్వాసాలకు లోబడి వస్తువులను పునీతంగా నమ్మటం జరిగింది. ఈ మనస్తత్వం మూలంగా వస్తువుల పై స్వేచ్ఛగా యోచన చేసే మార్గం మూసుకుపోయింది. ఏకేశ్వరోపాసనా విప్లవం వచ్చింది. అది చరిత్రలో తొలిసారిగా స్వేచ్ఛాయుత వాతావరణంలో యోచన చేసే ఆలోచించే పరిస్థితులను సృష్టించింది. సర్వవిషయాలలో నిర్మొహమాటంగా, నిస్సంకోచంగా అధ్యయనం చేయటం మొదలయింది. ఈ విధంగా ఏకేశ్వరపాసనా (తౌహీద్) విప్లవం చరిత్రలో ప్రప్రథమంగా శాస్త్రీయపరమైన వైజ్ఞానికమైన భావాలకు పునాది వేసింది. అంతకుముందు కూడా వ్యక్తి గత స్థాయిలో కొంతమంది మేధావులు శాస్త్రీయ పరిశోధనలు జరపకపోలేదు. కాని కాలం కనికరించకపోవటం మూలంగానూ, పరిస్థితులు అనుకూలించకపోవటం వల్లనూ ఆ మహానుభావులు తమ ప్రయత్నాలలో నెగ్గుకురాలేకపోయారు. పర్యవసానంగా వారి కృషి ముందుకు సాగలేకపోయింది.

దూరదర్శినీని ఆవిష్కరించినవాడు గెలీలియో (1042 మరణం) యేనని సాధారణంగా అనుకుంటారు. కాని యదార్థానికి ఖగోళాన్ని ప్రథ్రమంగా స్టడీచేసినవాడు అబూఇస్హాఖ్ ఇబ్రహీం బిన్ జుందుబ్ (మరణం శకం క్రీ.శ. 767). సుదూరంలోనున్న వస్తువులను దర్శించడానికి అతను కొన్ని మార్గదర్శక సూత్రాలను తయారు చేసి వాటి ఆధారంగా ఒక దూరదర్శిని పరికరాన్ని సృష్టించాడు. ఆ దూరదర్శినినే గెలీలియో డెవలప్ చేశాడు. ఆ విద్యే నానాటికీ క్రమ వికాసమొందుతూ ప్రస్తుత ఎలక్ట్రానిక్ దూదర్శిని వరకు చేరుకుంది.

ఆధునిక సైన్సుకు పునాది ప్రయోగాలే (అనుభావాలే). అయితే ప్రాచీన కాలంలో వివిధ రకాల మూఢనమ్మకాలు ప్రయోగాల మార్గంలో అడ్డుగోడలుగా నిలిచి ఉండేవి. ఈ ప్రయోగాల ఆవశ్యకతను జాబార్ బిన్ హయాన్ గుర్తించి (817) దాన్ని శాస్త్రీయ అధ్యయనంలో ఉపయోగించాడు. అతని రచనలు తర్జుమా అయి ఐరోపాలో అడుగుపెట్టాయి. ఈ ఆలోచన అలా అలా ముందుకు సాగుతూ పోయింది. దాని ఫలితంగా ప్రస్తుతం ప్రయోగాత్మక జ్ఞానం (Experimental Knowledge) అనేది ఒకటి ఉనికిలోకి వచ్చింది.

భూమి తిరిగేది సూర్యునిచుట్టూ (పరిధిలో) కాదని అది అండాకార పరిధిలో తిరుగుతుందని నేడు ఒప్పుకోవటం జరుగుతున్నది. గ్రహాల ఈ చలనం నేడు 'కె ప్లెర్ తృతీయ సూత్రం' (Kepler's third Law) పేరుతో ప్రసిద్ధి చెందింది. అయితే విశ్వ జనీయమయిన ఈ సంఘటనను ప్రప్రథమంగా కనుగొన్నవాడు అబూ అబ్దుల్లా బిన్ జాబిరా ఆల్ బన్నాని (క్రీ.శ.929). అతను తన ఖగోళశాస్త్ర అనుభవాల ద్వారా ఈ యదార్థానాన్ని కనుగొని దాని పై ఒక గ్రంథం వ్రాశారు. ఆ గ్రంథం అనువదించబడి ఐరోపాలో ప్రవేశించి ఆధునిక ప్రయోగాత్మక సైను ఆవిర్భావానికి కారణమయింది.

భౌతిక శరీరాలలో (Inertia) దృక్పథాన్ని తొట్టతొలిసారిగా చరిత్రలో ఇచ్చినవాడు అబూ అలీ హసన్‌బిన్ అల్‌హమామ్ (మరణం : క్రీ.శ.1021). అతని ఈ రచన అనువదించబడి ఐరోపాకు చేరింది. అక్కడి శాస్త్రవేత్తలు, విద్వాంసులు దాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, పరిశోధనను ముందుకు సాగించారు. కడకు అది భౌతిక శరీరాల చలనానికి సంబంధించిన తొలి న్యూటన్ సూత్రంగా ఉనికిలోకి వచ్చింది. కాంతి ఒక చోటి నుంచి మరో చోటికి చేరడానికి అత్యంత తక్కువ సమయం తీసుకునే మార్గాన్ని ఎన్నుకుంటుందని సూత్రీకరించిన మొదటి వ్యక్తి ఇబ్నుల్ హసామే. ఈ పరిశోధనే ఇటీవల కాలంలో పెర్మాత్ సూత్రం (Fermath's Principle)గా ప్రసిద్ధి గాంచింది.

## భూమి వయస్సు

భూభాగం పై మనిషి ఎప్పటి నుంచి నివసిస్తున్నాడు అనే విషయం సైంటిస్టులకు తెలియదు. అయితే వీళ్ళు కొన్ని మానవ అస్థి పంజరాలను కనుగొన్నారు. అవి క్రీ.పూ. 10 వేల సంవత్సరాల నాటి పై ఉండవచ్చని నిర్ధారణకు వచ్చారు. దీని ఆధారంగా ఈ విషయంలో బైబిల్ వివరణను శాస్త్రవేత్తలు అంగీకరించారు. మానవజాతి పుట్టుక గురించి బైబిల్ గ్రంథంలో ఇవ్వబడిన తేది ప్రకారం ఆది మానవుడైన ఆదం ఏసుక్రీస్తుకి 37 వందల సంవత్సరాల మునుపు పుట్టాడు. 1975 నాటి హెబ్రూ క్యాలెండర్ ప్రకారం లెక్కవేసి చూస్తే భువి పై మానవుడు 5736 ఏండ్ల క్రితం జన్మించి ఉంటాడని తేలింది. ఆధునిక సైన్సు దృష్టిలో ఇవన్నీ కాకిలెక్కలు గానే పరిగణించబడతాయి.

ఈ విధంగా క్రైస్తవ సోదరులు భూమి చరిత్రనంతటినీ బైబిల్ ప్రకారం – కేవలం కొన్ని సహస్రాబ్దులని తేల్చి చెప్పేశారు. శాస్త్రీయపరంగా ఈ లెక్క తప్పు అని 18వ శతాబ్దిలో జేమ్స్ హటన్ (James Hanfton) పరిశోధనల వల్ల తెలిసింది. అతను జీవితాంతం భూమి నిర్మాణం, కొండలు గుట్టల నిర్మాణం పై అధ్యయనం చేసి కొన్ని కోట్ల సంవత్సరాల తరువాత భూమి ప్రస్తుత స్థితికి చేరుకుందని చాటి చెప్పాడు.

19వ శతాబ్దంలో ఛార్లెస్ లైల్ (Charles Lyell) పరిశోధనలు హటన్ సిద్ధాంతాన్ని మరింతగా ధృవీకరించాయి. ఛార్లెస్ లైల్ రచించిన సుప్రసిద్ధ గ్రంథం – ప్రిన్సిపుల్ ఆఫ్ జియాలజీ (Principles of Geology) దాని మొదటి సంపుటి 1830 పేజీలలో వచ్చింది. బైబిల్ లెక్క సరైంది కాదని అందులో విడమరచి చెప్పటం జరిగింది. వాస్తవానికి లైల్ గ్రంథాల మూలంగానే – బైబిల్ వివరణ దోషపూరితం కావచ్చునన్న విషయాలపై విశాల ప్రపంచం సంతృప్తమయింది. అంతకుముందైతే బైబిల్ వివరణ తప్పు కావచ్చుననేది అనూహ్యంగా ఉండేది.

Indeed, Lyell's books were largely responsible for convincing the world at large that the Bible could be wrong at any rate is some respects, a unthinkable Thoughts (P.29)[41]

ఈ రకమయిన దృక్పధాలు ఐరోపా వైజ్ఞానిక ప్రగతిలో అవరోధాలై కూర్చున్నాయి. ఎవరయినా వాటికి భిన్నమైన సిద్ధాంతాలను ప్రతిపాదించినట్లయితే వారిని అపవిత్రులుగా పరిగణించి కఠిన శిక్షలు విధించేవారు. అయితే ఇస్లాంలో ఇలాంటి అవాస్తకమయిన సిద్ధాంతాలుండేవి కావు. ఈ కారణంగానే స్పెయిన్‌లో – ఇస్లాం ఆధ్వర్యంలో శాస్త్రీయ పరిశోధనల కార్యక్రమం మొదలయినప్పుడు – అక్కడ వారికి మతం తరపున గాని, మత విద్వాంసుల తరపున గాని ఎలాంటి వ్యతిరేకత ఎదురుకాలేదు.

## గ్రీకు శాస్త్రాలు

ఐరోపాలో ఆధునిక ప్రగతి 14–16 శతాబ్దాల మధ్యకాలంలో మొదలయింది. దాన్ని సర్వసాధారణంగా సాంస్కృతిక పునరుజ్జీవనం (Remassance) గా వ్యవహరిస్తారు. 'రెనేసాన్స్' అంటే Rebirth లేదా Rerival అని అర్థం. అంటే మలిసారి జీవనం లేదా పునరాగమనం. యూరోపియన్లు తమ ఈ నవయుగానికి ప్రేరణ నిచ్చింది. గ్రీకు దేశం అని అంటుంటారు. ఐరోపాలోని ఆధునిక యుగం వాస్తవానికి గ్రీకు ప్రాచీన వైభవానికి నామాంతరం అని కూడా వారు సగర్వంగా చెప్పుకుంటారున.. కాని యదార్థానికి అది 'జీవనమే' గాని 'పునర్జీవనం' కాదు. అది ఐరోపా చరిత్రలో తొలిసారి ముందుకు వచ్చింది. అందుకే న్యాయశీలురైన పరిశోధకులు ఒప్పుకుంటారు – ఐరోపాలో సాంస్కృతిక పునరుజ్జీవన ప్రదాతలో అరబ్బులేనవి. బ్రిఫీల్స్ ఇలా అంటారు మన సైన్సుకు అరబ్బులు కేవలం విప్లవాత్మక సిద్ధాంతాలను మాత్రమే ప్రసాదించలేదు, సైన్సుకు అరబ్బు సంస్కృతి ఇచ్చినది అంతకంటే అధికమే. అది తన మనుగడ కోసం అరబ్బులనుంచి ఉపకారాన్ని అందుకుంది.

The debt of our science to that of the Arabs does not consist in starting discoveries of revolutionary theories. Science owes a great deal more to Arab culture, if owes its existence (Making of Humanity, 190)[42]

బ్రీఫాల్ట్ ఇంకా ఇలా అంటారు : అరబ్బులు లేకుండా ఆధునిక పారిశ్రామిక నాగరికత అసలు ఉద్భవించేదే కాదని అనటం ధృడమయిన అంచనా అవుతుంది.

It is highly probable that but for the Arabs, modern industrial civilization world never have arisem at all (P.202)[43].

ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా (1984) వ్యాస రచయిత ఏమని వ్రాశాడంటే ; గ్రంథాలయం ఇస్లాం సమాజంలో ఒక ముఖ్యాంశంగా ఉండేది. ఒక లక్ష కంటే ఎక్కువ గ్రంథాలుంటే సంస్థలు ఎన్నో ఆ సామాజిక వ్యవస్థలో ఉండేవి. ఐరోపాలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి కారణమైన ఆ సనాతన సాహిత్యం యొక్క పెద్ద భాగం ముస్లిం గ్రంథాలయాలలోని అరబీ పుస్తకానువాదాల ద్వారానే గ్రహించబడింది.

Most of the classical literature that spurred the European remissness was obtained from Transalations of Arabic Manus scripts in Muslim libraries (16/646)[45].

కొందరి దృష్టిలో అరబ్బుల పాత్ర స్వల్పంగా కనబడింది. అరబ్బులు మహా అయితే గ్రీకుల శాస్త్రాలను అనువాదాల ద్వారా ఐరోపాకు తరలించారని వారి వాదన. ప్రొఫెసర్ హిట్టి ఇలా అన్నారు : గ్రీకు సంస్కృతిక స్రవంతి స్పెయిన్ మరియు సిసిలీలలోనే అరబ్బుల ద్వారా ఐరోపాల వైపుకు మరలించటం జరిగింది. అక్కడ అది ఐరోపా సాంస్కృతిక పునరుజ్జీవనానికి దోహదకారి అయింది.

This stream (of Greek culutre) was redirected into Europe by the Arabs in Spain and Sicily, where if helped create the renaissance of Europe (P307)[45].

కాని ఈ అభిప్రాయం పూర్తిగా నిజం కాదు. ఎందుకంటే గ్రీకు తత్తవేత్తల నుండి అరబ్బులకు ఏది లభించినా అది సైద్ధాంతికమైనదే లభించింది. తప్ప క్రియాత్మకమైన (ప్రయోగాత్మకమయిన) విద్య ఏదీ లభించలేదు. వేరే మాటల్లో వారు గ్రీకుల నుండి తత్వం నేర్చుకున్నారే తప్ప సైన్సును గ్రహించలేదు. ఎందుకంటే గ్రీకుల దగ్గర సైన్సు లేకుండింది. సైన్సు అనండి లేక ప్రయోగాత్మక విద్యయినా అనండి, అది ముస్లిముల సృష్టి. చరిత్రలో వారీ స్థాయికి తొలిసారిగా ఎదిగారు. (ఐరోపాతో సహా) ఇతర జాతులకు ఆ విద్యను అందజేశారు.

బెర్ట్రండ్ రసెల్ సరిగ్గానే వ్రాశారు –

“సైన్సు అరబ్బుల కాలం వరకు రెండు కోణాలను కలిగి ఉండేది.

1. మనం వస్తువులును కనుగొనగలిగే వారుగా మనల్ని మలచటం

2. మనం వస్తువుల్ని చేయగల వారంగా తీర్చిదిద్దటం. ఆర్కిమెడిస్ వినా గ్రీకులు వీటిల్లో కేవలం మొదటి వస్తువుల పట్ల మాత్రమే శ్రద్ధ చూపేవారు. సైన్సు యొక్క క్రియాత్మక వాడకంలో తొలుత శ్రద్ధ కలిగింది మూఢాచారాలు మరియు జాలవిద్య ద్వారానే”.

Science, ever since the time of the Arabs, has pool two functions: 1. To enable us to know things, and 2. To enable us to do things. The Greeks with the exception of Archimedes, were only interested in the first of these .... Interest through superstition and magic.

(The impact of Science on Societ, P-29)[46]

బెర్ట్రండ్ రసెల్ ఇంకా ఇలా అన్నారు : ఏదయినా ఒక విషయాన్ని నమ్మేందుకు దాన్ని ప్రత్యక్షంగా దర్శించి, దాన్ని శోధించాలి గాని ఇతరుల్ని అనుసరిస్తూ ఇట్టే విశ్వసించరాదన్నది నేటి విద్యావంతుని ధోరణి. ఇది యదార్థం కూడా. అయితే ఇది పూర్తిగా ఓ నూతన దృక్పథం. 17వ శతాబ్దికి ముందు దాకా ఇది తన మనుగడను కలిగి ఉండింది.కాని అరిస్టాటిల్‌ని చూడండి, ఆడవాళ్ళ నోట్లో దంతాలు తక్కువగా ఉంటాయని చెప్పారు. చూడబోతే అతనికి ఇద్దరు భార్యలుండేవారు. తన అభిప్రాయాన్ని నిష్కర్షగా ప్రకటించే ముందు అతడు కనీసం తన భార్య నోరు తెరిచి చూచే శ్రమ కూడా తీసుకోలేదు. బెర్ట్రండ్ రసెల్ ఇలాంటి దృష్టాంతాలెన్నిటినో పేర్కొంటూ, అరిస్టాటిల్ ఎన్నో విషయాలను పరిశీలించకుండానే ప్రతిపాదించాడని, అతని తరువాతి కాలం వారు కూడా నిజనిజాలు నిర్ధారించుకోకుండానే ఆ విషయాలను ఉదహరించే వారని వ్రాశాడు. [47](పేజీ :17)

## బుద్ధికి బ్రేకు

వస్తువుల స్వభావాన్ని తెలుసుకునేందుకు గాను వాటిని గురించి లోతుగా అధ్యయనం చేయాలి, ప్రయోగాలు చేసి చూడాలి. ఇలా చేయటం సైన్సుకు ఎంతో అవసరం. అయితే గ్రీకుల్లో గాని, ఇతర ప్రాచీన జాతుల్లోగాని ఈ అలవాటు ఉండేది కాదు. దేవుడు గానీ ఇతరత్రా వస్తువుల్లో కూడా పవిత్రత ఉందని నమ్మిన కారణంగా జనసామాన్యం దృష్టిలో వస్తువులన్నీ పవిత్రమై పోయాయి. వస్తువుల్లో వారికి మహిమలు, చమత్కారాలు గోచరించేవి. పర్యవసనంగా అన్ని జాతుల్లోనూ చేతబడి (బాణామతి), మూఢాచారాలు, దైవేతర శక్తుల పవిత్రత సర్వ సామాన్యం అయిపోయాయి. ఈ మనస్తత్వం శాస్త్రీయ అన్వేషణలో అడ్డంకిగా మారింది. సంఘటనలు చేతబడి వంటి జాల విద్యల ద్వారా ఉనికిలోకి వస్తాయనో లేదా వస్తువుల్లో దేవీదేవతల 'శక్తులు' దాగి ఉన్నాయనో ప్రజలు గట్టిగా నమ్ముతున్నంతకాలం వారిలోకి సృజనాత్మకత శక్తి జాగృతమవదు. బెర్ట్రండ్ రసెల్ అభిప్రాయపడినట్లు – ఎంత సేపటికీ జాల విద్యలు, మూఢభావాల వంటివే వారిలో జనిస్తుంటాయి.

ప్రాచీన కాలపు అరబ్బులు సయితం ఈ రకమయిన మూఢనమ్మకాలకు లోనయి ఉండేవారు. ఈ మూఢభావాలు మూలంగా ఇతర జాతుల్లాగా – వీళ్ళల్లో కూడా మానసిక స్తబ్ధత (Mental block) ఆవరించింది. ఇస్లాం ద్వారా వీళ్ళలో భావవిప్లవం రాగానే వారిని పట్టిపీడిస్తున్న 'మానసిక స్తంభన' సమసిపోయింది. అంతకుముందు ప్రతి వస్తువునూ 'పవిత్రదృష్టి'తో చూచే అరబ్బులు ఇప్పుడు యదార్థ దృష్టితో చూడసాగారు. ఈ భావి విప్లవమే అరబ్బుల్లో ప్రప్రథమంగా శాస్త్రీయ దృక్పథాన్ని అలవరిచింది. అందులో వారు గననీయమైన ప్రగతిని సాధించి సభ్య ప్రపంచానికి విలువయిన కానుకను అందజేశారు. అదే నేడు సైన్సుగా వ్యవహరించ బడుతున్నది.

# ప్రకృతి

సైన్సు ప్రకృతిని ఉపయోగించుకునే విద్య. ఈ ప్రకృతి కోట్లాది సంవత్సరాలుగా మన ప్రపంచంలో ఉంది. మరి అటువంటప్పుడు ప్రకృతిని అదుపులోకి తీసుకోవటానికి, దాన్ని మానవ ఉపయోగంలోకి తీసుకురావటానికి ఇంత జాప్యం ఎందుకు జరిగింది? ఈ ప్రశ్నను లేవనెత్తినవాడు ఆర్నాల్డ్ ట్వాయిన్‌బీ. అతనే స్వయంగా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాడు. ఆయన ఏమన్నాడంటే; ప్రాచీన కాలంలో ప్రకృతి మనిషి కొరకు పూజనీయమైన వస్తువై ఉండేది. మనిషి ఒక వస్తువును పూజనీయంగా తలపోసిపుడు దాన్ని స్వప్రయోజనం కోసం వాడుకోవాలని గాని, దాని లోతు పాతుల్ని తెలుసుకోవాలనిగాని ఆలోచించడు.

ఆర్నాల్డ్ ట్వాయిన్ బీ చాలా సమంజసంగానే చెప్పాడు. ఆయన ఇంకా ఇలా వ్రాశాడు. ప్రాచీన మానవుని పాలిట ప్రకృతి సహజ వనరుల నిధి'గా మాత్రమే గాక అదొక దేవతగా, భూమాతగా ఉండేది. భూమిపై విస్తరిల్లి ఉన్న వృక్షజాలు, దాని పై సంచరించే జంతువులు, అందులో దాగి ఉన్న ఖనిజాలు – అన్నీ దైవిక గుణాలను సంతరించుకున్నవిగా ఉండేవి. ప్రకృతి దృశ్యాల విషయంలోనూ పరిస్థితి ఇంతే. చలమలు, నదులు, సముద్రాలు, పర్వతాలు, మెరుపు తీగలు, పిడుగు గర్జనలు అన్నీ అతని కోసం దేవీ దేవతలుగా ఉండేవి. ఇదే ప్రాచీన కాలంలో యావత్తూ మానవతకు సిసలయిన మతంగా ఉండేది;

For (the ancient man) nature was not just a treasure trove of "natural resources" but a Goddess, "Mother Earth" and the Vegetarian that sprang from the earth, the animals that roamed the earth's surface, and the minerals hiding in the earth's bowels, all partook of natures divinity. So did all natural Pheromone springs and rivers and the sea mountains ; earthquakes and lightending and thunder such was the original religion of all mankind.

Armold J. Toynbee, Reader's Digest, March 1974.[48]

ఏ ప్రకృతినయితే మానవుడు ఆరాధనీయ దృష్టితో చూస్తాడో దాన్ని పరిశోధనాత్మక దృష్టితో చూడలేదు. పైన పేర్కొనబడిన చారిత్రక సంఘటనని గురించి చెబుతూ; ట్వాయిన్‌బీ ప్రకృతి పూజతో కూడిన ఈ యుగానికి స్వస్తి చెప్పనది ఏకేశ్వరోపాసనా (Monotherism) విశ్వాసమేనని ఒప్పుకున్నాడు. ఏకేశ్వరోపాసనా సిద్ధాంతం ప్రకృతిని దేవుని స్థానం నుంచి దించి సామాన్య జీవుల స్థానంలో కూర్చోబెట్టింది. ప్రకృతి దృశ్యాలను పూజనీయమైన వస్తువులుగా గాక వాటిని పరిశోధనా వస్తువులుగా ఖరారు చేసింది అని కూడా ట్వాయిన్‌బీ అభిప్రాయపడ్డాడు.

ఈ తౌహీద్ (ఏకదైవారాధన) సందేశాన్ని వెనుకటి కాలాల్లో ప్రవక్తలందరూ అందజేశారు. అయితే వెనుకటి ప్రవక్తల కాలాల్లో ఏకేశ్వరోపాసనా ఉద్యమం కేవలం వ్యక్తిగత స్థాయికే పరిమితమై ఉండేది. అది ప్రజా విప్లవం స్థాయిని సంతరించుకోలేదు. ఇస్లాం ప్రవక్త (అ అసం) కృషి ఫలితంగానూ, ఆయన సహచరుల ప్రయత్నాల వల్లనూ ఏకేశ్వరోపాసనా విశ్వాసం ప్రజా విప్లవ దశకు చేరుకుంది. దాని మీదట – అనివార్య పరిణామంగా – ప్రకృతి పట్ల గల పవిత్రభావన అంతరించింది. ఇప్పుడు మనిషి ప్రకృతిని గురించి తెలుసుకోవాలని ఆరాటపడ్డాడు. దాని పై పరిశోధనలు చేయాలని నిశ్చయించుకున్నాడు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగింది. కడకు అది నేటి సైన్సు స్థాయికి చేరుకుంది.

ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా (1984) వ్యాసరచయిత భౌతిక శాస్త్రం చరిత్ర గురించి చెబుతూ ఏమంటాడంటే; గ్రీకు సైన్సు క్రీ.శ. రెండవ శతాబ్ది తరువాత రద్దు చేయబడింది. ఎందుకంటే రోమన్లుకు దాని యెడల ఎలాంటి శ్రద్ధాసక్తులు ఉండేవి కావు. సామాజిక ఒత్తిడి, రాజకీయ చర్యలు, చర్చీ అధిపతులు వైజ్ఞానిక వ్యతిరేకధోరణి వంటి కారణాల వల్ల గ్రీకు విద్వాంసులు స్వదేశం వదిలి ప్రాచ్య దేశాల వైపుకు వలసపోయారు. క్రీ.శ. 7వ శతాబ్దిలో ఇస్లాంకు ఉత్థాన స్థితి ప్రాప్తమైనప్పుడు ప్రపంచంలోని ఇలాంటి విద్వాంసులకు ఆదరణ, ప్రోత్సాహం లభించింది. అనేక గ్రీకు గ్రంథాలు అరబీలో తర్జుమా అయినాయి. అరబ్బులు ప్రాచీన గ్రీకు విద్యల్లో ఎన్నో చేర్పులు చేశారు. 12,13 శతాబ్దాల కాలంలో పశ్చిమ ఐరోపాకు గ్రీకు శాస్త్రాలపట్ల శ్రద్ధ కలిగింది. అప్పుడు యూరోపియన్లు (పండితులు) శాస్త్రీయ విద్యలనర్జించడానికి 'ముస్లిం స్పెయిన్' వైపుకు తరలి రాసాగారు. అరబీ గ్రంథాల లాటిన్ అనువాదాల ద్వారా పశ్చిమ యూరప్‌లో సైన్సు ఊపిరి పోసుకుంది. మధ్యయుగాలకు చెందిన ఈ పండితులు తమ కార్యరంగంలో ఉన్నతస్థితికి చేరుకుని 16, 17 శతాబ్దాల నాటికి సైన్సు విప్లవానికి రంగం సిద్ధం చేశారు.

Scientist of the middle Ages reached high levels of sophistication and prepared the ground for the Scientific revlution of the 16th and 17th centuries (14/385)[49].

ఐరోపాలో అరబీ విద్యలు ప్రవేశించినది శిలువ యుద్ధాల ద్వారా కాదని, అవి వాస్తవానికి సెయిన్, సిసిలీ మరియు ఇటీల గుండా ప్రవేశించాయని మూన్యూలీబాన్ తన గ్రంథమైన "అరబ్బు సంస్కృతి"లో నొక్కిచెప్పాడు. అతను ఇంకా ఇలా వ్రాశారు : క్రీ.శ. 1130లో రెమాండ్ (Remond) ఆధ్వర్యంలో అనువాదకుల సంస్థ ఒకటి నెలకొల్పబడింది. ఆ సంస్థ వివిధ విద్యలకు సంబంధించిన ప్రముఖ అరబీ గ్రంథాల అనువాదం లాటిన్ భాషలో చేసింది. ఈ అనువాదాల ద్వారా ఐరోపా కంటికి ఓ కొత్త ప్రపంచం కానవచ్చింది. 14వ శతాబ్దం దాకా ఈ అనువాద పరంపర కొనసాగుతుండింది. రాజీ, ఇబ్నెసీనా, విబ్నెరుష్ద్ వంటి రచయితల గ్రంథాలే గాక జాలేనూస్, బఖరాత్, అరిస్టాటిల్, అఖలీడ్స్, బెత్‌విమూస్ వంటి మేదావుల గ్రంథాలు కూడా అరబీ నుండి లాటిన్ భాషలో అనువదించబడ్డాయి. డా.గెల్‌కర్క్ తన చరిత్రలో మూడు వంతులకు పై చిలుకు అరబీ గ్రంథాల లాటిన్ అనువాదాల పేర్లు ప్రస్తావించాడు. (అరబ్బు సంస్కృతి).

ఇతర పాశ్చత్య మేధావులు మరింత ముందుకు పోయి ఈ చారిత్రక యదార్థాన్ని అంగీకరించారు. ఉదాహరణకు రాబర్ట్ బ్రీఫాల్ట్ ఏమంటాడంటే, గ్రీకులు సిస్టమ్‌ని సృష్టించారు, సూత్రాలను నిర్ధారించారు. అయితే వివరణలోకి పోయి, విషయాన్ని అనుభవపూర్వకంగా దర్శించి ఒక నిర్ణయానికి రావటం అనేది గ్రీకులకు ఆగమ్య గోచరంగానే ఉండిపోయింది. ఏ వస్తువునయితే మనం సైన్సు అంటున్నామో అది కొంగ్రొత్త పరిశోధనలు మరియు అనుభవాలు, ఫలితంగానే వుడుతుంది. కాగా, ఈ వస్తువు అరబ్బుల ద్వారానే ఐరోపాకు లభించింది. ఆధునిక సైన్సు ఇస్లామీయ సంస్కృతి యొక్క అతి పెద్ద కానుక.

ఈ రకమయిన వివరాలను అందజేస్తూ బ్రీఫాల్ట్ ఏమంటాడంటే, అరబ్బులు మనకు కేవలం విప్లవాత్మక భావననలు మాత్రమే ఇవ్వలేదు. సైన్సు కొరకు అరబ్బు సంస్కృతి అందజేసిన కానుక అంతకంటే గొప్పది. అది లేకపోయినట్లయితే ఆధునిక సైన్సుకు అస్థిత్వమే ఉండేది కాదు.

The debt of our science to that of the Arabs does not consist in starting discoveries of revolutionary theories; Science owes a great deal more to Arab culture, it owes its existence Briffault, (Making of Humanity P.190).

విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించినే ప్రసిద్ధ చరిత్రకారుడు జార్జ్ సార్టన్ ఇలా అంటాడు. మధ్య యుగాలలో ప్రాప్తమయిన గొప్ప విషయాలలో అతిముఖ్యమైనది ప్రయోగాత్మక స్పిరిట్‌ను సృజించటం. 12వ శతాబ్ది దాకా కొనసాగిన ఈ స్పిరిట్‌ను సృష్టించిన వారు వాస్తవానికి ముస్లిములే.

## ఇస్లాం ఇచ్చిన కానుక

ఈ విషయంలో ఇస్లాం రెండు ముఖ్యమయిన పనులను నిర్వహించింది. వాటిలో ఒకటి : మానసిక స్తబద్దత (Mental Block)ను తొలగించటం ఇది ప్రగతి పథంలో పయనించకుండా మానవతను ఆపి ఉంచింది. రెండు ఆధునిక ప్రగతి శీలక యుగానికి క్రియాత్మకంగా నాంది పలకటం.

మానసిక స్తబ్ధతను తొలగించటం అంటే భావం – వస్తువులను 'పవిత్రత' స్థానం నుంచి దించటం. ఇది నిస్సందేహంగా అత్యంత కష్టసాధ్యమైన కార్యం. ఈ కార్యం ప్రవక్త హయాములోనూ, ధర్మచక్రవర్తులైన ఖలీఫాల కాలంఓలనూ పూర్తి స్థాయిలో నిర్వర్తించటం జరిగింది.

ఇక రెండవదయిన క్రియాత్మక కృషి మొదటి యుగంలోనే రపారంభమయినప్పటికీ – క్రమ బద్ధమైన కృషి మాత్రం అబ్బాసీ పరిపాలనా కాలంలో "బైతుల్ మీక్‌మత్" (క్రీ.శ 832) స్థాపనతో మొదలయిందని చెప్పవచ్చు. ఆ పైన అరబ్బులు స్పెయిన్, సిసిలీలను ఏలినకాలంలో మరింత పటిష్టవంతంగా ఈ కృషి జరిగింది. ఎట్టకేలకు అది ఐరోపాలో అందుగుపెట్టి ఆధునిక పారిశ్రామిక విప్లవానికి దోహదకారి అయింది.

నేటి ప్రగతులన్నీ పారిశ్రామిక విప్లవంతో సంబంధం కలిగి ఉన్నాయన్న విషయాన్ని సాధారణంగా అంగీకరిస్తారు. భూమిలోని క్లిప్తమై ఉన్న శక్తుల (వనరుల) వినియోగానికి మారుపేరే పారిశ్రామిక విప్లవం. మానవుడు బొగ్గును ఇందనంగా మార్చాడు. అతను ప్రవహించే నీటి నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేశాడు. భూగర్భ వనరులను – ఖనిజాలను – వెలికితీసి వాటిని యంత్రాల రూపంలో మలిచాడు. ఈ విధంగా పారిశ్రామిక విప్లవం ఉనికిలోనికి వచ్చింది.

చూడబోతే ఈ వస్తువులన్నీ లక్షలాది సంవత్సరాల నుంచి భూభాగంపై ఉండనే ఉన్నాయి. మరి ఇస్లాంకు పూర్వమున్న మానవుడు ఆయా వస్తువులను సద్వినియోగం చేసుకుని ప్రగతి శీలక సంస్కృతిని మలచుకోవటంలో ఎందుకు వెనుకంజ వేశాడు? అన్న ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమవుతుంది. దానికి ఒకే ఒక్క సమాధానంఉంది. అదేమిటంటే బహుదైవోపాసన (షిర్క్) ఈ ప్రక్రియలో ప్రతి బంధకంగా ఉండేది.

షిర్క్ అంటే ఏమిటి? కనబడే వాటి నల్లా పూజించటం యొక్క మరో పేరే షిర్క్. వేరే మాటల్లో – ప్రకృతి వస్తువులను పవిత్రమైనవిగా నమ్మే మనస్తత్వమే షిర్క్. మహాప్రవక్త మహమ్మద్ (స అసం)కు పూర్వం మనకు తెలిసిన చరిత్ర అంతటిలోనూ, మానవుడు ప్రకృతి వస్తువులనో, దృశ్యాలను పూజనీయంగా తలపోసి వాటి భక్తుడై ఉండేవాడు. గ్రీకు, ఈజిప్టు, రోము, ఇరాన్ సంస్కృతులు – ఇంకా ప్రాచీన యుగం ఇతర సంస్కృతులన్నీ బహు దైవోపాసనా సంస్కృతులగానే విలసిల్లేవి. ప్రపంచంలోని ప్రతి ప్రస్ఫుటమయిన సంఘటనా – అది భూమి, నదీనదాలు, సముద్రాలు గానివ్వండి, సూర్యచంద్ర నక్షత్రాదులు గానివ్వండి – సర్వమూ మానవుని కొరకు పూజనీయమైన అంశాలుగా మారి ఉండేవి. ఇస్లాం ఈ వస్తువులను పూజా స్థానాల నుండి తొలగించిన తరువాతనే సైన్సు విప్లవమనబడే నూతన పంథాకు అంకురార్పణ జరిగింది.

# మూడవ అధ్యాయం

# సౌరవ్యవస్థ

విద్యాభివృద్ధికోసం స్వేచ్ఛగా పరిశోధనలు జరిపే వాతావరణం నెలకొని ఉండటం ఎంతో అవసరం. ప్రాచీన కాలంలో అనేకరకాల స్వయంకల్పిత నమ్మకాల మూలంగా స్వేచ్ఛగా పరిశోధనలు సాగించే వాతావరణం మిగిలి ఉండలేదు. ప్రాచీన కాలంల కొందరు వ్యక్తులు జన్మించేవారు. వారు తమ అసాధారణమైన ప్రజాపాటవాలతో ఒక సత్యాగ్నికను కనుగునేవారు. కాని వారు ఆ విషయాన్ని ప్రజల ముందుకు తీసుకు వచ్చే సరికి పరాభవమే మిగిలేది. వారి ఆవిష్కరణలు తమ మూఢ విశ్వాసాలకు అనుగుణంగా లేనందు వల్ల ప్రజలు వారికి శత్రువులైపోయేవారు. ఫలితంగా ఆ పండితుల ఆలోచనలు ముందుకు సాగలేకపోయేవి. ఇలా ఎన్నో సార్లు జరిగేది.

గ్రీకు తత్తవేత్త సోక్రటీస్ (Socrates)కు బలవంతంగా విషం ఇచ్చి చంపటం జరిగింది. ఆయన చేసిన నేరం ఏమిటయ్యా అంటే – ఏథెన్స్ నగర వాసులు పూజించే దేవతలను అతను నిర్లక్ష్యం చేస్తున్నాడని మతంలో కొత్త పుంతలు త్రొక్కుతున్నాడని, గ్రీకు నవయువకుల మనుసులను పాడుచేస్తున్నాడని ఆరోపించారు. సోక్రటీస్‌ను హతమార్చిన ఈ సంఘటన క్రీ.పూ. 399లో జరిగింది.

గెలీలియో భూభ్రమణ సిద్ధాంతాన్ని సమర్థించినందుకు రోము చర్చీ వ్యవస్థ అతనికి బద్ధ శత్రువు అయిపోయింది. ధర్మాసనంలో అతన్ని దోసిగా నిలబెట్టటం జరిగింది. మరణ శిక్ష కంటే తక్కువ శిక్ష ఏదీ తనకు విధించబడదన్న సంగతిని పసిగట్టి అతను భూగోళ సిద్ధాంతం జోలికి పోనని లెంపలేసుకున్నాడు. రోము చర్చీ న్యాయస్థానం ఎదుట నిలబడి అతను తన తప్పును ఈ విధంగా ఒప్పుకున్నాడు.

“70 ఏండ్ల గెలీలియోనైన నేను, మీ అందరి ఎదుట మోకాళ్ళు నేలకానించి, పరిశుద్ధ బైబిల్ సాక్షిగా దాని పై నా రెండు చేతులే ఉంచి నా తప్పును ఒప్పుకుంటున్నాను. భూమి తిరుగుతుందన్న నా వాదనను ఉపసంహరించుకుంటున్నాను. ఈ వాదనను తిరస్కరిస్తున్నాను. ఇంకా ఈ సిద్ధాంతాన్ని ద్వేషభావంతో చూస్తున్నాను”.

ఈ ఒక్క సంఘటనే కాదు, ఆ కాలంలో క్రైస్తవ పండితులు తమకు వ్యతిరేకులైన వారందరి మెడలు ఈ విధంగా వంచేవారు. సనాతన సత్యాల అన్వేషణ, ప్రకృతి రహస్యాల ఛేధనకు మారుపేరే సైన్స్. కాగా ఈ పని జరగకుండా వారు (క్రైస్తవ విద్వాంసులు) కొన్ని శతాబ్దాల పాటు అడ్డు తగిలారు. ఇలాంటి పరిశోధనలను చీకటి విద్య అనీ, చేతబడి అనీ, పైశాచిక విద్య అని చెప్పేవారు. అలాంటి పరిస్థితుల్లో పరిశోధనలయినా, అన్వేషణలయినా ముందుకు సాగటం అసాధ్యమే మరి. మధ్య యుగాలలో ఈ పని మొదటిసారిగా – ముస్లిముల ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. ఎందుకంటే గెలీలియో వంటి వారి మార్గంలో అవరోధకంగా నిలిచిన వారి మనసులను ఖుర్ఆన్ మార్చివేసింది.

సౌర వ్యవస్థ (Solar System)కు సంబంధించిన ఒక మచ్చుతునక ఇది. ఈ విషయంలో సరైన దృక్పథానికి ప్రోత్సాహం, ఆదరణ లభించింది. ఇస్లామీయ విప్లవం వచ్చిన తరువాతనే ఆ కృషి నానాటికీ క్రమ వికాసమొందుతూ నూతన పరిశోధనల వరకూ చేరుకోగలిగింది.

ప్రాచీన గ్రీకురాజ్యంలో ఒక ఖగోళ శాస్త్రజ్ఞుడు జన్మించాడు. అతన్ని అరిస్టార్కస్ (Aristarchns of Samos) గా వ్యవహరిస్తారు. ఆయన క్రీ.పూ. 270లో మరణించాడు. అతను సౌర కుటుంబాన్ని గురించి క్షుణ్ణంగా అధ్యనం చేశాడు. బహుశా తొలిసారిగా అతను హెలియోసెంట్రిక్ (Heliocentric) సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అంటే సూర్యుడు కేంద్రం వంటిదని, భూమి దాని చుట్టూ తిరుగుతుందని నిర్ధారణకు వచ్చాడు.అయితే అతని సిద్ధాంతం జన సామాన్యానికి ఆమోదయోగ్యం కాలేకపోయింది.

ఆ తరువాత టాలెమీ (Tolemy) పుట్టాడు. ఆయన క్రీ.శ. 2వ శతాబ్దికి చెందినవారు. టాలెమీ దీనికి భిన్నంగా భూకేంద్ర (Geocentic) సిద్ధాంతాన్ని సమర్పించాడు. అంటే భూమి కేంద్రం వంటిదని, సూర్యుడు దానిచుట్టూ తిరుగుచున్నాడని దీని సారాంశం.

ఈ సిద్ధాంతం జనాదరణ పొందింది. ఎందుకంటే ఇది క్రైస్తవ మహాశయులకు తమ మత విశ్వాసానికి అనుగుణంగా కనిపించింది. క్రీ.శ. 325లో ఇది కడసారిగా నికాయియా (Nicaea) కౌన్సిల్‌లో ధృవీకరణ పొందింది. (280–337) క్రైస్తవ మతాన్ని పుచ్చుకున్న తరువాత తాము ప్రాంతమంతటా క్రైస్తవం వ్యాపించింది. ఇంకా దానికి బ్రహ్మాండమయిన అధికారం లభించింది. దాంతో క్రైస్తవులు టాలెమీ సిద్ధాంతాన్ని ప్రత్యేక శ్రద్ధాసక్తులతో పోషించారు. అరిస్టార్కస్ సిద్ధాంతాన్ని నిర్దాక్షిణ్యంగా చీకటిలోకి నెట్టేశారు.

ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా (1984) మాటల్లో చెప్పాలంటే, ఆ తరువాత విశ్వమండల పటంలో ఇంకా ఆలోచించటానికి, యోచించటానికి అవకాశం లేకుండా పోయింది. 17వ శతాబ్ది చరమదశవరకూ ప్రతిచోటా దాదాపు ఇదే సిద్ధాంతం చదివించబడేది.

There was no further scope for cosmology in the model, which continued to be taught and used almost every where until the 17th centruy (18/1013)[50]

అయితే ముస్లింలు పవిత్రేతరమయిన దాన్ని పవిత్రంగా భావించే పొరబాటుకు లోనై ఉండలేదు. వారీ విషయంలో విశాల హృదయంతో – ఫక్తు శాస్త్రీయ పంథాలో – యోచన చేశారు. సూర్యుని చుట్టూ భూమి తిరుగుతుందన్న సిద్ధాంతమే చాలా వరకు బుద్ధికందే విషయమని తెలుసుకున్నారు – అందుకే వారు ఈ సిద్ధాంతాన్నే అనుసరించారు.

ఎడ్‌వర్డ్ మెక్‌నాల్ బరన్స్ (Edward me nall burns) ఈ అంశం పై తన అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ ఇలా వ్రాశాడు. సూర్యుడు మన సౌర వ్యవస్థ (Solar System) కు మధ్యలో నున్న సిద్ధాంతం నేను ఒక తిరుగులేని వాస్తవం అయిపోయింది. ఈ సిద్ధాంతాన్ని మొదట్లో అరిస్టార్కస్ క్రీ.పూ. 230–310 ప్రతిపాదించాడు. కాని సుమారు నాలుగు వందల సంవత్సరాల తరువాత అరిస్టార్కస్ సిద్ధాంతం అణగారిపోయింది. టాలెమీ ప్రతిపాదించిన సిద్ధాంతం (Geocetric) కిదే పై చేయి అయింది. అక్కడి నుంచి 12 వందల ఏండ్ల కంటే ఎక్కువకాలమే టాలెమీ సిద్ధాంతం ప్రపంచ మానవాళి మనసులపై అలుముకుని ఉండింది. క్రీ.శ.1496 కూపర్‌నికస్ వచ్చి భూమి మన నిఖిల మరియు ఖగోళ శాస్త్ర అధ్యయనం తరువాత కూపర్‌నికస్, గ్రహాలు సూర్యునిచుట్టూ తిరుగుతున్నాయన్న నిర్ణయానికి రాగలిగారు. చర్చ్ వ్యవస్థ వ్యతిరేకతకు భయపడి అతడుతన పరిశోధనలను క్రీ.శ. 1543 దాకా ప్రచురించకుండా ఆగి ఉన్నాడు.

స్పానిష్ ముస్లింలు సైన్సుకు ఇచ్చినంత ప్రాముఖ్యాన్ని మరో అంశానికి ఇవ్వలేదు. యదార్థానికి ఈ రంగంలో వారు సాధించిన విజయాలు అత్యున్నతమైనవి అప్పటి దాకా ప్రపంచం అటువంటి విజయాలను కనీవినీ ఎరుగదు. స్పానిష్ ముస్లింలు ఖగోళశాస్త్రం, గణితశాస్త్రం, భౌతిక రసాయానికి శాస్త్రాలలో ఉన్నత శ్రేణి పాండిత్యాన్ని ఆర్జించారు. అరిస్టాటిల్ పట్ల వారికి గౌరవమున్నప్పటికీ భూమి విశ్వమండలానికి కేంద్ర స్థానం వంటిదన్న సిద్ధాంతాన్ని విమర్శించటానికి వారు సంకోచించలేదు. భూమి తన కక్ష్యలో తిరుగుతూ సూర్యుని చుట్టూ భ్రమించే అవకాశాలున్నాయని వారు ఒప్పుకున్నారు.

Despite their reverence for Aristote they did not hesitats to critiaze his motion of a universe of cencetine sphers with the earth at the centre, and they admitted the posibility that the earth rotates on its axis and revolves around the sun (p.264)[51].

Edward Mc nall Burns, Western Civilization, W.w. Norton & Company Inc. New York, 1955, p.36

సౌర కుటుంబం గురించి ముస్లింలు సరైన దృక్పథాన్ని అలపరచుకోవాటినికి గల కారణం ఏమిటంటే, ఇస్లాం ఆలోచనా పరమయిన ఆంక్షలను ఎత్తివేయటం ద్వారా ప్రగతి పథంలోని అవరోధాలను నిర్మూలించి వేసింది. కృత్రిమమయిన కట్టుబాట్లు అంతరించే సరికల్లా మానవ ఆలోచనా తరంగాలు శీఘ్రగతిన ప్రగతిపథం వైపుకు పయనించాయి. అలా పయనిస్తూ అవి ఎక్కడి వరకు చేరుకున్నాయో మనం 20వ శతాబ్దంలో చూస్తూనే ఉన్నాము.

## వైద్య శాస్త్రం

మానవులు అన్ని కాలాల్లోనూ వ్యాధిగ్రస్తులవుతూ వచ్చారు. ఈ కారణంగా వైద్యవృత్తి కూడా అన్ని కాలాల్లోనూ – ఏదో ఒక విధంగా ఉంటూ వచ్చింది. అయితే ఇస్లాం ఆవిర్భావం తరువాత వైద్య వృత్తికి లభించిన ఆదరణ, ఉన్నతి ప్రాచీన కాలంలో ఎన్నడూ లభించలేదు.

వైద్య వృత్తి చెప్పుకోదగ్గ స్థాయిలో ప్రాచీన గ్రీకు రాజ్యంలో ప్రారంభమయిందని చెబుతారు. ప్రాచీన గ్రీకు దేశంలో ఇద్దరు గొప్ప వైద్యులు జన్మించారు. వారిలో ఒకరు బఖరాత్, రెండవారు జాలీనూస్, బఖరాత్ (Hippocrates) క్రీ.పూ. 5,6 శతాబ్దాలకు చెందినవాడు. అయితే అతని జీవిత చరిత్ర గురించి చాలా కొద్దిగానే తెలుసు. బఖరాత్ బహుశా క్రీ.పూ. 460లో పుట్టి 377 మరణించి ఉండవచ్చునని కొంతమంది చరిత్రకారులు నిర్ధారించారు. మరి కొంత మందికయితే అతని చారిత్రక అస్థిత్వం (Historicalfigure) పైనే అనుమానం ఉంది. తత్వ శాస్త్రం, వైద్య శాస్త్రానికి సంబంధించి అతని పేరు మీదున్న విశ్వవిఖ్యాత గ్రంథాలపై కూడా కొందరికి సంశయం ఏర్పడింది. ఎవరో వ్రాసి వాటిని బఖరాత్‌కు ఆపాదించారని కొంతమంది అనుమానం (EB-8/942-43)[52].

జాలీనూస్ (Galen) ప్రాచీన యుగంలోని రెండవ అతి పెద్ద తాత్వికుడుగా, వైద్య శాస్త్రవేత్తగా పేరెన్నికగన్నారు. ఇతను హేతువైద్యానికి (Rational Medicine) పునాది వేశాడని అనుకుంటారు. జాలీనూస్ బహుశా క్రీ.శ. 129లో పుట్టాడు, బహుశా క్రీ.శ. 199లో మరణించి ఉంటాడు. రోము సామ్రాజ్యంలో జాలీనూస్ తీవ్రమయిన వ్యతిరేక పవనాలను ఎదుర్కొనవలసి వచ్చింది. అతని రచనలెన్నో కాలగర్భంలో కలిసిపోయాయి. మిగిలి ఉన్నవి కూడా వృధా అయిపోయాయి. క్రీ.శ. 9వ శతాబ్దంలో అరబ్బులు అతని లేఖలను శ్రద్ధతో సేకరించి అరబీలో అనువదించారు. ఆ తరువాత ఈ అనువాదాలు 11వ శతాబ్దిలో ఐరోపాకు అందాయి. దరిమిలా లాటిన్ భాషలోకి అనువాదమయ్యాయి.

ఎన్‌సైకోకోప్లీడియా బ్రిటానికా (1984) జాలీనూస్ గురించిన వ్యాసం చివరిలో ఏమని చెప్పిందంటే; జాలీనూస్ తుది సంవత్సరాల గురించి చాలా కొద్దిగానే తెలిసింది.

Little its known of Galenis Final year 7/850 [53]

ప్రాచీన గ్రీకు రాజ్యంలో కొందరు గొప్ప వైద్య శాస్త్ర వేత్తలు జన్మించారన్నది సంఘటన రీత్యా నిజమే. అయితే బఖరాత్, జాలీనూస్ వంటి మహానీయుల గమ్యం ద్వారా తేటతెల్లమయ్యేదేమిటంటే వారు ప్రజల ఆదరాభిమానాలకు నోచుకోలేకపోయారు. మాటల్లో – అటువంటి పరిస్థితులే నెలకొనలేదు. నిజం ఏమిటంటే ప్రాచీన గ్రీకులో వైద్య శాస్త్రం వికసించేందుకు వాతావరణం అనుకూలంగా లేదు. రకరకాల మూఢ విశ్వాసాలు ఈ రకమయిన స్పష్టమయిన ఆవిష్కరణల మార్గంలో అడ్డుగోడలై ఉండేవి. ఉదాహరణకు : వ్యాధులకు మానవాతీత – క్షుద్ర – శక్తులతో సంబంధాన్ని అంటగట్టడం. వృక్షాలలో అనేకం పవిత్రమైనవని తలపోయటం, వ్యాధి నివారణకు ఉద్దేశ్యించిన వస్తువులను, ఆకులములను పావనమైనవిని నమ్మటం వగైరా.

గ్రీకు దేశంలో వైద్యం  క్రీస్తు పుట్టకకు దాదాపు రెండువందల సంవత్సరాలకు పూర్వం మొదలై సుమారు రెండు వందల సంవత్సరాల తరువాత దాకా విలసిల్లింది. అంటే దాదాపు నాలుగైదు వందల సంవత్సరాల దాకా గ్రీకు వైద్యం ఉత్థానస్థితిలో ఉండింది. ఆ తరువాత అది ఖుద్దుగా గ్రీకు రాజ్యంలోనే ముందుకు సాగలేకపోయింది. గ్రీకు ఐరోపాలోని ఒక దేశం. అయినా గ్రీకు వైద్యం పరపరం స్వయంగా ఐరోపా ఖండంలోనే విస్తరించలేదు. దీన్ని బట్టి రూఢీ అయ్యేదేమిటంటే ప్రాచీన గ్రీకు పరిస్థితులు వైద్యాభివృద్ధికి అనుకూలంగా ఉండలేదు.

కొంతమంది వ్యక్తుల కృషి ఫలితంగా ఉద్భవించిన గ్రీకు వైద్య విధానం – తన ఆవిర్భావం తరువాత కూడా దాదాపు వెయ్యి సంవత్సరాలపాటు అనామక గ్రంథాలలో బందీ అయి ఉండి పోయింది. అబ్బాసీ యుగంలో ఆ పుస్తకానువాదాలు జరిగే దాకా వాటి వంక కన్నెత్తి చూసేవారే లేకపోయారు.  అరబ్బులు ఆయా గ్రంథాలలో మరిన్ని చేర్పులు చేసి సరికొత్త తరహాలో వాటిని క్రోడీకరించారు. ఆ పైనే ఆ గ్రంథాలు యూరప్‌లో అడుగుపెట్టి ఆధునిక వైద్య శాస్త్రానికి ఊపిరిపోయడానికి దోహదకారి కాగలిగాయి.

దీనికి కారణమేమంటే ఇస్లామీల విప్లవానికి ముందు ప్రపంచంలో బహుదైవరాధన, మూఢ భావనలు బలవత్తరంగా ఉండేది. ఆ కాలంలో ఏ వ్యక్తయినా శాస్త్రీయపరంగా గాని, వైద్య పరంగా గాని ఏదైనా నూతన ఆవిష్కరణ చేసినట్లయితే జనసామాన్యం నుండి ఆదరణ లభించకపోవటం అటుంచి ఛీత్కారాలు ఎదురయ్యేవి. అంచేత ఈ రకమయిన నిర్మాణాత్మక కృషి వ్యక్తిగత స్థాయిలో అక్కడక్కడా జరిగినా అది వికసించకముందే వాడిపోయేది. ఆ కాలంలో ప్రజలు వ్యాధులయినా, చికిత్సలయినా దేవత ఆగ్రహాను గ్రహాలపై  ఆధారపడి ఉన్నాయని గట్టిగా నమ్మేవారు. అటువంటి పరిస్థితుల్లో శాస్త్రీయమైన వైద్య విధానం ప్రజలకు ఎంత మాత్రం గిట్టేది కాదు. ఇస్లాం రూపంలో – ప్రపంచంలో – ఏకేశ్వరోపాసనా విప్లవం వచ్చిన తరువాతే వైద్యాభివృద్ధికి తలుపులు తెరుచుకున్నాయి. ఆ అభివృద్ధే మూడు పువ్వులు ఆరుకాయలుగా జరిగి మోడరన్ మెడికల్ సైన్సు స్థాయికి చేరుకుంది.

ఇస్లాం ప్రవక్త – సల్లల్లాహు వసల్లం – గారి ప్రబోధనం ఒకటి క్రింది విధంగా నకలు చేయబడింది.

అంటే, అల్లాహ్ ఏ వ్యాధిని అవతరింపజేసినా దాంతోపాటు  దాని మందును కూడా అవతరింపచేశాడు. అయితే కొంతమంది తెలుసుకున్నారు. మరి కొంత మంది తెలుసుకోలేదు. అయితే మరణానికి మందేదీ లేదు.

ఇస్లాం ప్రవక్త నోట వెలువడిన ఈ పలుకులు ఒక విప్లవసారధి నోట వెలువడిన మాట అన్నమాట. అందుకే ఆయన (స ఆసం) వైద్య పరమయిన ఈ వాస్తవాన్ని ప్రకటించారు. కాగా; మరోవైపు చరిత్ర క్రియాత్మకంగా దాని మూసలో ఇమడసాగింది.

# ఒక ఉదాహరణ

మశూచి (Small Pox) ప్రపంచంలోఒక ప్రమాదకరమయిన వ్యాధిగా భావించబడేది. ఆ వ్యాధి లక్షణాలేమిటంటే మొదట జ్వరం వస్తుంది. రెండు రోజుల తరువాత శరీరం పై పొక్కులు వస్తాయి. ఇదొక అంటురోగం చాలా తీవ్రమైనది. ఒకవేళ మనిషి ఆ వ్యాధి నుంచి బ్రతికి బయట పడినప్పటికీ శరీరం పైన మచ్చలు మాత్రం పోవు.

ప్రస్తుత చారిత్రక ఆధారాల ప్రకారం ఈ రోగం చైనాలో క్రీ.పూ. 1122లో నమోదయింది. భారతదేశంలోకి ప్రాచీన సంస్కృత గ్రంథాలలోనూ దీని ప్రస్తావన ఉంది. గతంలో ఈ వ్యాధి వివిధ దేశాలలో ప్రాణాంతకమయిన రోగంగా ప్రబలేది. అది లెక్కలేనంతమందిని పొట్టన బెట్టుకుంది. క్రీ.పూ. 1156లో మరణించిన ఈజిప్టు ఫిర్‌ఔన్ (Ramses-V) యొక్క మమ్మీగా మార్చబడిన శరీరం (భౌతికకాయం) లభ్యమయింది. చూస్తే అతని ముఖం పై స్ఫోటకపు (మశూచి మచ్చలు కనిపించాయి. (EB - IX/2800) చెప్పవచ్చిందేమంటే వేలకు వేల సంతవ్సరాల దాకా మశూచి వ్యాధికై పరిశోధనలు జరగలేదు[54].

అదొక వ్యాధి అని ఇప్పుడు మనం తెలుసుకున్నాము. అది వైరస్ ఇన్‌ఫెక్షన్ (Virus Infection) మూలంగా జనిస్తుంది. దానికి కావలసిన జాగ్రత్తల్ని ముందుగానే తీసుకున్నట్లయితే ఆ వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చునన్న విషయాన్ని నేటి మానవుడు కనుగొన్నాడు.

అయితే ఈ యదార్థం కనుగొనబడిందెప్పుడు? ఇస్లాం ఆవిర్భవించిన తరువాత ప్రప్రథమంగా 9వ శతాబ్ది చివర్లో ఈ రహస్యం చేధించబడింది. విశ్వవిఖ్యాత అరబ్బు వైద్యుడు అల్ – రాజి (క్రీ.శ. 865–925) చరిత్రలో తొలిసారిగా మశూచివ్యాధికి చికిత్సను అన్వేషించాడు. ఆయన (ఈరాన్)లో పుట్టాడు మశూచి మహమ్మారి పై ఆయన తొలి వైద్య గ్రంథం రాశాడు. దాని పేరు “అల్ జుద్రి వల్ హుబ” ఈ గ్రంథం క్రీ.శ. 1565లో ఐరోపా ప్రాచీన భాష అయిన లాటిన్ అనువదించబడింది. ఆ పైన అది గ్రీకు భాషలోనూ, వేరితర భాషల్లోనూ తర్జుమా అయి ఐరోపా అంతటా విస్తరించింది. దాని ఆంగ్లానువాదం 1848లో లండన్‌నుంచి వెలువడింది. దాని పేరు –

A treetise on the small pox and measlas.

అల్ – రాజీ వెరచితమయిన ఈ గ్రంథం యావత్తు చరిత్రలో మశూచిపై వెలువడిన తొట్టతొలి గ్రంథమని, అంతకుమునుపు ఏ ఒక్కరూ మశూచి పై పరిశోధన చేసి ఉండలేదని పరిశోధకులు అంగీకరించారు.

ఆల్ – రాజీ గ్రంథాన్ని ఎడ్వర్ట్ జెన్నర్ (Edward Jener) చదివాడు. మశూచి వ్యాధి పై పరిశోధన సాగించాలన్న ఉత్సాహం అతనిలో జనించింది. క్రీ.శ. 1796 నాటికల్లా టీకా (Vacination) పద్ధతిని కనుగొన్నాడు. ఆ టీకా ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. ఆనాటి నుంచీ మానవుడు మశూచి వ్యాధిపైన అరికట్టే ఉ పాయాలు మొదలెట్టారు. కడకు 1977లో ఐక్యరాజ్య సమితి తరపున ప్రకటన గావించబడింది – మశూచి వ్యాధి పూర్తిగా నిర్మూలించబడిందని.

మశూచి వ్యాధిని వైద్యాంశంగా చేసుకుని నివారణోపాయాలు ఆలోచించడానికి కొన్ని వేల సంవత్సరాల తాత్సారం ఎందుకు జరిగింది. దానికి ఒకే ఒక్క కారణముంది. అదే మతం పరిభాషలో షిర్క్ (బహుదైవో పాసన) అనబడుతుంది. అంటే పవిత్రేతరమయిన దాన్ని పవిత్రంగా తలపోయటం, దైవేతరుల్లో దైవత్వపు లక్షణాలను కల్పించటం డా.డేవిడ్ వర్నర్ (Warner) మాటల్లో చెప్పాలంటే ;

It must places in India, People believe that there diseases are caused because the goddess is angry with their family or then community. The Goddess expenes her anger through the diseases. The people believe that the any hope of cure for these diseases is by givign her offerings in order to please her. They do not feed the sick child or care for him because they fear this will among the God - dess more. So the sick child becomes very weak and either dies or takes a long time to get cured. There diseases are caused by Virus infection. It is essential that the child be given plety of food to keep up his strength so that he can fight the infeciton (9).

మశూచి, పొంగు వంటి వ్యాధులు దేవదేవతలు (అమ్మవారి!) ఆగ్రహం వల్ల జనిస్తాయని ప్రాచీన కాలంలో ప్రజలు విశ్వసించేవారు. ఇంకా వారేమనుకునే వారంటే; ఏ కుటుంబం లేక వర్గం పట్లనయినా సరే దేవీదేవతలు కోపగించుకుంటే ఆ కుటుంబం లేక ఆ వర్గాన్ని ప్రాణాంతకమయిన ఈ రోగాలకు లోను చేసేస్తారు. ఆ విధంగా వారు ఇలాంటి వ్యాధుల రూపంలో తమ ఆగ్రహాన్ని తెలియజేస్తారు. ఈ నమ్మకానుసారం ప్రజలుఏమని భావించేవారంటే, ఈ సీన్‌ల నుండి విముక్తి పొందాలంటే దేవతలకు నజరానాలు చెల్లించాలి. తద్వారానే దేవతలు శాంతించి విపత్తులు, వ్యాధులు రాకుండా చూస్తాయి. ఈ కారణంగానే వారు ఈ రకమయిన అంటువ్యాధులకు గురైన రోగిష్టులకివేమి తినిపించకుండా, వైద్యం చేయించకుండా ఉంచేవారు. వైద్యం చేయిస్తే దేవ దేవతలు మరింత అప్రసన్నులైపోతారేమోనని వాళ్ళ భయం.

ఇస్లాం ఆవిర్భవించి ఈ రోగం పట్ల ప్రజలకు గల మూఢ నమ్మకాన్ని పటాపంచలు చేసింది. లాభ నష్టాలు చేకూర్చే శక్తి ఒక్క దైవానికి తప్ప మరెవరికీ లేదని, సృష్టికర్త ఒక్కడేనని, ఆయన మినహా గోచరమయ్యేవన్నీ సృష్టితాలేనని, అందరూ ఆయన దాసులేనని ఇస్లాం నొక్కి వక్కాణించింది. ఇస్లామీయ విప్లవానంతరం మనిషిలో ఈ భావన పెల్లుబకగానే, దేవీదేవతల బంధనాల నుండి విముక్తుడై దృష్టిని సారంగానే మశూచి వ్యాధి పై పరిశోధనకు వీలు కలిగింది.

ప్రపంచంలో ఈ భావ విప్లవం వచ్చినమీదటే మశూచీకి పరిశోధనావస్తువుగా తీసుకుని చికిత్సను అన్వేషించాలన్న ధ్యాస మనిషికి కలిగింది. ఇస్లాం మార్గం సుగుమం చేసిన మీదటే అబూబకర్ రాజీ, ఎడ్వర్డ్ జెన్నర్ వంటి ఆణిముత్యాలు ఓ వెలుగు వెలిగి ఆ మాయరోగం నుండి విముక్తికి ప్రసాదించారు. మశూచి చికిత్సను కనుగొనటంలో కాల్పనిక విశ్వాసాలు అవరోధం (Barrier)గా ఉండేవి. ఈ కాల్పనిక విశ్వాసాలను, కృత్రిమ నమ్మకాలను చరిత్రలో ప్రప్రథమంగా చీల్చిచెండాడినది ఇస్లాం మాత్రమే.

వైద్య శాస్త్రంగా గురించి ముస్లింల (పరిపాలనా) కాలంలో అనేక గ్రంథాలు విభజించబడ్డాయి. ఉదాహరణకు హిట్టీ వ్రాసిన "హిస్టరీ ఆఫ్ ది అరబ్స్' ఒకటి. ఈ పుస్తకాలన్నిటా ముస్లింల వైద్య విజయాలను గురించిన వివరాలు చూడవచ్చు.

# భాషా శాస్త్రం

భాష విషయంలో మూఢనమ్మకాల మూలంగా గతంలో భాషాశాస్త్రం తీవ్రమయిన అసమతౌల్య స్థితికి లోనేయ్యేది. వేలాది ఏండ్ల తరబడి దాని అభివృద్ధి కుంటుపడిపోయింది. భాషా శాస్త్రం నిపుణుడైన డా.గెల్మర్ (Dr. Ernest Gelmer) ఏమంటాడంటే భాషాశాస్త్ర తత్వంలో ఆలోచనాసరళి తిరగబడినట్లుగా కనిపిస్తుంది. అది నిజమయిన భావాలను రుగ్మతగా భావిస్తుంది. నిర్జీవమైన భావాలు దాని దృష్టిలో ఆరోగ్యవంతమైనవిగా కనిపిస్తాయి.

'లిపి' (లేఖనం) కూడా దేవతల కానుక అని ప్రాచీన కాలంలో అనుకునేవారు. ఉదాహరణకు భారతదేశంలో "బ్రహ్మలిపి" నమ్మకం ఒకటి. వచనాలు, శైలి వంటివి దేవతుల నిర్ణయించినవే గాబట్టి అని అత్యున్నతమయిన భక్తి ప్రవత్తులకు (Highest Vecation) అర్హులని విచరితమయిన ఒక పుస్తకముంది. దాని పేరు "ప్రాచ్య పవిత్రలేఖనం".

Sacred Calligraphy of the east

అందులో అతను, పవిత్ర లిపికి సంబంధించిన నమ్మకం శతాబ్దాల తరబడి కొనసాగిందని పరిశోధించి మరీ చెప్పాడు. వ్రాత ప్రక్రియ మొదట్లో ఎక్కడ పుట్టింది? ఈజిప్టులోనా, ఇండియాలో, చైనాలోనా, మరేదయినా దేశంలోనా?? ఈ విషయంలో పరిశోధకుల మధ్య అభిప్రాయ భేదాలున్నాయి. అయితే లిపి దైవ ప్రసాదితం అన్న విషయంలో మట్టుకు ప్రాచీన జాతులన్నింటి విశ్వాసం ఒక్కటేనని నిఘంటువేత్తలంటారు. లేఖనం తనదంటూ పవిత్రతను కలిగి ఉన్నదని, లేఖనం దేవతల హక్కు అని ప్రాచీన జాతులు గట్టిగా నమ్మేవి.

One idea, however, is common to all ancient by stems, Writing is divine. It is inherentity holy. Writing is the speach of the gods.

మానవభాషలు వేలాది సంవత్సరాల పాటు మూఢనమ్మకాలకు (Sperstitions) గురై ఉన్నాయని చరిత్ర చెబుతోంది. కొన్ని భాషలు దేవుని వద్ద నుండి పుట్టాయ (Divine Origin)ని, ఆ భాషల్లో మాట్లాడేవారికి ఇతర భాషలు మాట్లాడేవారి పై ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఉదాహరణకు : గ్రీకు భాష ప్రపంచంలోని భాషలన్నింటికన్నా ఉన్నతమైందని చాలాకాలం దాకా నమ్మేవారు. దాన్ని దేవతల భాషగా భావించేవారు. ఇతర భాషలన్నీ దానిముందు ఆటవికమైనవని తలపోసేవారు.

హెబ్రూ భాష విషయంలో కూడా ఇదే విధమయిన నమ్మకం ఏర్పడింది. హెబ్రో దేవుని స్వంత భాష అని అది అన్నిటికన్నా ముందు ప్రపంచంలో చెప్పబడిందని యూరప్ ప్రపంచంలోనూ, క్రైస్తవ జగత్తులోనూ కొన్ని శతాబ్దాలదాకా నమ్మారు. వందర్‌లీ మరియు నీడాలు భాషలపై క్రైస్తవ విశ్వాసాల ప్రభావాన్ని గురించి సింహావలోకనం చేస్తూ ఇలా అంటారు. ఏ అంశాలయితే భాషాభివృద్ధిని కుంటుపరిచాయో వాటిల్లో ప్రాచీన క్రైస్తవ రచయితల విశ్వాసం ఒకటి. అది సాంస్కృతిక పునరుజ్జీవనకాలంలో బాగా ప్రబలి ఉండింది. ప్రపంచంలోని భాషలన్నీ హెబ్రూనుంచి వచ్చాయన్నదే ఆ విశ్వాసం.

One of the factors which retarded linguistic progress was the belief amont early christian writers and peristing well into the renaissance era, that all languages were derived from Hebrew.[55]

William L.Wonderly and Engene Nida in "Linguistic and Christian Missions"

Anthropological Linguistics, Vol.5 pp. 104-144

కనుక శతాబ్దాల తరబడి ఐరోపాలోని భాషా విద్వాంసులు అనవసరంగా – హైబ్రూ భాష ఆధిక్యతను నిరూపించడానికని కాలాన్నీ వృధా చేశారు. అన్ని భాషలు హైబ్రూ మూలాన్ని కలిగి ఉన్నాయని చెప్పటానికి వాళ్ళు తంటాలు పడ్డారు. ఫలితంగా భాషాశాస్త్రం అభివృద్ధి చెందలేకపోయింది. 18వ శతాబ్దిలో ఈ ఆలోచన బలహీనపడిన మీదటగాని ఐరోపాలో ఇతర భాషల సాహిత్యాభివృద్ధి జరగలేదు.

దైవిక భాష (Divine Language) అనే దృక్పథం పదహారణాలా మూఢత్వం నుండి పుట్టుకొచ్చిన దృక్పథమే. వాస్తవంతో దానికెలాంటి సంబంధం లేదు. ఏదేని భాష – అది దైవానిది లేక దేవతలదని కల్పించుకున్నప్పుడు – అది పరిశుద్ధ భాషగా తనకుంటూ ఒక స్థానాన్ని సంతరించుకుంటుంది. అదిప్పుడు ప్రజల దృష్టిలో గౌరవ ప్రదమయిన భాష అవుతుందేగాని పరిశోధనాంశం కాదు. ఆ తరువాత ఆ భాష పై విమర్శనాత్మక సమీక్ష చేయటం, దాని పురోగతి కోసమని కొత్త పంథాలో దాని తరపున వకాల్తా పుచ్చుకోవటం – అన్నీ ఆక్షేపణీయం అయిపోతాయి. అటువంటి కృషికి ఎవరయినా పూనుకుంటే దాన్ని అనుచితమయిన చర్య, గౌరవ ప్రతిష్టను మంటగలిపే దుస్సాహసంగా ప్రజలు అభివర్ణిస్తారు.

నాటి పరిస్థితుల ఈ స్వరూపం ఒక్క భాషా విషయంలోనే కాదు, మానవజీవితానికి సంబంధించిన అన్ని రంగాలలోనూ ఇంచుమించు ఇలాగే ఉండేది. అసంఖ్యాకమయిన అపనమ్మకాలు ఉండేవి. మనిషి ఆలోచనలు వికసించకుండా కట్టిపడేసాయివి. చరిత్రలో ప్రప్రథమంగా ఈ శృంఖాలాలను త్రెంచివేసినది తౌహీద్ (ఏకేశ్వరోపాసన) విప్లవం. ఇస్లాం ప్రవక్త మరియు ఆయన సహచరుల ద్వారా ఉద్భవించిన ఈ విప్లవం అపనమ్మకాల వాతావరణాన్ని సమూలంగా తుడిచిపెట్టింది.

ఈ విప్లవం తొలుత అరబ్బులో పుట్టింది. ఆ పైన దాని ప్రభావం ప్రపంచమంతటిపై పడింది. మానవచరిత్ర మూఢాచారాల యుగం నుండి బయటపడి వాస్తవిక దృష్టితో కూడిన యుగంలోకి ప్రవేశించింది.

అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేదని ఖుర్ఆన్‌లో ప్రకటించబడిన నాడే వైజ్ఞానిక తరహా ఆలోచనలకు నాంది జరిగింది. ప్రజలు బూటకపు మానసిక బంధనాల నుండి విముక్తులై వస్తువుల గురించి పరిశోధించసాగారు. ఈ ఆలోచనా సరళి క్రమంగా ముందుకు సాగింది. అలా అలా అది ప్రస్తుత వైజ్ఞానిక విప్లవానికి చేరుకుంది.

ఒక్క అల్లాహ్‌ను విశ్వసించి ఇతర వస్తువులను ఆరాధ్య దైవం హోదానివ్వడానికి మనిషి నిరాకరించాడంటే అర్థం ఏమిటి? అతడు ఒక్క సర్వేశ్వరుడేని తప్పితే ఇతరత్రా వస్తువులను "పవిత్రమైన" స్థానం నుండి దించివేశాడన్నమాట! ఒక్క సర్వేశ్వరుడి తప్ప మిగిలినవన్నీ సృష్టితగాలేని, వాటిన్నిటి స్థాయి ఒక్కటేనని అతను తెలుసుకున్నాడన్నమాట! ఇతరత్రా వస్తువులకు లేనిపోని పవిత్రతను ఆపాదించటం మూలంగా మనిషి వాటిని గురించి శోధించే సాహసానికి పూనుకోలేదు. వాటిని పవిత్రేతర మైనవిగా ఖరారు చేయగానే అవన్నీ పరిశోధన మరియు ఆవిష్కరణలకు అంశాలైపోయాయి. అది మానవ చరిత్రకు మలుపు తిప్పిన కాలం. ఇస్లాం యొక్క ఆ కాలమే దాన్ని నవయుగ నిర్మాతగా నిలబెట్టింది.

# సంఖ్యాశాస్త్రం

సంఖ్యలకు సంబంధించిన ప్రస్తుత పద్ధతి భారతదేశంలోని కొందరు పండితుల ద్వారా తొలుత క్రోడీకరించబడింది. అయితే ఆ కాలంలో వాడుకలో నున్న వస్తువులను పవిత్రమైనవిగా భావించటం జరిగేది. ప్రతి కొత్త వస్తువును సందేహాస్పదంగా చూసేవారు. అందుచేత ఆ సంఖ్యా పద్ధతి ఆ కాలంలో చెలామణిలోకి రాలేకపోయింది. అది కేవలం కొన్ని పుస్తకాలకు మాత్రమే పరిమితం అయి ఉండిపోయింది. ప్రజలు ప్రాచీన పద్ధతులనే – పవిత్రం అనుకుని వాటినే అనుసరిస్తూ ఉండిపోయారు. కొత్తపుంతలు తొక్కటం అంటే వారికి అయోమయంగా అనిపించింది.

సంఖ్యా శాస్త్రాన్ని క్రోడీకరించిన విద్వాంసులు సహజంగానే నిస్పృహకు గురయ్యారు. సరిగ్గా ఆ సమయంలో వారికి తెలిసింది – బాగ్దాద్‌లో ఒక ప్రభుత్వం ఏర్పడిందనీ, అది నవీన పద్ధతులను ఆదరించి పోసిస్తుందనీ, అందుకే ఒక భారత విద్వాంసుడు హిజ్రీ 154 (క్రీ.శ.771లో) బాగ్దాద్ చేరుకున్నాడు. ఆ సమయంలో బాగ్దాద్‌లో అబ్బాసీ వంశీయుడైన ఖలీఫా అల్ – మన్సూర్ పరిపాలన ఉండేది.

భారత పండితుడు ఖలీఫా అల్ – మన్సూర్ సమక్షంలో రెండు సంస్కృత పద్ధతులను సమర్పించారు. వాటిల్లో ఒకటి 'సిద్ధాంతాల'కు సంబంధించినది. అరబ్బులు దానికి 'సింద్ హింద్' అని నామకరణం చేశారు. రెండవ ప్రతి గణిత శాస్త్రానికి సంబంధించినది.

అల్ – మన్సూర్ ఆ దేశం పై క్రీ.శ. 796–806 మధ్య కాలంలో మహమ్మద్ జిక్ ఇబ్రహీం అల్ – ఫుజ్‌రానీ ఆ రెండు ప్రతులను అరబీలో తర్జుమా చేశాడు. మరో పండితుడు అల్–ఖ్వార్‌జమి (780–850) ఈ అరబీ అనువాదాలను అధ్యయనం చేసి భారత సంఖ్యాశాస్త్రమును క్షుణ్ణంగా అవగాహన చేసుకున్నాడు. దాని మూల సంఖ్య (ఎంచుట) 1–9 వరకు ఉండేది. అందులో 'సున్న'ను కూడా చేర్చి గణించే పద్ధతులను రూపొందించటం ప్రారంభమయింది.. అల్ – ఖ్వార్‌జమి దానికి విజ్ఞప్తి చేశాడు. (హిట్టీ, పేజి : 307–308)

అల్–ఖ్వార్‌జమి పుస్తకాన్ని లాటిన్ భాషలో – క్రీ.శ. 12వ శతాబ్దిలో ఎడిలార్డ్ (Adelard) అనువదించాడు. ఆ విధంగా ఈ సంఖాశాస్త్రం ఐరోపాలో తొలిసారిగా కాలుమోపింది. అరబ్బులు దీనకి 'భారత సంఖ్య' అని పేరు పెట్టినప్పటికీ ఐరోపాలో దాన్ని అరబీ గణాంకాలు (Arabic Numbeals) గా వ్యవహరించటం జరిగింది. అదేమి విచిత్రమోగాని అల్–ఖ్వార్‌జమి విచిత్రమయిన అరబీ పుస్తక ప్రతి కనబడకుండా పోయింది. అయితే దాని లాటిన్ తర్జుమా ప్రతి మాత్రం ఇప్పటికీ ఐరోపా గ్రంథాలయాలలో ఉంది. (హిట్టీ పేజి : 573–74)

ప్రాచీన కాలంలో ఐరోపాలో రోము సంఖ్య చెలామణిలో ఉండేది. అది ఐరోపాలో రెండు వేల సంవత్సరాల దాకా చెల్లుబాటయింది. అది కోడ్ సంఖ్యలో వ్రాసుకోవటం జరిగేది. ఉదాహరణకు 88 సంఖ్య LXXXVIII రూపంలో రాసేవారు. తత్కారణంగా లెక్కించటం, లెక్క వ్రాసుకోవటం బహుకష్టమయ్యేది. అయితే యూరోపియన్లు రోము సంఖ్యను పవిత్రమయిన సంఖ్యగా తలపోసేవారు. ఇంకా, దాన్ని దేవతలు కానుకగాను, అచ్చివచ్చే సంఖ్యగాను నమ్మేవారు. అందుకే వారు అసంఖ్యాపద్ధతిని మార్చాలని గాని, సవరించాలని గాని కలలో కూడా ఊహించలేకపోయేవారు. పవిత్రతరమయిన సంఖ్యను పవిత్రంగా భావించే ఈ మూఢవిశ్వాసం మూలంగా వారు జ్ఞానక్షేత్రంలో వందలాది సంవత్సరాల పాటు స్తబ్దులై ఉండిపోయారు. ఇస్లాం మాత్రమే సంఖ్యాపరమయిన ఈ 'పవిత్రతా' పారంపర్యాన్ని త్రెంచి ఐరోపాలో విజ్ఞాన వికాసానికి సుప్రభాతం పాడింది.

లియోనార్డో (Leonardo Fibnacci) బహుశా పీసా (ఇటలీ)లో జన్మించాడు. ఈయన ప్రారంభ జీవితం గురించి బహు కొద్దిగా తెలుసు. అయితే ఉన్నట్టుండి ఈయన అసాధారణమయిన ఖ్యాతి గడించారు. అరబ్బు సంఖ్యను ఐరోపాలో వ్యాపింపజేసిన ఘనత అసలు ఈయనకే దక్కుతుంది. అతను 12-13 శతాబ్దాలకు చెందినవాడై ఉంటాడని చరిత్రకారుల అంచనా.

లియోనార్డో తండ్రి అల్జీరియాలో వ్యాపారం చేసేవాడు. గణిత శాస్త్రంలో నైపుణ్యం సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఆయన తన కొడుకును ఒక అరబ్బు గురువుకు అప్పగించాడు. అరబ్బు ఉపాధ్యాయుడు లియోనార్డోకు సంఖ్యాశాస్త్రం బోధించాడు. ఆ తరువాత లియోనార్డో ఈజిప్టు, సిరియా, సిసిలీ తదితర దేశాలు సందర్శించి అల్ - ఖ్వార్ జమి రచనలను అధ్యయనం చేశాడు. అరబ్బు సంఖ్యా శాస్త్రంలో ప్రావీణ్యం సంపాదించిన అనంతరం తను స్వయంగా రచనా ప్రక్రియకు పూనుకున్నాడు. తొమ్మిది మూల సంఖ్యలకు 'సున్న'ను చేర్చి ఏ సంఖ్యనయినా తయారు చేయవచ్చునని సూత్రీకరించారు. 1 2 3 4 5 6 7 8 9.

ఈ పద్ధతి అచిరకాలంలోనే ఐరోపాలోని వాణిజ్య మండలిలో ఉపయోగించబడింది. క్రీ.శ. 1220 నాటికల్లా లియోనార్డో పేరు మార్మోగిపోయింది. ఇటలీ చక్రవర్తి ఫ్రెడరిక్ (Frederick) ఈయన్ని తన దర్బారుకు ఆహ్వానించాడు. అక్కడ ఈయన చక్రవర్తి ముందు తన పాండిత్యాన్ని ప్రదర్శించి అరబీటైప్ (Arabic Type)ను సమర్పించాడు. ఐరోపాలో అరబీ సంఖ్యాపద్ధతికి ప్రాచుర్యం ఇచ్చిన వారిలో లియోనార్డోది అగ్రస్థానం (EB 10/817-18)

విల్ఫ్రిడ్ బ్లంట్ (Wilbrid Blunt) ఇలా అంటారు : ఒకవేళ ఇస్లాం ప్రభంజనం రాకుండా ఉంటే ఏమయ్యేవారో ఊహించండి?! పాశ్చాత్య జగతిలో వైజ్ఞానికభివృద్ధిని ముదనష్టపు రోము సంఖ్య అడ్డుకున్నంతగా మరేది అడ్డుకోలేదు. 8వ శతాబ్ది చివరిలో భారతదేశం నుంచి బాగ్దాద్ చేరిన అరబీసంఖ్య త్వరితగతినే ఐరోపాకు చేరి ఉన్నట్లయితే, అది ఇక్కడ అవలంభించబడి ఉన్నట్లయితే దాని ఫలితంగా అనేక వైజ్ఞానిక ప్రగతీ వికాసాలు – ఏదయితే ఇటలీ సాంస్కృతిక పునరుజ్జీవనంతో ముడి పెట్టబడుతున్నాయో –అవి కొన్ని వందల సంవత్సరాలకు పూర్వమే ప్రాప్తమై ఉండేవి :

And supposing the tide of Islam had not been stemmed ? Nothing so delayed the advance of Science in the west as the clumisiness of the Roman numerals. Had the Arabic numerals, which had reached Baghdad fromj India forwardsd the end of the eight centrury, been soon afterwords introduced with and adopted by western Europe as a whole, much of the Scientific progress which we associate with the Remaisse in Italy might have been achieved several centries earlier.

- Wiffrid blunt, The Times (London) April 2, 1976.[57]

## ఒక వివరణ :

కొత్త ఢిల్లీ నుండి ఒక పుస్తకం వెలువడింది. అది ముఖ్యంగా బాలలకు ఉద్దేశ్యించినది. 22 పేజీలతో కూడిన ఈ చిరుపుస్తకం పేరు 'సున్నాకథ'.

Dilip M. Salwin story of Zero, Childrans book trust.

'సున్న' దృక్పథం భారతదేశంలో పుట్టి పరిఢవిల్లిందన్న సంగతి ఆ పుస్తకంలో వివరించబడింది. అంతకుముందు భారీ సంఖ్యలను కలిపే సులభ పద్ధతి ఏదీ ఉండేది కాదని, కొన్ని ప్రత్యేక సంఖ్యల్ని ఉద్దేశ్యించే పదాలు మాత్రం నిర్ధారించబడి ఉండేవని అందులో తెలియజేయటం జరిగింది. ఉదా : సహస్ర (1000) ఆయూత్ (10,000) కోటి (100000) మొదలగునవి. 'సున్న' ఆవిష్కరణ సంఖ్యా శాస్త్రంలో (గణిత శాస్త్రంలో) ఒక విప్లవాత్మకమయిన మార్పుకు నాంది పలికింది. అప్పటి నుంచీ పెద్ద పెద్ద సంఖ్యలను వ్రాయటం అత్యంత సులువైపోయింది.

బ్రహ్మగుప్త (598-660) ముల్తాన్‌లో పుట్టాడు. ఈయన ప్రప్రథమంగా జీరో (సున్న) పద్ధతిని నిర్ధారించే ప్రయత్నం చేశాడు. అయితే ఈయన పద్ధతిలో కొన్ని లోటుపాట్లు ఉండేవి. ఈయన తరువాత బీజాపూర్‌లో భాస్కర్ (1114-1185) జన్మించాడు. ఆయన సంస్కృతంలో ఒక గ్రంథం వ్రాశాడు. దాని పేరు "లీలావతి" అందులో సున్న సూత్రం చాలా సులభమైన పద్ధతిలో వివరించటం జరిగింది.

శ్రీ ఆర్.కె.మూర్తి ఈ పుస్తకం పై సమీక్ష (టైమ్స్ ఆఫ్ ఇండియా : 30-01-1989) వ్రాస్తూ ఇలా అంటారు. 'సున్న' సిద్ధాంతం భారతదేశంలోనే పుట్టిందన్న విషయం మన జాతీయ గర్వ భావనను పెంచుతుంది.

It boosts our sense of national pride to note that the zero was conceived in India (p-6)[58]

రచయిత ఈ పుస్తకం ద్వారా తన పాఠకులకు ఏమని తెలియ జేస్తారంటే, భారత సంఖ్య భారత దేశం నుంచి స్పెయిన్‌లో ప్రవేశించింది. ఆ పైన అది ఇటలీ, స్వీకార యోగ్యమైంది. వారి (యూరోపియన్ల) ఈ అన్వయింపు గణిత శాస్త్రం మరియు సైన్సు కొరకు ఒక మలుపు అయింది.

The Indian numbers first entered Spain, the Italy, France, England and Germany .... Indian numbers was accepted completely... their adoption turned to be the turning point in the history of mathematics and science.[59]

సున్న (జీరో) దృక్పథం మొదట భారతదేశంలో పుట్టిన సంగతి నిజమే గాని ఇది భారతదేశం నుంచి సరాసరి ఐరోపాలో ప్రవేశించిందన్న మాట మాత్రం నిజం కాదు. ఈ పద్ధతి అరబ్బుల ద్వారా పాశ్చాత్య జగత్తులో పాదం మోపింది. ఈ కారణంగానే పాశ్చాత్య దేశాలలో దీన్ని భారత సంఖ్య అనే బదులు అరబీ సంఖ్య (Arabic Numerds) అని పిలవటం జరిగింది. ఎన్ సైక్లో పీడియా బ్రిటానికా (1984) మాటలు ఈ సందర్భంగా ఇక్కడ నకలు చేయడం జరిగింది.

Arabic numerals - the numbers 0,1,2,3,4,5,6,7,8,9 they may have originated in India but were introuduced to the western world from Arabic (I/469)[60]

అరబీ సంఖ్య అంటే సున్నా నుంచి తొమ్మిది వరకు గల మదింపు పుట్టింది ఇండియా అయితే కావచ్చునేమో గాని అది పాశ్చాత్య జగత్తులో ప్రవేశించింది మాత్రం అరబ్బుల ద్వారానే.

ఎన్‌సైక్లో పీడియాలో వేరొక చోట ఇలా అనబడింది : ఐరోపా విద్యావంతుల దాకా ఈ సంఖ్యలను చేర్చినవాడు అల్ అరబ్బు దేశస్థుడు. 9వ శతాబ్దానికి చెందిన ఆల్ ఖ్వార్‌జమి భారత సంఖ్య సూత్రాలను అరబీలో విభజించాయి. ఆ తరువాత ఆ అరబీగ్రంథం లాటిన్‌లోకి అనువదించబడి ఐరోపాకు చెందింది. (EB - 10/817) [61]

బెర్ట్రాండ్ రసెల్ ఏమంటాడో చూడండి గణిత, భూగోళ శాస్త్రాలకు సంబంధించిన అరబీలోకి అనువదించిన మహమ్మద్ బిన్ మూసి అల్‌ఖ్వార్ జమి క్రీ.శ. 830లో ఒక పుస్తకం ప్రచురించాడు. ఆ పుస్తకం క్రీ.శ. 12వ శతాబ్దాంలో అరబీ నుంచి లాటిన్‌లోకి అనువదించబడింది. నేడు మనం దేన్నయితే అరబీ గుణాంకాలని అనాల్సింది. ఈ రచయితే (అనే ఖ్వార్ జమి) ఆల్‌జీబ్రా పై ఒక గ్రంథం రచించాడు. ఆ గ్రంథం క్రీ.శ. 16వ శతాబ్ది వరకూ ఐరోపాలో పాఠ్య పుస్తకంగా చెలామణి అయ్యేది.

Bertrand Russel, a history of western philosophy, unwin paperbacks, London 1984, 416. [62]

జీరో (సున్న) సిద్ధాంతం రూపుదిద్దుకున్నది ఇండియాలోనే అయినా కొన్ని వందల సంవత్సరాల దాకా ఈ దేశంలో దాన్ని ఎవరూ పట్టించుకోలేదు. తొలుత ఆ క్లబ్బులు, ఆ తరువాత యూరోపియన్లు దాన్ని గ్రహించి అవలంభించిన మీదటే భారత ప్రజలకు అది మింగుడు పడింది. ఎన్ సైక్లో పీడియా బ్రిటానికా వ్యాస రచయిత ఏమంటాడంటే, బహుశా హిందువులు కనిపెట్టిన సున్న (0) సూత్రం గణిత శాస్త్ర చరిత్రలో గొప్ప సంఖ్య కలిగి ఉంది. క్రీస్తు పుట్టుక పూర్వమే 'సున్న' ఫార్ములా కనుగొనబడి ఉండవచ్చని హైందవ సాహిత్యం సాక్ష్యం ఇస్తున్నప్పటికీ క్రీ.శ. 9వ శతాబ్దానికి పూర్వమైతే దానికొక ఉనికి ఉన్నట్టు దాఖలా కనిపించదు.

The invention, probably by the hindus of the digit zero has been described as one of the greatest importance in the history of methmatics Hindu literature gives evidence that the zero may have been known before the brith of christ,I but no miscription has been found with such a symbole before the 9th century (1/75)[63]

సున్న (0)ను ఉపయోగించాలన్న ఆలోచన పుట్టింది భారత మేధావుల్లోనేనన్నది నిజమే. కాని ఆ కాలంలో భారతదేశంలో బహుదైవరాధనా, మూఢనమ్మకాలు మానవత్వం అణువణువునూ అల్లుకుపోయి ఉ ండినై. ప్రతి వస్తువుకు సంబంధించి ఏదో ఒక 'శక్తి' గురించిన కట్టు కథ ప్రచారంలో ఉడేది. కొంగ్రొత్త ఆవిష్కరణలను అపనమ్మక దృష్టితో చూసేవారు, అందుచేత ప్రాచీన భారతదేశం జీరో సిద్ధాంతం జనాదరణకు నోచుకోలేకపోయింది – అది కేవలం వ్యక్తిగత ఆవిష్కరణగానే మిగిలిపోయింది గాని సామూహిక స్థాయికి సంతరించుకోలేక పోయింది.

ఇస్లాం వచ్చి బహుదైవోపాసనా భావాలను, మూఢ నమ్మకాలను నిర్మూలించిన తరువాత, ఇతరత్రా విషయాల మాదిరిగానే జీరో సిద్ధాంతానికి కూడా జనాదరణ లభించింది. ఆ విధంగా భారత విత్తనానికి తగిన వేల బాగ్దాద్‌లో లభించింది. అక్కడ మొలకెత్తి వృక్షంగా తయారయింది. ఆ పైన దాని శాఖోపశాఖలు స్పెయిన్ మరియు ఐరోపా అంతటా విస్తరించాయి.

# వ్యవసాయం, నీటిపారుదల

ప్రాచీన కాలంలో ప్రకృతి యొక్క ఏ ప్రసాదితాలనయితే దైవిక లక్షణాలతో కూడినవని అనుకోవటం జరిగేదో వాటిల్లో ఒకటి నది. నదులలో దేవుని ఆత్మ ఉందని, దైవశక్తులు ఏవో ఉన్నాయని, ఆ శక్తులే నదులను నడినిస్తున్నాయని నమ్మకం ఉండేది. మనుషులకు, లాభమయినా, నష్టమయినా చేకూర్చే శక్తి నదులకు ఉంటుందన్న నమ్మకం కూడా అప్పట్లో ఉండేది (EB/17/129)[64]

స్కా మండ్రోస్ (Skamandros) నదికి సారవంతం చేసే శక్తి ఉందని ప్రాచీన గ్రీకులు గట్టిగానే నమ్మేవారు. అందుకే క్రీ.పూ. 14వ శతాబ్దికి చెందిన ఒక గ్రీకువక్త ఏమంటాడంటే; మా దేశంలోని ఆడపిల్లలు వివాహానికి ముందు ఈ పవిత్ర నదిలో స్నానం చేసి, "స్కా మండ్రూ! మా కన్యత్వాన్ని స్వీకరించు" అని ప్రార్థించే వారు. నదీ జలం స్త్రీ గర్భధారణకి మొత్తం ఉపయోగించాలనేవారు. ఇలాంటి మంత్రతంత్ర విద్యలు, ఆచరణలు ఆనాడు అన్ని దేశాల్లో ఆనవాయితీగానే ఉండేవి. (EB/12/882)[65]

నదులను పవిత్రంగా భావించిన కారణంగా ప్రజలు నదులను పూజించసాగారు. వాటి పేరిట మొక్కుబడులు చెల్లించటం, బలిదానం ఇవ్వటం వంటివి చేయసాగారు. నదులను పూజనీయమైనవిగా భావించే మనస్తత్వం మూలంగా నదీజలాల పారుదల గురించి వారు కొత్త పంథాలో ఆలోచించలేకపోయారు. ప్రజలు నదిని సాధారణ ప్రకృతి వస్తువుగా గాకుండా పవిత్రదేవతగా పరిగణించేవారు.

ఈ కారణంగానే ప్రాచీనకాలంలో నదుల నీటి పారుదల చాలా పరిమితంగా ఉండింది. ఇస్లాం ద్వారా ఏకేశ్వరోపాసనా విప్లవం వచ్చిన మీదట అనేక అనుమానాలు దూరమైనాయి. నది సృష్టించబడినదేగాని సృష్టికర్త కాదని, అది దైవదాసుల్లో ఒక దాసీయే తప్ప దైవం కాదని మానవుడు తెలుసుకోగలిగాడు. ఆ తరువాతే మనిషి విస్తృత ప్రాతి పదికన నదులన తన తెలుసుకోగలిగాడు. ఆ తరువాతే మనిషి విస్తృత ప్రాతి పదికన నదులను తన ప్రయోజనార్థం ఉపయోగించగలిగాడు. ఈ కారణంగానే ముస్లింలు స్పెయిన్‌లో భారీ ఎత్తున – అంతకుముందు చరిత్ర ఎన్నడూ కనీవినీ ఎరుగనంత విస్తృతంగా – నీటి పారుదలా పథకాలు చేపట్టి రికార్డు నెలకొల్పారు.

వ్యవసాయరంగంలో స్పెయిన్ ముస్లింలు ఒక నూతన ఒరవడిని సృష్టించి దాన్ని ఒక సంపూర్ణ కళగా మలిచారు. వాళ్ళు వృక్షాలను గురించి అధ్యయనం చేశారు. నేల స్వభావాన్ని స్టడీ చేసి బంజరుగా పడివున్న లక్షలాది ఎకరాల స్పెయిన్ భూమిని బంగారు భూమిగా మార్చి పుష్కలంగా పంటలు పండించారు. నేడు స్పెయిన్‌లో కనిపిస్తున్న వరి, చెరకు, జఫ్రాన్, దానిమ్మ మొదలగు పంటలు ముస్లిముల ద్వారానే ఒకప్పుడు స్పెయిన్‌కు లభించాయి. ఉంద్‌లూసియా, ఆష్‌బీలియా రాష్ట్రాలనూ జైతూన్, ఖుర్మా పంటలు విరివిగా పండేవి. గుర్నాత, మల్కా ప్రాంతాలలో ద్రాక్షపండ్లు దిట్టంగా కాసేవి.

ఛార్లెస్ సీనుబోస్ (ఫ్రెంచి రచయిత) ఇలా అంటాడు : స్పెయిన్ అరబ్బులు కాలువల ద్వారా నీటి పారుదాలా పద్ధతిని ప్రవేశపెట్టారు. వారు పెద్ద పెద్ద బావులు త్రవ్వారు. కొత్త నీటి వనరులను కనిపెట్టిన వారికి బహుమతులు ప్రకటించారు.

వివిధ భూభాగాల్లో జలాల పంపకానికి సంబంధించి నిర్ణీత పారిభాషిక పదాలు ప్రవేశపెట్టారు. స్పెయిన్‌లో నీటి పారుదల నిమిత్తం పెద్ద పెద్ద కాలువలు త్రవ్వించారు. వాటి నుంచి పిల్ల కాలువలు తీశారు. దాని వల్ల వెలెన్సియా (Valencia) వంటి బంజరుమైదానం సయితం పైరు పచ్చగా మారిపోయింది. వారు కాలువలకు సంబంధించిన ఒక ప్రత్యేక పరిపాలనా వ్యవస్థనే ఏర్పాటు చేశారు. నీటి పారుదలకు సంబంధించిన కొంగ్రొత్త విషయాలు ఆ వ్యవస్థ ద్వారా ఉనికిలోకి వస్తూ ఉండేవి.

స్పెయిన్ తరహా వ్యవసాయానికి అరబ్బులు చేసిన అభివృద్ధిని గురించి ప్రస్తావిస్తూ ప్రొఫెసర్ హిట్టీ ఇలా అంటాడు : – ఈ వ్యవసాయాభివృద్ధి స్పెయిన్‌కు లభించిన ఘనవిజయాలలో ఒకటి. అది ఈ దేశానికి అరబ్బులు ప్రసాదించిన శాశ్వత వరం. స్పెయిన్ తోటలు నేటికీ వారి చిహ్నంగా అక్కడ విలసిల్లుతున్నాయి.

This Agricultural development was one of the glorious of Muslim Spain and one of the Arabs lasting gifts is the land, for Spanish gardious have preserveol to this say a "Marish" imprint (History of the Arabs, P.528) [66]

ముస్లిం స్పెయిన్ గురించి ప్రస్తుతిస్తూ బెర్ట్రాండ్ రసెల్ ఇలా అంటున్నారు.

అరబ్బు ఆర్థిక వ్యవస్థలోకి ఉత్తమ అంశాలలో ఒకటి వ్యవసాయం. ముఖ్యంగా అత్యంత చాతుర్యంతో నీటి పారుదల వ్యవస్థ నెలకొల్పటం వారి ప్రత్యేక విద్య. దాన్ని వారు నీటి కొరతతో బాధపడే తమ ఎడారి జీవితం నుండి నేర్చుకున్నారు. స్పానిష్ వ్యవసాయం ఇప్పటికీ అరబ్బుల నీటి పారుదల పద్ధతుల ద్వారా లబ్ది పొందుతున్నది.

One of the best features of the Arab economy was agriculture, Particularly the skillful use of irrigation, which they learnt from living where water is scarce. To this day Spanish agriculture profits by Arba irrigation works (A History of western Philosophy, p-416)[67].

స్పెయిన్‌లో అడుగుపెట్టిన ముస్లింలు నూతన వ్యవసాయక విప్లవాన్ని తీసుకువచ్చిన విషయం తిరుగులేని నిజం. అక్కడవారు పంటపొలలాకు, తోట కొరకు ఏర్పాటు చేసిన నీటి పారదులా వ్యవస్థ గత కాలంతో పోల్చినప్పుడు అనుసమమైనది. బెర్ట్రాండ్, రసెల్ అరబ్బుల ఈ ఘనకార్యాలను వారి ఎడారి జీవితంతో పోల్చటం వింతగా ఉంది. ఈ పోలిక అర్థరహితమైనది. యదార్థానికి వారి ఈ విషయాలకు మూల కారణం వారి మనసులను మార్చి వేసిన ఏకేశ్వరోపాసనా సిద్ధాంతమే వెనుకటి మనుషులను సముద్రాలను, నదీనదాలను, చలమలను దైవరూపంలో దర్శించేవారు. వాటిని పూజనీయమైనవిగా భావించే వారే తప్ప ప్రయోనజనార్థం వాడుకునేవని వనరులను 'దైవ' స్థానం నుంచి దంచి 'సృష్టితాల' స్థానంలోకి తెచ్చారు. ఏ విధంగా వాటిని సద్వినియోగం చేయాలా అని ఆలోచించసాగారు. ఈ భావ విప్లవమే వారిని ముందుకు నడిపించింది. తద్వారానే వారు వ్యవసాయ రంగం మరియు నీటి పారుదలలో చారిత్రాత్మక విజయాలు సాధించగలిగారు.

నీటి కొరతతో సతమతమయ్యే ఎడారి బ్రతుకుల్లో నీటి పారుదల పొలాలు ఎలా వంటబడతాయి? అరబ్బుల్లోని ఈ తెలివితేటలకు మూలకారణాన్ని తెలుసుకోవటంలో రసెల్ పొరబడ్డారు. అందుకే అతను వారి విజయాలను వారి పూర్వా శ్రమ జీవితంతో ముడిపెట్టాడు. నిజానికి అరబ్బుల అద్భుతాల వెనక ప్రేరక శక్తిగా నిలిచింది ఏకేశ్వరోపాసనా సిద్ధాంతమే.

# చరిత్ర

నేటి కాలంలో చరిత్రను అధ్యయనం చేసే పద్ధతి ఏమిటంటే జాతిని (Nation) ఏకాంశం (Unit)గా ఖరారు చేసి చరిత్ర అధ్యయనం చేయటం. ఆర్నాల్డ్ ట్వాయిన్ అని దీన్ని మార్చి నాగరికత (Civilization)ను చరిత్ర అధ్యయనానికి ప్రధానాంశంగా ఎంచుకోవాలన్నారు. (EB - X /76) [68]

అయితే మొత్తం మీద ఈ రెండు విధానాల సారాంశాం ఒక్కటే. చరిత్ర అధ్యయనానికి పూనుకున్నప్పుడు ఒక్కగానొక్క వ్యక్తి పైనే దృష్టిని కేంద్రీకరించకుండా యావత్తు మానవజాతిని, వారి కార్యకలాపాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని అవి చెబుతున్నాయి. చరిత్ర అధ్యయనంలో అదొక గొప్ప పరివర్తన అనాలి. ఈ పరివర్తన గత కొన్ని వందల యేండ్ల క్రితం మాత్రమే వచ్చింది. ప్రస్తుత చరిత్ర మానవ చరిత్రగా వుంది. కాని పూర్వం ఇది చక్రవర్తుల చరిత్రగా మాత్రమే ఉండేది. ఏదైనా ఒక కాలాన్ని గురించి తెలుసుకునేటప్పుడు అప్పటి శాస్త్రాలను కళలను, ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులను, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులను లెక్కలోకి తీసుకోవాలన్నది నేటి ఆలోచనా విధానం. కానీ ప్రాచీన కాలంలో పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉంపేడది. సాధారణ ప్రజా జీవితానికి సంబంధించిన వివరాలు చరిత్ర పుటల్లో కనబడవు. ఏ చరిత్ర పుటను తిప్పి చూసినా ఒకే వ్యక్తి సాక్షాత్కరిస్తూ ఉంటాడు. ఆ వ్యక్తి తల పై “కిరీటం” మెరుస్తూ ఉంటుంది.

చరిత్రను రాజు గారి చరితంగా మార్చాలన్న మనస్తత్వం ఎంత అధికంగా ఉండేదంటే, రాజేతరుల ప్రస్తావన మాటమాత్రంగా కూడా వచ్చేదికాదు. ఒకవేళ ఆ రాజేతర వ్యక్తలు ఎంత గొప్పవారయినా సరే, ఎన్ని ఘనకార్యాలు చేసిన వారైనా సరే వాళ్ళనెవరూ పట్టించుకునేవారు కారు. దైవ ప్రవక్తల విషయంలో ఈ ఉపేక్ష మరీ వింతగా కనిపిస్తుంది. చరిత్రలోకెక్కలేదు. మానవమాత్రులు క్రోడీకరించిన చరిత్రలో రాజుల గురించిన వివరాలు విపులంగా ఉన్నాయి. రాజ ప్రాసాదాలు మొదలుకుని, సైనికాధికారుల వరకూ పరిస్థితులు కళ్ళకు కట్టినట్లే చిత్రించారు. కాని దైవ ప్రవక్తలు (పైగంబరులు) తమ తమ కాలాల్లో మానవ సంస్కరణ కోసం చేసిన కృషిని చరిత్రకారులు ఎవరూ నమోదు చేయలేదు.

మహాత్మా గాంధీ పేరున ప్రస్తావించకుండా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రను వ్రాస్తే, లెనిన్ ఊసు ఎత్తకుండానే రష్యాలో కమ్యూనిజం చరిత్రను లిఖిస్తే ప్రజలు ఆశ్చర్యచకితులవుతారు. కాని ఇలాంటి ఆశ్చర్యకరమైన విషయమే ప్రవక్తల పట్ల జరిగింది. మానవ సంకలమయిన చరిత్రలో ఆ ఆధ్యాత్మిక వ్యక్తిత్వాలకు అస్సలు చోటు లేకుండా పోయింది. ఈ విషయంలో కేవలం చివరి ప్రవక్త (స)కే మినహాయింపు ఉంది. ఎందుకంటే ఆయన దోష భూయిష్టమైన ఆ చరిత్రనే మార్చివేసి నవశకానికి నాంది పలికాడు.

ప్రపంచంలో ఇంత పెద్ద చారిత్రక అన్యాయం జరగటానికి కారణం ఏమిటంటే చరిత్రకారుల దృష్టిలో “రాజు” మరియు ఆయన సంబంధీకులు మాత్రమే ప్రస్తావనార్హమయిన అంశంగా ఉండేవారు. మానవులకు గాని, సంఘటలనకుగాని వాళ్ళ దృష్టిలో పూచిక పుల్లంత విలువ కూడా ఉండేదికాదు.

రాజేతర వ్యక్తులకు సంబంధించిన సంఘటనలు – అవి ఎంత ముఖ్యమైనవైనా సరే – గమనార్హ విషయంగా ఉండేవికావు. కాని రాజులకు సంబంధించిన విషయాలు –అవి కట్టు కథలయినా సరే – ఎంతో జాగ్రత్తగా చరిత్రపుటల్లో భద్రపరచే కృషి జరిగేది. ఇంకా ఆయా విషయాలను నిజాలుగా చిత్రించేవారు. ఉదాహరణకు ఈజిప్టుకు చెందిన అలెగ్జాండ్రియాన్ తీసుకోండి. తీరప్రాంతంలో నున్న ఆ పట్టణాన్ని క్రీ.పూ. 332లో అలెగ్జాండరు చక్రవర్తి నిర్మించారు. కాబట్టి అతని పేరు మీదనే దానికి అలెగ్జాండ్రియా (Alexandria) అనే పేరు పెట్టారు.

అలెగ్జాండ్రియా యొక్క "రాజకార్యం" గురించి చరిత్రకారులు ప్రస్తావిస్తూ అల్లిన కథలు విచిత్రంగా ఉన్నాయి. వాటిల్లో ఒకటేమంటే, అలెగ్జాండరు తీరప్రాంతంలో ఈ పట్టణాన్ని నిర్మించడానికి ఉపక్రమించినప్పుడు సాగరంలోని రాక్షసచరాలు అవరోధాలు సృష్టించాయట! అప్పుడు అలెగ్జాండరు చెక్కతోను, గాజుతోనూ ఒక పెట్టె తయారు చేస్తాడు. దాని సాయంతో సముద్రం మట్టంలోకి వెళతాడు. అక్కడున్న రాక్షస చరాలను, పైశాచిక శక్తులను కళ్ళారా తిలకించి వాటి రూపాలను తయారుచేస్తాడు. ఆ రూపాల ఆధారంగా ఆయా రాక్షసచరాల విగ్రహాలను నిర్మించి వాటికి అలెగ్జాండ్రియా కట్టడాలకు పునాదులుగా ఉపయోగించాడు. ఆ తరువాత సముద్రంలోని పిశాచాలు వచ్చి ఆ విగ్రహాలను చూస్తాయి. తమ వర్గానికి చెందిన వారిన రాజు చంపేసి గోతుల్లో పాతి పెట్టేస్తున్నాడని గ్రహించి భయకంపితులై వెళ్ళిపోతాయి. దాంతో ఆ రాక్షసచరాల పీడ విరగడయిపోతుంది.

ఇస్లాంకు పూర్వం ప్రపంచమంతటా దాదాపు ఇదే పరిస్థితి ఉండేది. మనకు తెలిసిన చరిత్రలో అరబ్బు చరిత్రకారుడై ఇబ్నెఖుల్దీన్ (క్రి.పూ. 1332–1406) మాత్రమే ఈ దురవస్థను మార్చాడని తెలుస్తోంది. రాజు ప్రధానంగా గాకుండా సరికొత్తరీతిలో చరిత్రను వ్రాసే సాహసాన్ని ఇబ్నెఖుల్దూన్ నూరిపోశాడు. అతను చరిత్రను రాజుల శాస్త్రంగా గాక సామాన్య జనలు శాస్త్రంగా మలిచాడు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే దాన్ని మానవ సంఘాలకు సంబంధించిన శాస్త్రంగా రూపుదిద్దాడు. నేడు మనం దేన్నయితే సోషియాలజీ (Socialogy) అని అంటున్నామో అది వాస్తవానికి ఇబ్నెఖుల్దాన్ వరప్రసాదితమే. ఇబ్నెఖుల్దూన్ స్వయంగా తన గురించి రాసుకుంటూ, తానొక నూతన శాస్త్రానికి మూలస్థాపకుణ్ణని చెప్పుకున్నారు. అతని మాట చాలా వరకు సమంజమే అనాలి.

చరిత్రను వ్రాయటంలో ఐరోపాకు వినూత్న శైలిని అందించినవాడు ఇబ్నెఖుల్దూనేనన్నది నిర్వివాదాంశం. మరి ఇబ్నెఖుల్దాన్‌ను ఈ నూతన శైలి ఎక్కడి నుంచి లభించిందయ్యా అంటే 'ఇస్లాం' అనే వస్తుంది. ఇస్లామీయ విప్లవం ఇబ్నెఖుల్దాన్ వంటి ఆణిముత్యాన్ని పుట్టిస్తే, ఇబ్నెఖుల్దూన్ ఏమో చరిత్రగతిని మార్చివేశారు. చరిత్రను సిసలయిన చరిత్రగా భద్రపరచటం ఎలాగో సభ్య ప్రపంచానికి నేర్పాడు.

చారిత్రక సిద్ధాంతంలో ఇబ్నెఖుల్దూన్ చేసిన మార్పును గురించి చెబుతూ సుప్రసిద్ధ ఆంగ్ల చరిత్రకారుడు ఆర్‌నాల్డ్ ట్యాయిన్‌బీ ఇలా అంటారు. ఇబ్నెఖుల్దూన్ చరిత్రకు సంబంధించిన ఓ తత్వాన్ని సృష్టించాడు. నిస్సందేహంగా ఇది తనదైన తరహాలో అన్నిటికన్నా గొప్ప సాహితీ ప్రక్రియ. ఏ మేథ ఏ కాలంలో, ఏ స్థలంలో ఈ పని చేసినా అది ఘనకార్యమే అవుతుంది.

A Philosophy of history which is undoubtedly the greatest work of its kind that has ever yet been created by any mind in any time or place (9/148)[69]

అలాగే రాబర్ట్ ఫ్లింట్ (Robert Flint) కూడా అసాధారణమయిన మాటలో అతని ఔన్నత్యాన్ని అంగీకరించాడు. ఆయన ఇలా అన్నాడు : చరిత్ర సైద్ధాంతికుని హోదాలో అతనికి సాటిరాగలవారు ఏ యుగంలోనూ, ఏ దేశంలోనూ లేరు. ఆఖరికి అతని అనంతరం – మూడు వందల సంవత్సరాల తరువాత పుట్టిన వైకోగాని, ప్లాటో, అరిస్టాటిల్, ఆగస్టీన్‌లు గాని అతనితో తులతూగలేరు.

As a therist on history he had no equal in any age or country until vice appeard, more than three hundred years later. Ploto, Aristotle and Agastine were not his peers.[70]

ఇబ్నెఖుల్దూన్ గొప్పతనాన్ని గురించి ప్రొఫెసర్ హిటీ ఈ విధంగా వ్రాశారు :

ఇబ్నెఖుల్దూన్‌కు పేరు ప్రఖ్యాతులన్నీ ఆర్జించి పెట్టింది ఆయన వ్రాసిన పీఠికే. తన గ్రంథంలో ఆయన తొలిసారిగా చారిత్రక స్థితిగతులు సిద్ధాంతాన్నొకదాన్ని ప్రవేశపెట్టారు. అందులో గాలి, నీరు, భౌగోళిక వాస్తవాలు కూడా చోటుచేసుకున్నాయి. ఆధ్యాత్మిక, నైతిక శక్తులు కూడా చరిత్ర పై ప్రభావం చేస్తాయి. నిరూపించినవాడు ఇబ్నెఖుల్దూన్. జాతుల ఉత్థాన పతనాలతో ముడిపడి వున్న చట్టాలను నియమాలను క్రోడీకరించిన వ్యక్తిగా ఇబ్నెఖుల్దూన్ గురించి ఏమని చెప్పేది! ఆయన స్వయంగా ఆ పీఠికలో చెప్పినట్లు – అతన్ని 'ఆవిష్కరణల అయ్యా' అని అనవచ్చు. ఆయన చరిత్ర యొక్క నైజాన్ని, దానికి సంబంధించిన నిజమయిన సూత్రాలను కనిపెట్టాడు. కనీసం సోషియాలజీకి సంబంధించి నిజమయిన సూత్రాలను కనిపెట్టాడు. కనీసం సోషియాలజీకి సంబంధించినంతవరకు ఆయనే పితామహుడు. చరిత్రను ఇంత సమగ్రంగా, ఇంతటి తాత్విక దృష్టితో చూసిన అరబ్బు రచయితగాని, యూరోపియన్ రచయితగాని ఎవరూ లేడు. విమర్శకుల అభిప్రాయంలో ఇబ్నెఖుల్దూన్ ఇస్లాం ప్రసాదించిన అతి పెద్ద చారిత్రక తత్వవేత్త. అంతేకాదు, అన్ని కాలాల్లో జన్మించే వారిలో కెల్లా గొప్ప చారిత్రక తత్తవేత్తగా నిలిచిపోతాడాయన.

P.K. Hith, History of the Arabs, London 1970, P. 158 [71]

ఇబ్నెఖుల్దూన్ తన పీఠికలోని మొదటి భాగంలో సాధారణ సామూహికతను గురించి వివరించాడు. రెండవ మూడవ భాగాలలో రాజకీయ విషయాలను చర్చించారు. నాల్గవ భాగంలో పట్టణ జీవితం యొక్క సామాజికత్వాన్ని ఆరవ భాగంలో జనసమూహాలకు సంబంధించిన విషయాలను విశదీకరించాడు. ఇబ్నెఖుల్దూన్ చెప్పిన ప్రతిమాటా ప్రమాణబద్ధమైనది. ఆ విధంగా అతను పరపేక్ష రాజరికపు పరిధులను దాటి చాలా ముందు వెళ్ళిపోయాడు. అంటే యావత్తు జాతి యొక్క రాజకీయ, ఆర్థిక, విద్యా సాంస్కృతిక, మత, నైతిక విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని వ్రాసదే నిజమయిన చరిత్ర అని నిర్ద్వంద్వంగా ప్రకటించాడు.

అబ్దుర్రహ్మాన్ ఇబ్నెఖుల్దూన్ పుట్టేదాకా చరిత్ర అభివృద్ధి కుంటుపడిందని చరిత్ర పరిశోధకులు ఒప్పుకుంటారు. ఆధునిక చిత్ర అనే కళకు కొత్త ఊపిరిపోసినవాడు ఇబ్నెఖుల్దూన్. మరయితే ఇబ్నెఖుల్దూన్‌కు ఇదెలా సాధ్యమయిందన్నది ప్రశ్న. ఎవరికీ ప్రాప్తం కాని ఒక అద్భుత వస్తువు అతనికి లభించి ఉండాలి! నిజమే ఇతర చరిత్రకారులు ఇస్లాం విప్లవానికి మనుపు ప్రభావించారు. కాగా, ఇబ్నెఖుల్దూన్ ఇస్లాం యొక్క ప్రతిభా వ్యుత్పత్తి కనుకనే అతను ఇబ్నెఖుల్దూన్ ఇబ్నెఖుల్దూనే అని అనిపించుకున్నాడు.

చరిత్ర అనే కళ అప్పటి వరకూ ప్రగతి సాధించకుండా అడ్డుపడిన వస్తువు ఏది? అని ప్రశ్నించుకుంటే మళ్ళీ అదే సమాధానం వస్తుంది. 'షిర్క్' అని. ఇస్లాంకు పూర్వం ఉన్న కాలమంతా దైవాంశసంభూతులైన రాజుల కాలం. కొంత మంది రాజులైతే సాక్షాత్తూ తామే దైవమని చెప్పుకునేవారు. కాబట్టి ప్రజలు తమను పూజించాలని ఆదేశించేవారు. పూజలు అందుకునేవారు. మరికొందరు రాజులు తమను దైవస్వరూపులుగా చాటుకునేవారు. దైవత్వంలో తమను భాగస్వామ్యం ఉందని సగర్వంగా ప్రకటించి ప్రజల పై పరపేక్ష రాచరికం చెలాయించేవారు. ఇంకా కొందరు రాజులు తమను తాము దైవ స్వరూపులుగా చెప్పుకోకపోయినప్పటికీ క్రియాత్మకంగా మాత్రం తిరుగులేని అధికారం చెలాయిస్తూ ప్రజలనోటికి తాళం వేసి ఉంచేవారు (Eb-V/ 816)[72].

పరిస్థితుల ఈ స్వరూపాన్ని ఇస్లాం మార్చివేసింది. ఏకేశ్వరోపాసన (తౌహీద్) ప్రాతిపదికగా ఇస్లాం ఒక అద్భుత విప్లవం తీసుకువచ్చింది. అందులో రాజు – రాజేతరుడు అనే తారతమ్యం సమసిపోయింది. మానవులంతా సమానంగా – ఒక్క ఆదం హవ్వాల జంట యొక్క సంతానంగా – ఖరారయ్యారు. మానవ సమానత్వంతో కూడిన ఈ విప్లవం వచ్చిన మీదటే ఒక ఇబ్నెఖుల్దూన్ పుట్టాడు. "రాజు" నే ప్రధానాంశంగా ఉ

ంచుకుని ఆలోచించాలనే మనస్తత్వానికి స్వస్తి చెప్పి సామాన్య ప్రజానీకాన్ని ముందు పెట్టుకుని ఆలోచించాలని ఆ తరువాతే చరిత్రను వ్రాయటానికి ఉపక్రమించాలని చెప్పారు.

ఇస్లాం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) కుమారుడు ఇబ్రహీం మదీనాలో పుట్టాడు. ఏడాదిన్నర వయస్సులో షవ్వాల్ నెల 10వ ఏట హిబ్రీ (క్రీ.శ. 632)లో ఆ అబ్బాయి చనిపోయాడు. యాదృచ్ఛికంగా ఆ రోజే సూర్యగ్రహణం పట్టింది. ప్రాచీన కాలపు మూఢనమ్మకం ప్రకారం ఒక చక్రవర్తికి గాని, మరెవరన్నా ఒక గొప్ప వ్యక్తికి గాని ఆపద సమయం దాపురిస్తే సూర్యగ్రహణమో, చంద్రగ్రహణమో జరుగుతుందని ప్రజలు అనుకునేవారు. మహనీయుల దు:ఖంలో ఆకాశం కూడా పాలుపంచుకుంటుందని, సంతాపం ప్రకటిస్తుందనీ విశ్వసించేవారు. ఆ కాలంలో ఇస్లాం ప్రవక్త (స) స్థాయి కూడా అరబ్బు చక్రవరికన్నా తక్కువకాదు. అందుకే ప్రవక్త గారికి కుమారుని మరణం పై సూర్యుడు కూడా తన శోకాన్ని వ్యక్తం చేస్తున్నాడని మదీనాలోకి కొంతమంది ముస్లింలు చెప్పుకున్నారు.

ఈ విషయం మహాప్రవక్త (స)కు తెలియగానే దాన్ని ఖండించారు. ఈ విషయానికి సంబంధించి హదీకు గ్రంధాలలో అనేక ఉల్లేఖనాలు లభిస్తాయి. ఉదాహరణకు ఒక ఉల్లేఖనం ఇలా ఉంది :

ఒకనాడు మహాప్రవక్త (స అసం) వడివడిగా మజిద్ వైపుకు వచ్చారు. ఆ సమయంలో సూర్యగ్రహణం పట్టి ఉంది. వీడే దాకా ఆయన (స) సమాజ్ చేస్తూ ఉన్నారు. తరువాత ఆయన ఇలా ప్రబోధించారు : "భూభాగం పై నున్న గొప్ప వాళ్ళలో ఎవరయినా చనిపోతే సూర్యగ్రహణమో, చంద్రగ్రహణమో అవుతుందని అజ్ఞాన కాలపు మనుషులు అనేవారు. కాని వాస్తవానికి సూర్యగ్రహణానికయినా, చంద్రగ్రహణానికయినా మనుషుల జీవస్మరణాలతో ఎలాంటి సంబంధం లేదు. ఇవి రెండూ సర్వేశ్వరుడి చేత సృష్టించబడిన వాటిలో రెండు సృష్టితాలు మాత్రమే. అల్లాహ్ తన సృష్టితాల్లో తాను కోరినదాన్ని చేస్తాడు. కాబట్టి ఆ రెండింటిలో ఏ ఒక్కదానికయినా సరే గ్రహణం పట్టినట్లయితే అది వీడేదాకా లేక అల్లాహ్ ఏదన్నా ప్రస్ఫుటం చేసేదాకా మీరు నమాజ్ చేయండి.[73]

ప్రాచీన కాలపు పరిపాలకులు ప్రజల ఈ మూఢనమ్మకాలకు సంరక్షకులుగా ఉండేవారు. ప్రజలు ఎల్లకాలం అలాంటి వాటి వల్ల భక్త ప్రవత్తులు కలిగి ఉండాలని అభిలాషించేవారు. సుపరిచితచరిత్రలో ఇలాంటి మూఢ నమ్మకాలను ఖండించి, వాటిని నిర్హేతుకమైనవిగా ఖరారు చేసిన మొట్టమొదటి పాలకులు ఇస్లాం ప్రవక్త (స) మాత్రమే. ఈ విధంగా ఆయన మనిషికి ఒక కొత్త ఆలోచనా సరళిని అందజేశారు. మనిషి మనిషికి మధ్య గల వ్యత్యాసాలను ఆయన మూలంగా ఆలోచనాపరంగానూ, జ్ఞానం రీత్యాను నిర్మూలించారు. ఏ మూఢ నమ్మకాల మూలంగానయితే మనుషుల మధ్య నిమ్నోన్నతా భావాలు పుట్టెవో వాటిని సమూలంగా పెకలించివేశారు.

అరేబియా ప్రాంతమంతా ఇస్లాం ఆధిపత్యంలోకి వచ్చేసిన తరువాత ఇస్లాం ప్రవక్త (స అసం) తన చివరకాలంలో లక్షా పాతికవేలమంది సహచరులతో కలిసి హజ్ చేశారు. ఆ హజ్ యాత్ర సందర్భంగా ఆయన (స) అరఫాత్ మైదానంలో చరిత్రాత్మకమయిన ఉపన్యాసం ఇచ్చారు. ఆ ఉపన్యాసమే అంతిమహజ్ ప్రసంగంగా పిలువబడుతుంది.

అరబ్బు పాలకుని హోదాలో ఆయన చేసిన ఆ ప్రసంగం సమస్తనివాళికి సంవిధానం లాంటిది. ఆయన ఇలా ఉద్ఘోషించారు : "ప్రజలారా! వినండి. మానవులంతా ఒకే పురుషుడు మరియు ఒకే స్త్రీ ద్వారా పుట్టించబడ్డారు. వారి మధ్య బాహ్యంగా కనిపించే వ్యత్యాసం కేవలం గుర్తుకొరకే.ఒకరికొకరు గుర్తుపట్టడం కోసమే. మీలో అందరికన్నా అధికంగా అల్లాహ్‌కు భయపడేవాడే అల్లాహ్ సన్నిధిలో అందరికన్నా ఆచరణీయుడు.

ఏ అరబ్బుకూ మరే అరబ్బేతరుని పై ఎలాంటి ప్రాధాన్యతా లేదు. అలాగే ఏ అరబ్బేతరునికీ అరబ్బు పై అధిక్యత లేదు. ఏ నల్లవానికీ తెల్లవానిపైన, తెల్లవానికి నల్లవానిపైన ఎలాంటి ప్రాముఖ్యం లేదు. ప్రాధాన్యతకు గీటురాయి తఖ్వా (దైవభీతి) అని తెలుసుకోండి."

తాయన ఇంకా ఇలా అన్నారు : "ఆలకించండి – అజ్ఞానంతో కూడిన ప్రతి మాటా, ప్రతి వ్యవహారం నా పాదాల క్రింద నలిపివేయబడింది. ఈ విధంగా చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒక పరిపాలకుడు మానవుల మధ్యనున్న కృత్రిమ హెచ్చుతగ్గు భావనలను, అన్ని రకాల వివక్షలను ఆచరణాత్మకంగా అంతమొందించాడు.

ఆ పైన మానవ ప్రపంచంలో ఓ క్రొత్త నాగరికత పుట్టింది. అందులో మానవులంతా సమాన స్థాయిని పొందారు. మహాప్రవక్త (స అసం) అనంతరం ముస్లిం జగత్తుకు పరిపాలకులైనవారు – వారు ప్రాచీన జనావాసాల సువిశాల భాగాలకు పరిపాలకులైన – గాంధీజీ మాటల్లో మాత్రం ప్రజల మధ్య ఫకీరులుగా ఉండేవారు.

Through they (Abubakr and Umar) were mestion of vast empire, yet they lived the life of pam pers.

ఈ విప్లవం ఎంత శక్తివంతమైందంటే – తరువాత కాలంలో పరిపాలనా ఈ వ్యవస్థలో చెరుగులు చోటు చేసుకుని "ఖలీ ఫాలు" "సుల్తాను"లు లాగా మారిపోయినప్పటికీ వారు ఇస్లామీయ సంస్కృతీ నాగరికతల ప్రభావానికి లొంగి ఉండేవారు. ఎంతచెడ్డా వారు ప్రాచీన కాలపు నిరాంకుశ రాజుల్లా మాత్రం మసలేవారు కారు. దీనికి సంబంధించి ఇస్లామీయ చరిత్రలో అసంఖ్యాకమయిన దృష్టాంతాలు లభిస్తాయి. మచ్చుకు ఒక సంఘటనను మేమిక్కడ ఉదహరిస్తున్నాము :

సుల్తాన్ అబ్దుర్రహ్మాన్ – 2 (హిజ్రీ 176–238) ముస్లిం స్పెయిన్‌లో నిరాంకుశ అధికారం చెలాయించినవాడు. అతను "అజ్జహ్రా" పేరుతో ఒక రాజప్రాసాదం కట్టించాడు. అది ఎంత పెద్ద కట్టడమంటే దాన్ని కేవలం ప్రాసాదం అంటే సరిపోదు.  ఒకసారి ఈ సుల్తాన్ – రమ్‌జాన్ మాసంలో –ఒక ఉపవాసం నాగా చేశాడు. తగు కారణం లేకుండానే అతను ఉపవాసాన్ని వదిలిపెట్టాడు. అయితే అతను ఒక సార్వభౌమాధికారి అయి ఉండి కూడా వదిలిపెట్టాడు. అయితే అతను ఒక సార్వభౌమాధికారి అయి ఉండి కూడా చట్టం నుండి తనను మినహాయించుకునే సాహసానికి ఒడిగట్టలేదు. ఖుర్తుజాకు చెందిన ఉలమాలను (పండితులను) దర్బారుకు ఆహ్వానించి తన వృత్తాంతాన్ని వివరించాడు. ఆ విషయంలో ధార్మిక తీర్పు (ఫత్వా)ను కోరాడు.

ఆ పండితుల సమావేశంలో ఇమామ్ యహ్యా కూడా ఉన్నారు. విషయమంతా విని ఇమామ్ యహ్యా ఇలా తీర్పు ఇచ్చారు : "చక్రవర్తి తాను చేసి అపరాధానికి గాను పరిహారంగా రెండు నెలల పాటు నిరంతరాయంగా ఉపవాసం పాటించాలి." తీర్పు వినపించి ఆయన బయటకు రాగానే మరో పండింతుడు ఆయన్ని ఉద్దేశ్యించి, "మహాశయా! పాపపరిహారంగా 60 మంది  నిరుపేదలకు అన్నం పెట్టే ఆదేశం కూడా షరీఅత్‌లో ఉంది కాదా! 60 రోజుల పాటు ఉపవాసం పాటించాలనే నిర్ణయాన్నే మీరెందుకు వినిపించారు? చక్రవర్తి ఒకేసారి 60 మంది బీదసాదలకు అన్నం పెట్టేస్తే ఆ సమస్య పరిష్కారమైపోయేది కదా" అని నిలదీయగా, ఇమామ్ యహ్యా ఆ పండితుని వంక తీక్షణంగా చూసి ఇలా సమాధానమిచ్చారు : '60 మంది పేదవారికి అన్నం పెట్టడం రాజులకు కష్టమేమీ కాదు. కాబట్టి అది వారికి తగిన శిక్ష కాబోదు". సుల్తాన్ అబ్దుర్రహ్మాన్ ఇమామ్ యహ్యా తీర్పును శిరసావహిస్తూ నాగలేకుండా 60 రోజులపాటు నిరంతరం ఉపవాసాలున్నాడు. ఈ తీర్పుపట్ల అతను ఏ మాత్రం తీవ్రంగా స్పందించలేదని స్పెయిన్ చరిత్ర చెబుతోంది. ఆఖరికి ఇమామ్ యహ్యాను కూడా

పదవీచ్యుతుడ్ని చేయలేదు. (హుకుంరాన్ ముసల్మాన్ : పేజి – 415)[74].

ఇదీ ఇస్లాం తెచ్చిన విప్లవ ప్రభావం ! ఆ విప్లవం రాజు ప్రజల మధ్యనున్న వ్యత్యాసాన్ని అంత మొందించింది. ఏ మనిషీ తాను మరో మనిషికన్నా అధికుణ్ణి అని భావించడానికి ఆస్కారంలేని సమతాభావాన్ని అది సృజించింది. తాను ఇతర మానవుల కన్నా అధికుణ్ణి అని ప్రకటించుకోవడానికి ఏ రోజూ సాహిసించలేక పోయేవాడు. ఏ సుల్తాను కూడా తనకు శాసనానికి అతీతుడుగా ఊహించలేకపోయేవాడు.

కాగా, ఇస్లాంకు పూర్వం పరిస్థితి తద్భిన్నంగా ఉండేది. సామాన్య మానవుల కన్నా రాజుగారి స్థాయి అత్యున్నతమన్నది తిరుగులేని సత్యంగా ఉండేది. ఉదాహరణకు ఇస్లాం ప్రవక్త (స అసం)కు సమకాలియుడైన రోమ్ చక్రవర్తి హరక్లియన్ (Herachions) తాను క్రైస్తవమతుస్థుణ్ణి అని చెప్పుకుంటూనే మేనకోడల్ని పెళ్ళి చేసుకున్నాడు. చూడబోతే క్రైస్తవ మతాచారం ప్రకారం అది చట్టవిరుద్ధం.

He had married his niece, Martina, thus offending the religious scruples of many of his subjects, who riewed his second marriage as incestuous (8/782)[75].

ఈ దాంపత్య జీవితం నిషిద్ధమని, షరీఅత్‌కు విరుద్ధమని ప్రజలకు తెలుసు. అయినా ప్రజలంతా నోరుమూసుకుని గమ్మున ఉండిపోయారు. కారణం? ‘హెరక్లియస్’ ఒక రాజు.రాజు తాను కోరినది చేయగలడు! సాధారణ మానవుడితో అతన్ని సరిపోల్చడానికి వీల్లేదు.

వెనుకటి కాలంలోని మూఢనమ్మకాల కారణంగా రాజులకు, రాజవంశీయులకు అసాధారణమయిన హక్కులు, అధికారులున్నాయన్న విషయాన్ని ప్రజలు గుడ్డిగా నమ్మేసేవారు. రాజులు తమకన్నా ఉన్నత జీవులని వారు భావించేవారు. స్వయంగా రాజులు కూడా ప్రత్యేకమయిన పూజా పురస్కారాలు, యాగాలు చేసి తాము ఇతరులకన్నా అధికులమన్న భావనను ప్రజల్లో కలిగించేవారు. అనంతమయిన విశ్వ వ్యవస్థలో దేవుడికి ఎంత ఉన్నత స్థానముందో అంతటి గొప్ప స్థానం ఒక రాజ్య పరిధిలో రాజుకు కూడా లభించేది.

ఈ పోకడల మూలంగా చరిత్ర నిర్మాణ ప్రక్రియ దుష్ప్రభావానికి లోనైపోయింది. అది కేవలం రాజుల చరితంగా మాత్రమే మిగిలిపోయింది.

అరేబియాలోనూ, ఇతర దేశాలలోనూ ఇస్లాం అధికారంలోకి వచ్చిన మీదట అది ఏ విధంగానయితే సూర్య చంద్రులను దైవిక పీఠం నుంచి తొలగించిందో అదే విధంగా అది రాజులను కూడా దైవాంశ సంభూత స్థానం నుంచి నెట్టి వేసింది. రాజులు కూడా ఇతర మానవుల్లాంటి వారేనన్న విషయం సర్వత్రా వెల్లడి కాసాగింది.

ఇస్లామీయ విప్లవ ప్రభావం ఆసియా, ఆఫ్రికా ఖండాలలోనూ, ఐరోపాలోకి అనేక ప్రాంతాలలోనూ క్రమక్రమంగా వ్యాపించసాగింది. తద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఒక కొత్త వాతావరణం ఏర్పడసాగింది. ప్రజల ఆలోచనలు కొత్తపుంతలు తొక్కసాగాయి. రాజ కేంద్ర అన్న మనస్తాపం అంతరించసాగింది. దాని స్థానంలో మనిషి ప్రధానాంశం అయ్యాడు. చరిత్ర శాస్త్రం దృష్ట్యా ఈ లోచనకు సూత్రధారి అబ్దుర్రహ్మాన్ ఇబ్నెఖుల్దూన్ అనాలి. ఈయన చరిత్ర పై వినూత్న శైలిలో పుస్తకం రాయటం మొదలెట్టాడు. ఆ పుస్తకం యొక్క సంక్షిప్త నామం “కితాబుల్ అబర్” పూర్తి పేరు – “కితాబుల్ అభర్ వ దీవానుల్ ముబ్తదావుల్ ఖబర్ ఫీ అయ్యాముల్, అరబ్ వల్ అజమ్ వల్ బర్బర్ వమన్ ఆసిర్ హమ్ మిన్ జాయిల్ సుల్తాన్ అల్ అక్బర్.

ఆ గ్రంథంలో అతను చిత్రనిర్మాణకళ గురించి వివరంగా ఒక పీఠిక వ్రాశాడు. ఆ పీఠిక ఆ గ్రంథం కన్నా ఎక్కువ ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. అందుకే అది “ఇబ్నెఖుల్దూన్ పీఠిక” పేరుతో అనేక భాషల్లో అనేకసార్లు అచ్చువేయబడింది.

ఇబ్నెఖుల్దూన్ శిష్యుడు అల్ ముఖ్రేజి. ఇతను కూడా ప్రముఖ చరిత్రకారుడే. ఇబ్నెఖుల్దూన్ 15వ శతాబ్దిలో ఈజిప్టు మేధావులను అమితంగా ప్రభావితం చేశాడు. అవని తదనంతరం అనేక ముస్లిం రాజ్యాలలో అతని చరిత్ర శైలి వ్యాప్తి చెందింది. క్రీ.శ. 1860–70 మధ్య కాలంలో ఇబ్నెఖుల్దూన్ పీఠిక ఫ్రెంచి భాషలో పూర్తిగా అనువదించబడి ముద్రించబడింది. ఆ విధంగా ఇబ్నెఖుల్దూన్ చారిత్రక భావనలు ఐరోపాలు వికసించాయి యూరోపియన్లు అతని భావాలకు బ్రహ్మరథం పట్టారు. ఆ తరువాత వైకో మరియు ఇతర పాశ్చాత్య చరిత్రకారులు జన్మించి ఇబ్నెఖుల్దూన్ అడుగుజాడల్లో తమ కృషిని ముందుకు సాగించాదరు. వారి కృషి ఫలితంగా 'ఆధునిక చరిత్ర శాస్త్రం' అనే ఒక వస్తువు ఉనికిలోకి వచ్చింది.

# నాల్గవ అధ్యాయం

## మానవ సమానత్వం

మేధావులు, తత్వవేత్తలు తరతరాలుగా కన్న కల ఇది! కాని ఈ కలను చరిత్రలో నిజం చేసి చూపిన మొట్టమొదటి వ్యక్తి ఇస్లాం ప్రవక్త (సల్లలాహు అలైహి వసల్లం) మాత్రమే. ఆయన తీసుకువచ్చాక ఇస్లామీయ విప్లవం మూలంగానే చరిత్రలో ప్రప్రథమంగా మానవ సమానతలు క్రియాత్మకంగా నెలకొన్నాయి. నిజాయితీపరుడైన పండితులంతా ఈ విషయాన్ని అంగీకరించారు. ఉదాహరణకు స్వామి వివేకానందుడు తన లేఖ (నెంబరు : 175)లో ఇలా అభిప్రాయపడ్డారు : "నాకు తెలిసినంతవరకు ఏమతమయినా, ఎప్పుడయినా క్రియాత్మకంగా చెప్పుకోదగ్గ సమాన స్థాయికి చేరుకోదగలిగిందంటే అది ఇస్లామే – కేవలం ఇస్లాం మాత్రమే".

My experience is that if ever any religion approached to this equality in an appreciable manner, it is Isalam and alone.[76]

ఈ చారిత్రక వినాయింపుకు కూడా బహుదైవారాధనే మూలకారణం జీవితపు అనేక రంగాలలో అవరోధంగా నిలిచివున్న ఈ బహుదైవారాధన (షిర్క్) మానవుల మధ్య అసమానతల్ని నిలబెట్టింది. ఏకేశ్వరోపాసనా భావం ప్రబలి ప్రజల్లోని అసమానతలను రూపుమాపింది.

వాస్తవమేమంటే మానవుల మధ్య సహజసిద్ధంగానే కొన్ని వ్యత్యాసాలుంటాయి. ఉదాహరణకు కొందరు నల్లవారుగా ఉంటే కొందరు తెల్లవారుగా ఉంటారు. ఒకరు ధనికుడైతే ఇంకొకరు బీదవాడుగా ఉంటాడు. ఒక పాలకుడైతే మరొకడు పాలితుడుగా ఉంటాడు. ఖుర్ ఆన్ ప్రకారం (అల్ హుజ్రాత్ : 13) ఈ వ్యత్యాసం పరస్పర పరిచయం కొరకే గాని విచక్షణ (లేక వివక్ష కొరకు కానేకాదు. ఈ వ్యత్యాసం వర్గీకరణ కారణమే కాదు –ప్రాపంచిక వ్యవస్థ సక్రమమైన రీతిలో నడపటానికే మాత్రమే ఇలా చేయబడింది. ఒకరిని అధికులుగానూ, ఇంకొకరిని అధములుగానూ చూపటం దీని ఉద్దేశ్యం ఎంత మాత్రం కాదు – ప్రాపంచిక కార్యకలాపాలు సవ్యంగా సాగటానికి మాత్రమే ఇలా చేయబడింది. సహజమయిన ఈ వ్యత్యాసాలే గనక లేకపోతే ధరణిలో మానన మనుగడ సంతోషదాయకంగా కొనసాగలేదు.

పూర్వకాలంలో బహుదైవోపాసనా ప్రభావంతో పుట్టిన మూఢనమ్మకాలు ఏ విధంగానయితే ప్రకృతి ప్రసాదితమయిన వస్తువులను విషయంలో అవాస్తవికమయిన సిద్ధాంతాలకు ప్రేరణనిచ్చాయో అదే విధంగా అవి మనుషుల విషయంలో కూడా ప్రపంచమంతటా – అర్ధరహితమయిన కాల్పనిక సిద్ధాంతాలకు దోహదకారి అయ్యాయి. కాల చక్రంలో అవి మరింత పటిష్టమై జాతుల ఆచార సాంప్రదాయాలలో అంతర్లీనమైపోయాయి. తద్వారానే నిమ్నోన్నతా భేదభావాల విశ్వాసం పుట్టింది. వర్ణ వ్యవస్థ ఉనికిలోకి వచ్చింది. కొంత మంది దేవుని శిరస్సు నుండి పుట్టగా మరికొందరు దేవుని పాదాల నుండి పుట్టుకొచ్చారనే నమ్మకం ఒకటి వ్యాపించసాగింది. ఆ విధంగా అగ్రవర్ణాలు, తక్కువ కులం వారు అన్న భేదం ఏర్పడింది. అలాగే రాజులు దేవతలు సంతానం అని, రాజుల సేవ కోసమే సామాన్య మానవులున్నారనే నమ్మకం కూడా సామాజిక వ్యవస్థలో వ్రేళ్లూనుకోసాగింది. కొందరు పుట్టుకతోనే అధికులని, మరికొందరు జన్మత: అల్పులని కొన్ని సమాజాల్లో విశదీకరించుకోవటం జరిగింది.

ఈ భేదభావాలు, అసమానతలు బహుదైవారాధనతో కూడిన వాతావరణంలో బలంగా నాటుకుపోయాయి. శతబ్దాల తరబడి ఇదొక పరంపరగా మారిపోయింది. రాత్రిపూట చీకటి అలుముకోవటం, పగటిపూట వెలుతురు ప్రసరించటం ఎంత సత్యమో మానవ సమాజాల్లో నిమ్నోన్నతలు కూడా అంతే సత్యమని, ఇదొక తిరుగులేని శాసనమని తీర్మానించుకోవటం జరిగింది.

ఇలాంటి పరిస్థితుల్లో మానవ సమానత్వమనే కలను నిజం చేసి చూపాలంటే బహుదైవారాధన మరియు మూఢ నమ్మకాలతో కూడిన వాతావరణాన్ని మార్చివేయటం అవశ్యం. కాని వేలాదిమంది ప్రవక్తలు వచ్చినా ఈ వాతావరణం మారలేదు. ఇస్లాం ప్రవక్త మహమ్మద్ 'అంతిమ ప్రవక్త' అయిన కారణంగా ఆయన (స) ఈ వాతావారణాన్ని సమూలంగా మార్చివేయటం తప్పనిసరి అయి ఉండింది. అందుకే అల్లాహ్ ఆయనకు ప్రత్యేకంగా తోడ్పడ్డాడు. దైవ సహాయంతోనూ, సహచరుల తోడ్పాటుతోనూ ఆయన (స అసం) భావ విప్లవం తీసుకువచ్చారు. ఆ విప్లవాన్ని ప్రపంచ స్థాయి విప్లవంగా మలిచారు. తద్వారా బహుదైవోపాసనాప్రధానమయిన వ్యవస్థను కూకటివ్రేళ్ళతో పెకలించివేశారు. దాంతో అసమానతల సిద్ధాంతానికి చావుదెబ్బ తగిలింది.

అరేబియాలో బహుదైవోపాసనా వ్యవస్థను కుప్పకూల్చిన మీదట అంతిమ దైవ ప్రవక్త (స అసం) తన అంతిమ హజ్ యాత్ర సందర్భంగా అనుయాయులను ఉద్దేశ్యించి చేసిన ప్రసంగంలోని కొన్ని వాక్యాలు ఇలా ఉన్నాయి.

అరబ్బునికి, అరబ్బేతరుని పై గాని, అరబ్బేతరునికి అరబ్బు పై గాని ఎలాంటి ఆధిక్యతా లేదు. ఒక నల్లవానికి తెల్లవాని పై గాని, తెల్లవానికి నల్ల వాని పై ఎలాంటి ప్రాధాన్యత లేదు. వినండి ! మీరంతా అదం బిడ్డలు. ఆదం మట్టితో చేయబడ్డారు.[77]

మహాప్రవక్త (స అసం) చేసిన ఈ ప్రకటన కేవలం ఒక హితబోధ" మాత్రమే కాదు. అది ప్రభుత్వం తరపున గావించబడిన ఒక విధానపరమయిన ప్రకటన - ఒక ఆదేశం. 'చేయాల్సిందేమిటీ అనే దానికన్నా 'చేసిందేమిటి?' అనే దానికి ఆ ప్రకటన ప్రాముఖ్యమిస్తుంది. అందుకే ఒక వైపు ఈ ప్రకటన కాగానే మరోవైపు అది తు.చ. తప్పకుండా ఆచరణలో పెట్టబడింది. మానవుల మధ్య నున్న భేదభావాల కృత్రిమ గాథలన్నీ కుప్పకూలిపోసాగాయి. మానవత ఓ కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టింది. అక్కడ ఎలాంటి నిమ్నోన్నతలు లేవు. అక్కడ నైతిక గుణాల ఆధారంగా మనిషికి స్థానం ప్రాప్తమవుతుందేగాని వంశం, వర్ణం దృష్ట్యా కాదు.

## ఒక సంఘటన

పూర్వ కాలంలో ఒక వ్యక్తి సామాజిక అన్యాయానికి గురైనప్పుడు అది తలరాత అని అనుకుని ఊరుకునేవాడు. కాని హజ్రత్ ఉమర్ (రజ) పరిపాలనా కాలంలో జరిగిన ఒక సంఘటనతో చరిత్రగతి మారిపోయింది. ఈజిప్టుకు చెందిన ముస్లిం గవర్నర్ (ఉమరవ్ బిన్ ఆఫ్) కుమారుడు ఒక ఖైధిని కొరడాతో కొడతాడు. కొట్టింది గాకుండా అతని ఆత్మగౌరవానికి దెబ్బతగిలే మాటలు కూడా అంటాడు. ఆ వ్యక్తి ఈజిప్టు నుంచి మదీనాకు వచ్చి రెండవ ఖలీఫా (రజ)కు జరిగినందంతా విన్నవించుకుంటాడు. రెండవ ఖలీఫా హజ్రత్ ఉమర్ (రజి) తక్షణం తమ మనిషిని ఈజిప్టుకు పంపిస్తూ, ఈజిప్టు గవర్నరును, అతని కుమారుడ్ని ఉన్న పళంగా పిలుచుకురమ్మని ఆదేశించారు.

తండ్రీకొడుకులిరువురూ మదీనాలో హాజరు పరచబడ్డారు. ఖలీఫాగారు ఖబ్తీని పిలిచి 'ఇతనేనా నిన్ను కొరడాతో కొట్టింది"? అని అడిగారు. 'అవును' అన్నాడా వ్యక్తి. ఆ వ్యక్తి చేతికి కొరడా అందించి "గౌరవనీయుని కొడుకును కొట్టు" అని ఆదేశించారు. కసితీరా కొట్టాడు ఖబ్తీ. "ఇతని తండ్రి - ఉమరవ్ బిన్ ఆస్‌కి కూడా కొట్టు. ఎందుకంటే ఈయన అండదండలు చూసుకునే ఆయన ముద్దుల కొడుకు నిన్ను కొట్టింది?!" అన్నారు ఖలీఫా హజ్రత్ ఉమర్. కాని ఖబ్తీ అందుకు సమ్మతించలేదు. అక్కరలేదు. నన్ను కొట్టి అవమానించినవాడిని నేను కొట్టాను. అంతకన్న ఎక్కువ పగ తీర్చుకోవాల్సిన అవసరం నాకు లేదు' అంటాడు.

ఇందతా అయినాక హజ్రత్ ఉమర్, ఈజిప్టు గవర్నరును ఉద్దేశ్యించి ఇలా అన్నారు : "ఉమరవ్! నువ్వు ప్రజల్ని ఎప్పట్నుంచి బానిసలుగా చేసుకున్నావు?" చూడబోతే వాళ్ళ తల్లులు వాళ్ళని స్వతంత్రులుగా కన్నారు.

మహాప్రవక్త మరియు ఆయన అనుయాయుల చేరతీయబడిన ఈ విప్లవం యావత్తు జగత్తులోని నిమ్నోన్నతల గోడల్ని కూల్చివేసింది. మానవ సమానతల నవయుగం ప్రారంభమయింది. అదే ఆధునిక ప్రజా స్వామ్యానికి నాందీ వాచకమయింది.

ప్రాచీన కాలపు ప్రభుత్వాలు మూఢనమ్మకాల పై బహుదైవోపాసనా విశ్వాసాలపై నడిచేవి. ప్రజలు సూర్య చంద్రులను పూజించేవారు. తాము ఆ దేవతల సంతానమని రాజులు ప్రజలను నమ్మించేవారు. ఈ నమ్మకాల నుండే సూర్యవంశం, చంద్రవంశాలు పుట్టుకువచ్చాయి. ఈ విధంగా పూర్వకాలపు రాజులు ఇలాంటి మూఢవిశ్వాసాలకు మరింత ఊతమిచ్చి ప్రజాబాహుళ్యంలో వాటికి ఆదరణ లభించేలా చూసేవారు. చక్రవర్తులు మరణిస్తే సూర్యగ్రహణమో, చంద్రగ్రహణమో పడుతుందని నమ్మబలికేవారు. ఆ విధంగా ప్రజల్లో తమ యెడల గౌరవాభిమానాలు, భక్తీ విశ్వాసాలు కలగాలని రాజులు కోరుకునే వారు. ఈ లక్ష్యమే గనక నెరవేరితే తమ రాజ్యాధికారానికి ఎలాంటి ఢోకా ఉండబోదని అనుకునేవారు.

ఈ విధంగా ప్రాచీన కాలపు పరిపాలకులు బహు దైవారాధనా భావాల మూఢనమ్మకాల పరిపోషకులుగా వ్యవహరించేవారన్నమాట! మహాప్రవక్త మహమ్మద్ (స అసం) పరిపాలకులై సూర్యచంద్రులు కూడా సృష్టించబడినవేనని, వాటికి గ్రహణం పట్టడం – సహజమని, అది ఏ మనిషి ఔన్నత్యానికీ తార్కాణం కాదని నిర్వంద్వంగా ప్రకటించటంతో మూఢనమ్మకాల వ్రేళ్ళు తెగిపోయాయి. ప్రకృతి వస్తువులను 'పవిత్ర' దృష్టితో చూసే ఆలోచనలకు బ్రేకు పడగానే నవలోకానికి శుభారంభం జరిగింది. సూర్యచంద్రులు, నక్షత్రాదులను వాస్తవిక దృష్టితో చూడటం ప్రజలకు అలవాటైపోయింది. దాన్నే ప్రస్తుత కాలంలో 'సైన్సు' అని అంటున్నాము.

మహాప్రవక్త మహమ్మద్ (స అసం) ద్వారా మానవాళికి లభించింది ఇదొక్కటే కాదు, చాలా ఉన్నాయి. ఆయన మానవాళికి అందజేసిన దైవగ్రంథంలో నొక్కి వక్కాణించబడింది – భూమ్యాకాశాల్లో సమస్త వస్తువులు మానవునికి దారాదత్తం చేయబడ్డాయని దాంతో, ఆ వస్తువులను జయించి వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలన్న ఆలోచన మానవుడికి కలిగింది. ఇంకా, అటువంటి వస్తువులు ముందు భక్తిశ్రద్ధలతో తలవంచటం తన స్థాయికి ఎంత మాత్రం శోభించదని కూడా మానవుడు తెలుసుకున్నాడు.

## నవయుగనిర్మాణం

మహాప్రవక్త మహమ్మద్ (స అసం) అందజేసిన ధర్మాల్ని అరబ్బులోకి ప్రజలంతా స్వీకరించారు. ఆ తరువాత అది (ఇస్లాం) ఆశ్చర్యకరమయిన రీతిలో వ్యాపించసాగింది. ఒక్క శతాబ్దం కన్నా తక్కువ వ్యవధిలోనే అది ఆసియా, ఆఫ్రికాలకు జయించడమే గాక ఐరోపాలో కాలు మోపింది. అమెరికా ఖండాన్ని వదిలి మిగిలిన దేశాలన్నిటి పైనా సముద్రాల పైనా ఇస్లాం అనుయాయూల ఆధిపత్యం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కొనసాగింది.

ఈ పరంపర వెయ్యి సంవత్సరాల దాకా కొనసాగింది. నైజీరియాలోని సూకూతో ఖిలాఫత్ మొదలుకుని ఇండోనేసియాలోని ముస్లిం సుల్తానుల వరకు, టర్కీలోని ఉస్మానీ ఖిలాఫత్ మొదలుకుని ఇండోనేషియాలోని ముస్లిం సుల్తానుల వరకు, టర్కీలోని ఉస్మానీ ఖిలాపత్ గావించుతూ భారతదేశంలో మొఘల్ చక్రవర్తుల వరకు ఒక మహాసామ్రాజ్యం ఏర్పడింది. ఆ సామ్రాజ్యం నేడున్న జాతి, వర్గాల పరిమితులకు అతీతమైనది. ఆయా ప్రదేశాలన్నిటిలోనూ ముస్లింలు వ్యాపారమిత్తం, విద్యా నిమిత్తం, మరితర ఆశయాల ప్రాప్తి కోసం స్వేచ్ఛగా తిరిగేవారు.

క్రీ.శ. 14వ శతాబ్దిలో ఇబ్నెబతూత దాదాపు 75 వేల మైళ్ళదూరం ప్రయాణం చేయగలిగాడు. అతను ఏదశమేగినా తనను ఒక అపరిచితగా వ్యక్తిగా వూహించలేకపోయాడు. అతనెక్కడికెళ్ళినా నిరుద్యోగ సమస్య ఎదురుకాలేదు. అతను మహమ్మద్ బీన్ తుగ్లక్ (1325–51) కాలంలో ఢిల్లీ వచ్చాడు. అతనికి ఇక్కడ కానుకలు మాత్రమే లభించలేదు. ఢిల్లీలో ప్రధానన్యాయమూర్తిగా కూడా అతను నియమించబడ్డాడు. (EB-9/144)

ఈ ప్రపంచ స్థాయి విప్లవం ఫలితంగా మానవులంతా ఒకే మానవవర్గంలోకి భాగంగా కానరాసాగారు. మానవ సమానత్వంతో కూడిన ఈ భావన అత్యంత శీఘ్రంగా ప్రపంచమంతటా ప్రబలిపోయింది. తొలుత మదీనాలో స్థిరపడిన ఈ శక్తికి తరువాత డెమోస్కస్ కేంద్రం అయింది. మరి అక్కడి నుంచి అది బాగ్దాద్ వైపుకు సాగింది. ఆ పైన స్పెయిన్, సిసిలీలను సస్యశ్యామలం చేస్తూ ఐరోపాలో అడుగు పెట్టింది.

ఐరోపాలోని మెజారిటీ ప్రజలు మతపరంగా ఇస్లాంను గ్రహించకపోయినప్పటికీ విశ్వమండలానికి సంబంధించిన ఇస్లాం దృక్పథాన్ని (తౌహీద్) మాత్రం వారు మనసారా స్వీకరించారు. దాని ద్వారా పూర్తిగా ప్రయోజనం పొందారు. ఒక విధంగా చెప్పాలంటే ఐరోపాకు చెందిన వైజ్ఞానిక, ప్రజా స్వామిక విప్లవం ఇస్లాం అందించిన ఏకేశ్వరోపాసనా విప్లవం యొక్క 'సెక్యులర్ ఎడిషన్' లాంటిది. ఇస్లామీయ విప్లవం యొక్క పరలౌకిక అంశాలను వేరుపరచి, ప్రాపంచిక అంశాలన్నిటినీ వారు గ్రహించి వాటికి కొత్తపేరు పెట్టుకున్నారు.

పాశ్చాత్య ప్రపంచం యొక్క ఆధునిక విప్లవం

ఇలాంటి పరిస్థితుల్లో మానవచరిత్ర నుంచి ఇస్లాంకు గనక తీసివేస్తే దాంతోపాటే ఇతర మానవనాగరికతా సంస్కృతులన్నింటినీ తీసి పారేయాల్సి ఉంటుంది. అదే జరిగితే చరిత్ర పునరావృతం అవుతుంది. మరోసారి ప్రపంచం ఇస్లామీయ విప్లవానికి పూర్వమున్న చీకటి యుగంలోకి తిరిగి వెళుతుంది. ఇందులో ఆవగింజంత అతిశయోక్తి కూడా లేదు.

# భావప్రకటనా స్వాతంత్ర్యం

ప్రాచీన కాలంలో మానవుడికి ఆలోచించే స్వాతంత్ర్యం ఉండేది కాదు. ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా (1984) మాటల్లో చెప్పాలంటే భావకాంక్షలు అన్ని జాతుల్లోనూ – అవి చిన్నవిగాని, పెద్దవిగాని – ఉండేవి. ప్రపంచంలోని అన్ని భాగాలలోనూ, చరిత్ర యొక్క అన్న దశలలోనూ ఈ పరిస్థితి నెలకొని ఉండేది :

ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ రెలిజియన్ అండ్ ఎథిక్స్‌లో 25 పేజీలతో కూడిన వ్యాసం ఒకటి ఉంది. దాని శీర్షిక పేరు 'ఆలోకన' (Persecntion) ప్రాచీన కాలంలో ప్రపంచమంతటా ఏ విధంగా భావప్రకటనా హక్కుకు ప్రజలు దోచుకోకపోయేవారో ఆ వ్యాసంలో విడమరచి చెప్పటం జరిగింది. ప్రాచీన సమాజం మౌలికంగా అసహనంతో కూడుకున్నదని తేల్చిచెప్పటం జరిగిందా వ్యాసంలో.

Ancient society was essentially intolerence (P43)

ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికాలో సెన్సార్‌షిప్ (Censorship) పేరుతో 8 పేజీల వ్యాసం ఉంది. వెనుకటి కాలాల్లో ఏ విధ:గా ప్రపంచమంతటా భావ పరమయిన ఆంక్షలుండేవో ఆ వ్యాసంలో వివరించి చెప్పబడింది. ప్రాచీన చైనాలో పౌరులకు భావస్వాతంత్ర్యం ఉండేది కాదు. షిన్ హువాంగ్ టీ (Shin Huang Ti) గొప్ప చైనా గోడ కట్టించాడు. కాని అతను క్రీ.శ. 213లో గ్రంథాలన్నింటినీ కాల్చివేయాలని ఆదేశించాడు. మందులు మరియు వ్యవసాయానికి సంబంధించిన పుస్తకాలు తప్ప మిగిలినవన్నీ దహించివేయబడ్డాయి. 30 రోజుల్లోగా ప్రజలు తమ గ్రంథాలను కాల్చివేయకపోతే కఠినశిక్షకు గురిచేయవలసి ఉంటుందని కూడా శాసనం జారీ చేయబడింది (పేజీ 1083)[79]

గ్రీకు రాజ్యం గురించి ప్లూటార్క్ ఇలా వ్రాశాడు : ప్రాచీన స్పార్టాకు చెందిన జనులు కేవలం అవసరాలకు సరిపడే వరకే చదవటం వ్రాయటం నేర్చుకునేవారు. మిగిలిన గ్రంథాలు మరియు విద్యలన్నింటి పై ఆంక్షలుండేవి. ఏథెన్స్ నగరంలో కళలు, తత్వం అభివృద్ధి చెందిన మాట నిజమే. అయితే అనేక మంది కళాకారులు, తత్త్వవేత్తలు కటకటాల వెనక్కి వెళ్ళారు. దేశం నుంచి బహిష్కరించబడ్డారు. ఇలాంటి శిక్షల వాతనబడినవారిలో సోక్రటీస్, అరిస్టాటిల్ వంటి హేమాహేమీలూ ఉన్నారు. మరెంతో మంది పండితులు దారుణంగా చంపబడ్డారు. కొంతమంది విద్వాంసులు రాజ్యంనుంచి పారిపోయి ప్రాణాలు కాపాడుకున్నారు (పేజి : 1084)[80].

ప్రాచీన రోములో ప్రజల మనోభావాలను కట్టడి చేయడానికి క్రీ.పూ. 443లో ఒక ప్రత్యేక పరిపాలనా వ్యవస్థ ఏర్పాటు చేయబడింది. విమర్శను వారు తిరుబాటుగా భావించేవారు. స్వేచ్ఛగా ఉపన్యాసం ఇవ్వటం ఆనాడు నిసిద్ధం. ఈ సందర్భంగా ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా వ్యాసరచాయిత, ఏలినవారిని విమర్శించి కఠిన శిక్షలకు గురైన అనేకమంది ప్రముఖ పౌరుల ఉదాహరణల్ని ఇచ్చారు. [81]

క్రీస్తు జననం తరువాత – దాదాపు మూడు శతాబ్దాల కాలం దాకా యూదులు క్రైస్తవులు కేవలం విశ్వాసాల వైవిధ్యం మూలంగా ఒకరినొకరు బద్ధశత్రువులై ఉన్నారు. మొదట్లో యూదులు క్రైస్తవులను అమితంగా వేధించగా, క్రైస్తవులు తమకు అధికారం లభించగానే యూదుల పై పగ తీర్చుకున్నారు. (పేజి : 1084–85)[82].

ప్రాచీన కాలంలో భావస్వాతంత్ర్యం పై ఆంక్షలకు గల కారణాల్లో ముఖ్యమైనది ఏమిటంటే, అనేక మతాలు తమకుంటూ కొన్న మూఢ విశ్వాసాలను కల్పించుకుని ఉండేవి. ప్రజలకు భావ ప్రకటానా స్వాతంత్ర్యం గనుక లభిస్తే ఆయా మత విశ్వాసాలకు కాలం చెల్లుతుందేమోనన్న భయం ఉండేది. ఈ కారణంగానే 16,17 శతాబ్దాలలో ఐరోపాలో శాస్త్రీయ దృష్టితో విషయాన్ని ఆలోచించేవారిని క్రైస్తవ చర్చే విపరీతంగా వేధించసాగింది. ఈ వేధింపులను వివరంగా తెలుసుకోవాలంటే డ్రీపర్ వ్రాసిన పుస్తకం - Confliet between Science and religion (సైన్సు మతము మధ్య రగడ చదవాల్సిందే. దాన్ని సైన్సు మరియు క్రైస్తవం మధ్య రగడ అని అనుంటే బావుండేది.

## మానవ అసమానతలు

వెనకటి పుట్టల్లో ఏ 'షిర్క్' గురించి మనం పదే తెలుసుకున్నామో అదే ప్రజల 'భావ ప్రకటనా హక్కు'ను కూడా కబళించివేసింది. ఈ షిర్క్ (బహుదైవోపాసన) అనుసారం –అధికార పీఠం పై ఆసీనుడై ఉన్న వ్యక్తి సామాన్య ప్రజానీకానికి అతీతుడని – అతని స్థానం విశిష్టమైనదని – అనుకోవటం జరిగింది. ఆ కాలంలో రాజు ఏదో ఒక స్థాయిలో దైవిక గుణాలను సంతరించుకున్నవాడని తలపోసేవారు. రాజు తప్ప మిగిలినవారంతా కేవలం పాలితులు. వారి పై రాజుకు సర్వాధికారాలుండేవి.

ఈ మూఢనమ్మకాలే ప్రజల ఆలోచనాశక్తిని హరించి వారిని కట్టుబానిసలుగా తయారు చేశాయి. రాజు అభిప్రాయమే సరైన అభిప్రాయమై ఉంటుందని, సామాన్య ప్రజలు రాజు అడుగులకు మడుగులొత్తవలసి ఉంటుందని భావించటం జరిగేది. రాజు అభిప్రాయాన్ని త్రోసిరాజని మరో అభిప్రాయం ఏర్పరచుకునే హక్కు ఎవరికీ లేదని అనుకునేవారు. ఈ తప్పుడు నమ్మకమే ప్రాచీన కాలంలో ప్రజల స్వేచ్ఛను హరించి నిలుపుదోపిడీ చేసింది.

7వ శతాబ్దంలో ఇస్లాం ఆవిర్భవించే సరికి పరిస్థితుల స్వరూపం అనూహ్యంగా మారిపోయింది. అన్ని రకాల గొప్పతనం, ఔన్నత్యం కేవలం ఒక్క అల్లాహ్‌కే స్వంతం అని, ఆయన తప్ప మిగిలిన మానవులంతా సమానులేనని, అందరూ ఒకలాంటివారేనని ఇస్లాం చాటి చెప్పింది. మానవులంతా పరస్పరం అన్నదమ్ములని మహాప్రవక్త మహమ్మద్ (స అసం) పలువిధాలుగా ప్రకటించారు – ముస్లిం అబూదావూద్

ఈ ముఖ్యాంశమే మతం పరిభాషలో 'తౌహీద్' (ఏకేశ్వరోపాసన) అనబడుతుంది. ఇస్లాం ప్రవక్త (స) ఈ సత్యాన్ని కేవలం చాటి చెప్పటంతోనే ఊరుకోక దీని ప్రాతిపదికగా ఓ సంపూర్ణ విప్లవాన్ని తీసుకువచ్చి అవనిలో క్రియాత్మకంగా దాన్ని నెలకొల్పారు. ప్రవక్త పదవి లభించిన తొలిరోజుల్లో ఆయన (స అసం) సత్యాన్ని ప్రచారం చేస్తూ ఉండేవారు. ఆయనకు రాజకీయ ఆధిక్యత లభించగానే ఒక పరిపాలకుని స్థాయిలో చరిత్రాత్మకమైన ప్రకటన చేశారు.

నిస్సందేహంగా అల్లాహ్ అజ్ఞానకాలపు అహంకారాన్ని, వంశ పరమయిన గర్వాన్నీ మీ నుండి అంతమొందించాడు. ఇక నుంచి మానవుడు భయభక్తులు గల విశ్వాసి అన్నా అవుతాడు లేదా అపరాధాలు మోసే దౌర్భాగ్యుడైనా అవుతాడు. మానవులంతా ఆదం బిడ్డలే. ఆదం మట్టితో పుట్టించబడ్డారు.

ఈ విధంగా ఇస్లాం మానవుల మధ్య గల వంశం, వర్ణం, స్థాయి వంటి ప్రాతిపదిలక పై గల భేదాలను అంతమొందించింది. దాని స్థానే నైతిక పునాదుల పై ప్రజలకు స్థానాలను కేటాయించింది.

# అభిప్రాయ ప్రకటన స్వేచ్ఛ

తౌహీద్ (ఏకత్వరోపాసన) ప్రాతిపదికగా ఇస్లాం సనాతన విప్లవాన్ని తీసుకువచ్చిన తరువాత చరిత్రలో ప్రప్రథమంగా ఓ వినూత్న మానవ సమాజం ఉనికిలోకి వచ్చింది. ఆ సమాజంలో ప్రతి వ్యక్తీ ఎలాంటి అడ్డూ లేకుండా తన మనసులోకి మాటను నిర్మొహమాటంగా ప్రకటించగలిగాడు. ఈరాన్‌కు చెందిన నూషీరాన్ (మొదటి ఖుస్రో) క్రీ.శ. 531 నుండి 579 వరకూ పాసానీ రాజ్యానికి అధిపతిగా ఉన్నాడు. అతడు న్యాయశీలురైన ఈరాన్ చక్రవర్తుల జాబితాలో చేర్చబడ్డారు. కాని అతని హయాములో సయితం ప్రజలకు తమ అభిప్రాయాలను బాహాటం చేసేందుకు స్వేచ్ఛ ఉండేది కాదు. ఒకసారి అవని దర్బారులో ఒక వ్యక్తి చక్రవర్తిని విమర్శించినందుకు గాను నడి దర్బారులో దొడ్డు కర్రతో నెత్తి పై బాది చంపివేయటం జరిగింది. ప్రాచీన కాలంలో లోకమంతటా ఇదే పరిస్థితి ! పరిపాలకులతో ఎవరు ఏకాస్త విభేధించినా సద్విమర్శ చేసినా అది విద్రోహంగానే పరిగణించబడేది. ఆ నేరానికి రాజులు విధించే చాలా స్వల్పమయిన శిక్ష – అందరి సమక్షంలో ఆ వ్యక్తిని చంపివేయటం !

ఈ దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఇస్లాం పూనుకునడమే గాక మనిషి ఆత్మాభిమానాన్ని హరించే ఈ రివాజును సమూలంగా తుదముట్టించేందుకు ప్రజలకు ధైర్యసాహసాలను నూరిపోసింది. సర్దార్లకు చక్రవర్తులకు దీటుగా నిలబడి సమాధానం చెప్పగలిగేలా వారిని మలచింది.

ఇస్లాం ప్రవక్త (సల్లల్లాహు అలైవా సల్లం)కు అరేబియాలో సార్వభౌమాధికారి స్థాయి లభించింది. అయినా వారు సామాన్య మనిషిలా – చాలా నిరాడంబరంగా – జీవించేవారు. ప్రతి వ్యక్తీ ఆయన ఎదుట నిలబడి తన మనసులోని అభిప్రాయాన్ని వ్యక్తం చేసేవాడు. ఉదాహరణకు బద్ర్‌యుద్ధాన్ని తీసుకోండి – ఆ యుద్ధానికి బయలుదేరినప్పుడు ప్రవక్త గారు మార్గ మధ్యంలో ఒకచోట విడిది చేశారు. అప్పుడు ఖబాబ్ బిన్ అల్ మంజర్ అనే ఒక వ్యక్తి ఆయన ముందుకు వచ్చి, "తమకు విడిది చేసిన ఈ స్థలం దైవసంకేతం మేరకా? మీ స్వంత నిర్ణయంతోనా?" అని ప్రశ్నించాడు. "నేను నాకు తోచిన దాని ప్రకారమే ఇక్కడ క్యాంపు చేశాను" అని దైవ ప్రవక్త బదులిచ్చారు. అప్పుడా వ్యక్తి "అలాగయితే ఈ స్థలం విడిదిచేయటానికి తగినది కాదు. అందరితోపాటు వెంటనే ఇక్కడి నుంచి బయలు దేరండి" అన్నాడు.

ఈ సంఘటనకు సంబంధించిన వివరణ సీరత్ (ప్రవక్త జీవిత చరిత్ర) గ్రంథాలలో ఉన్నాయి. ఇక్కడ మేము చెప్పదలిచిందల్లా ఒక సాధారణ మనిషి సార్వభౌమాధికారి ఎదుట నిర్మొహమాంగా "విమర్శించ"గలడన్నదే. అయినా ఆ రాజ్యాధికారి ఆ వ్యక్తిని ఏమీ అనడు. ఇస్లాం ప్రవక్త (సం. అసం) ఆ వ్యక్తి ధైర్యం పైన కారాత్మకంగా ప్రతిస్పందించలేదు. నీ అభిప్రాయానికి ఆధారం ఏమిటి? అని మాత్రం అడిగారు. తానలా అభిప్రాయపడటానికి కారణమేమిటో ఆ వ్యక్తి వివరించగానే ప్రవక్త గారు హుటాహుటిన అక్కడి నుంచి బయలుదేరారు.

ఇస్లామీయ ఏకేశ్వరోపాసనా సిద్ధాంతానుసారం ఈ విప్లవం ఎంత శక్తివంతమైందంటే (అభిప్రాయ స్వేచ్ఛ) య ఆవత్తూ ఇస్లామీయ చరిత్రలో నిరాఘాటంగా సాగిపోయింది. ఇస్లాం ప్రవక్త తరువాత ధర్మపరిపాలకులైన ఖలీఫాల (ఖోలఫాయె రాసిదీన్) కాలంలోనూ ఏ వ్యక్తయినా సరే – అతనెంత అనామకుడైనా సరే – ఖలీఫాను సూటిగా విమర్శించగలిగేవాడు. దీనికి సంబంధించిన దృష్టాంతాలు ఆ నలుగురు ఖలీఫాల (హజ్రత్ అబూబకర్, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ అలీ) జీవిత చరిత్రలలో కోకొల్లలు.

ఇస్లాం ద్వారా ఉనికిలోకి వచ్చిన ఈ విప్లవం ఎంత గొప్ప విప్లవమంటే – ఖిలాఫత్ వ్యవస్థ అంతమై రాజరికవ్యవస్థ వచ్చిన కాలంలో కూడా అలాంటి ఆదర్శాలు కనిపిస్తూ ఉండేవి. ఇస్లాం ప్రభవించిన తరువాత 14 వందల సంవత్సరాల చరిత్రలో ఎప్పుడూ ఒక వ్యక్తి ప్రజల నోరు నొక్కి ఉంచడంలో సఫలీకృతుడు కాలేకపోయాడు.

## కొన్ని ఆధారాలు

మహా ప్రవక్త మరియు ప్రవక్త సహచరుల ద్వారా ఉనికిలోకి వచ్చి ఇస్లామీయ విప్లవం – సాధారణ భావంతో – ఒక మత విప్లవం మాత్రమే కాదు. అదొక సమగ్ర విప్లవం. అది దాదాపు ప్రపంచ జనాభా అంతటినీ ప్రభావితం చేసిన విప్లవం. దాని స్ఫూర్తితో ఇస్లాం అనుయాయులు అంతర్జాతీయ స్థాయిలో పటిష్టవంతమయిన ప్రభుత్వాలు నెలకొల్పారు. ఈ పరంపర వెయ్యేళ్ళవరకూ కొనసాగుతుండింది. ఈ వెయ్యేళ్ళ కాలంలో ఎప్పుడూ ఎక్కడా మానవ భావాలను, భావనలను అణచివేసే ప్రయత్నం జరగలేదు. ప్రతిచోటా – ప్రజలందరినీ – సంపూర్ణ స్థాయిలో భావస్వాతంత్రం ప్రాప్తించింది. ఈ సందర్భంగా మనం ప్రొఫెసర్ ఆర్నాల్డ్ గ్రంథం – "ప్రీచింగ్ ఆఫ్ ఇస్లాం" లోని కొన్ని భాగాలను నకలు చేస్తున్నాము.

ప్రొఫెసర్ ఆర్నాల్డ్ స్పెయిన్‌కు చెందిన ఒక ముస్లిం స్టేట్‌మెంట్‌ని తన గ్రంథంలో పొందుపరిచాడు. దానిలోని ఒక భాగం ఇది : ఏ వ్యక్తి మా ధర్మాన్ని స్వీకరించగోరినా మేమతన్ని మా హృదయానికి హత్తుకోవటానికి సిద్ధంగా ఉంటామన్నది నిజం అయితే ఇతరుల అంతరాత్మ పై బలవంతం చేసేందుకు మా ఖుర్ ఆన్ అనుమతించదు (పేజి : 145)[83]

తరుష్కుల పరమత సహనాన్ని గురించి ప్రస్తుతిస్తూ ఇలా వ్రాశాడు : వాళ్ళు ఐరోపా దేశాల పై విజయం సాధించిన తరువాత కనీసం రెండు వందల సంవత్సరాల కాలం వరకూ తమ క్రైస్తవ పాలితుల పట్ల మత విషయాలలో కనబరచిన సహనభావం ఆమోఘమయినది. అటువంటి దృష్టాంతం ఆకాలంలో ఐరోపాలోని రాజ్యాలలో ఎక్కడా కనబడదు (పేజి : 157)[84] 17వ శతాబ్దిలో ఇంతాకియాకు చెందిన బతరేర్క్ మెకారియాస్ తురుష్కుల్లోని పరమత సహనభావాన్ని ఒప్పుకుంటూ ఇలా అభిప్రాయపడ్డాడు. "దేవుడు తురుష్కుల రాజ్యాన్ని కలకాలం ఉంచుగాక! ఎందుచేతనంటే వారు తమ 'జిజ్‌యా'ను వసూలు చేసుకుంటారే గాని పాలితుల వ్యవహారాల్లో మాత్రం జోక్యం చేసుకోరు – వారు యూదులైనా, క్రైస్తవులయినా, సామరీలైనా సరే (158–59)[85].

ముస్లింల పరిపాలనా కాలంలో భావస్వాతంత్ర్యానికి సంబంధించిన అనేక ఉదాహరణలకు ప్రొఫెసర్ ఆర్నాల్డ్ పేర్కొన్నారు. ఆయన ఇంకా ఈ విధంగా అన్నాడు : రోము సామ్రాజ్యంలో భాగాలైన ఏ రాష్ట్రాలకయితే ముస్లింలు అత్యంత శీఘ్రగతిన జయించారో అక్కడల్లా మత సామరస్యాన్ని పెంపొందింపజేశారు. అక్కడ నివసించే ప్రజలు శతాబ్దాల తరబడి తమకు ప్రాప్తం కాని ఓ కొత్త వాతావరణంలో – మత సహనంతో కూడిన వాతావరణంలో – తాము ఊపిరి పీలుస్తున్నట్లు అనుభూతి చెందారు. అటువంటి సహనభావం 7వ శతాబ్దపు చరిత్రలో నెలకొనిందంటే ఆశ్చర్యకరమే మరి.

So striking in the history of the seventh century.

## మత స్వాతంత్ర్యం

టి.డబ్ల్యూ.ఆర్నాల్డ తన గ్రంథమైన ప్రీచింగ్ ఆఫ్ ఇస్లాం (The Preaching of Islam) లో ఇలా వ్రాశాడు. ఇస్లాం తన ధర్మబలంతో గాక తన కత్తిబలంతో వ్యాపించింది అని ఇస్లాం వ్యతిరేకులు చెప్పుకోవటాన్ని అబ్బాసీ ఖలీఫా (813–833)[86] విన్నాడు. అతడు దూర దూర దేశాలకు కబురంపి అన్ని మతాల పండితులను బాగ్దాద్‌కు ఆహ్వానించారు. ముస్లిం విద్వాంసులను కూడా పిలిపించి ఒక మహా సమ్మేళనం నిర్వహించి ఈ అంశం పై చర్చ జరిపించాడు.

ఆ పండి ఇష్టాగోష్టిలో ఇస్లామియా విద్వాంసులే గెలిచారు. ముస్లిమేతర విద్వాంసులు బహిరంగంగా ఇస్లాం ప్రామాణికతను అంగీకరించారు. (పేజి : 86)[77]

ఇస్లాం ప్రాచుర్యం విషయంలో ఖలీఫా అల్‌మామూన్ మరీ ఔత్సాహికుడి (Very Zealous)ని, అయినప్పటికీ అతను తన రాజకీయ బలాన్ని ఇస్లాం వ్యాప్తి కొరకు ఉపయోగించలేదని ఇస్లాం స్వీకరించమని ఎవరిపైనా ఒత్తిడి తీసుకురాలేదని ఆర్నాల్డ్ పేర్కొన్నాడు.

బాగ్దాద్‌లో జరిగిన బహుళమత సమ్మేళనంలో అనేక మతాల ప్రతి నిధులు పాల్గొన్నారు. వారిలో ఒకడు యజ్దాన్ బఖ్త్. అతను మానీ వర్గానికి (Manicheam Sect) చెందినవాడు ఈరాన్ నుండి విచ్చేశాడు. ముస్లిం విద్వాంసులు చూపిన ఆధారాలను విన్న తరువాత యజ్దాన్ బఖ్త్ ఇస్లాం ప్రామాణికత ముందు తడబడ్డాడు. మౌనంగా కూర్చుండిపోయాడు.

సమావేశానంతరం ఖలీఫా అల్‌మామూన్ అతన్ని తన దర్బారుకు పిలిపించి ఇప్పుడయినా నువ్వు ఇస్లాం స్వీకరించక తప్పదన్నాడు. ఇస్లాం పుచ్చుకోవటానికి నిరాకరించారు యజ్దాన్. "అమీరుల్ మోమినీన్! నేను మీరు చెప్పింది విన్నాను. మీ సూచనను తెలుసుకున్నాను. అయితే మీరు ఎవరి పై కూడా ఒత్తిడి తీసుకు వచ్చే వ్యక్తిగా ఖ్యాతి గడించారు. మీరు బలవంతంగా ఎవరినీ ముస్లింలుగా మార్చరు కదా! ఖలీఫా సలహాను త్రోసిపుచ్చాడు యజ్దాన్. ఈ మాటవిన్నంతనే అల్‌మామూన్ తన ప్రతిపాదనను వాపసు తీసుకున్నాడు. యజ్దాన్ బాగ్దాద్ నుండి ప్రయాణమవగానే అతనికి సాయుధులైన అంగరక్షకులను తోడిచ్చి మరీ పంపాడు. ఖలీపా ప్రతిపాదనను త్రోసిపుచ్చాడన్న భావంతో ముస్లింలు యజ్దాన్ పై ఎక్కడ దాడిచేస్తారోనన్న అనుమానంతో ఖలీఫా ఈ భద్రతా చర్యలు గైకొన్నాడు.

ఇస్లాంలో అన్ని రకాల భావాలకు, ఆలోచనకు స్వాతంత్ర్యం ఉంది. అంతేకాదు, ఎదుటి వారి భావనలను గౌరవించే విశాల హృదయం కూడా ఉంది.[88]

## ఆధునిక యుగం మరియు ఇస్లాం

నేడున్న భావస్వాతంత్ర్యం మహాప్రసాదం అని తలపోయటం జరుగుతుంది. ఈ స్వాతంత్ర్యం పాశ్చాత్య ప్రపంచంలోని వైజ్ఞానిక విప్లవ ఫలితమేనని కూడా భావిస్తారు. ఈ భావన నిజమేనుకోండి. కాని వెనుకటి పుటల్లో స్పష్టం చేసినట్లు ఈ సైన్సు విప్లవానికి ప్రేరణనిచ్చి విప్లవమేది? అంటే అది ఇస్లాం యొక్క ఏకేశ్వరోపాసనా విప్లవమే.

ఫ్రెంచి తత్తవేత్త రూసో (1712 – 78) ఆధునిక ప్రజా స్వామ్య మూల పురుషులలో ఒకడుగా చెప్పదగినవాడూ. ఆయన తన పుస్తకం సోషల్ కాంట్రాక్స్ (Social Contract) ను ఈ విధంగా మొదలు పెట్టాడు : " మానవుడు స్వతంత్రంగా పుట్టాడు. అయితే నేనతన్ని సంకెళ్ళలో ఇరుక్కుపోయినవానిగా తిలకిస్తున్నాను" ఈ వాక్యం నిజానికి రూసో ప్రసాదితం కాదు. యదార్థానికి ఇది ఖలీఫా ఉమర్ ( 586 – 644) పలికిన వచనం యొక్క సారాంశం. తన గవర్నరయిన ఉమరవ్ బాన్ ఆస్‌ను ఉద్దేశ్యించి ఉమర్ ఇలా పలికి ఉన్నాఉ : "ఓ ఉమరవ్ ! మీరు ప్రజల్ని ఎప్పట్నుంచి బానిసలుగా చేసుకున్నారేమిటి? చూడబోతే వారి తల్లులు వాళ్ళను స్వతంత్రులుగా కన్నారు".

నేడు ఐరోపాలోను, యావత్తు ప్రపంచంలోను స్వేచ్ఛ మరియు ప్రజా స్వామ్యంతో కూడిన ఏ విప్లవమయితే పెల్లుబికి ఉందో దాని ప్రథమ దశ ఇస్లాం ద్వారా క్రీ.శ 7వ శతాబ్దిలోనే మొదలయింది.

ఐక్యరాజ్య సమితి 1948లో యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్‌రైట్స్ అనే ఒక ఛార్టర్‌ను ఆమోదించింది. అందలి 18వ ఆర్టికల్‌లో ఇలా అనబడింది : ప్రతి మనిషి భావప్రకటనా స్వేచ్ఛను, అంతరాత్మ ప్రబోధానికనుగుణంగా మసలుకునే హక్కును, మత స్వాతంత్ర్యాన్ని కలిగి ఉన్నాడు. మనిషి తన మతాన్ని కూర్చుకునే, తన మతావలంబనను రహస్యంగా ఉంచలేక బహిరంగపరచే ఇతరులకు ప్రబోధించే స్వేచ్ఛకూడా ఈ హక్కులోకి వస్తుంది.

ఐక్య రాజ్య సమితి విడుదల చేసి ఈ ఛార్టర్ కూడా వాస్తవానికి దాని సొంత ఘనకార్యం కాదు. అది కూడా ఐక్యరాజ్య సమితి ఏర్పడిన వెయ్యేళ్ళ క్రితమే ఇస్లామీయ విప్లవం ప్రసాదించిన మహాదానుగ్రహం.

మనిషీ – మనిషి  మధ్య విచక్షణాయుతమయిన మనస్తత్వాన్ని సృష్టించిన బహుదైవోపాసనాభావాల వ్యవస్థను ఇస్లాం ప్రప్రథమంగా పెకలించింది.

ఈ విషయంలో ఇస్లాం ఒక వైపు మానవ ఆలోచనాసరళిని మార్చింది, మరో వైపు అది విస్తృత స్థాయిలో క్రియాత్మక విప్లవం సృష్టించి మానవ స్వేచ్ఛ, మానవ గౌరవం యొక్క ఓ నవయుగాన్ని ప్రారంభించింది. ఈ యుగం చరిత్రలో నిరంతరం పయనిస్తూ ఉండింది. అలా అలా అది ఐరోపాలోనూ ప్రవేశించింది. అక్కడి నుంచి ముందుకు సాగుతూ ఆధునిక ప్రజా స్వామ్య విప్లవానికి, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు సూత్రధారి అయింది. ఆధునిక ఐరోపా యొక్క ప్రజా స్వామిక విప్లవం నిజానికి ఇస్లాం విప్లవం యొక్క సెక్యులర్ ఎడిషన్. చాలాకాలం క్రిందటే – 7వ శతాబ్దంలోనే – అది అరేబియాలో పుట్టి పెరిగింది.

యదార్థానికి ఇస్లాం నవయుగ నిర్మాత, వైజ్ఞానికంగానూ, సామాజికంగానూ అది నవయుగ వైతాళిక.

## NOTES



1. Henri Pirenne, History of Western Europe.
2. Philip K.Hitti, History of the Arabs (London, 1989), P.4
3. Ibid., P.307
4. Henri Pirence, History of Western Europe.
5. Encyclopaedia Britannica (1984), Vol. 4, P.522.
6. Ibid, Vol. 16, P. 118.
7. J.M.Roberts, History of the World, P.238.
8. Encyclopaedia Britannica (1984), Vol. 17, P.899.
9. Sahih Muslim, Hadith No. 2361
10. Moseoleban, The Arab Civilization.
11. Henri Pirenne, History of Western Europe, P.46.
12. William E.Connolly; Political Theory and Modernity (London 1988)
13. Encyclopaedia Britannica (1984), Vol. 4, P : 522.
14. Ibid, Vol. 1, P.227
15. Ibid, Vol. 1, P.479
16. Ibid, Vol. 3, P.1084
17. Philip K.Hitti, History of the Arabs (London1970), P.166.
18. The Cambridge History of Islam (London), Vol. 2-B, P.888-89
19. Baron Carra de Vaux, The Legacy of Islam (1931).
20. Montgomery Watt, Majesty that was Islam (London) P.232.
21. Ibid, P.226
22. Ibid, P.226
23. Ibid, P.227.
24. Ibid, P.228
25. Philip K.Hitti, History of the Arabs (London, 1970), pp.575-76.
26. Ibid, P.380
27. Encyclopaedia Britannica (1984), Vol. 16, P.367.
28. Ibid, Vol. 16, P.367
29. Ibid, Vol. 16, P.366
30. Ibid, Vol. 16, P.366
31. The Encyclopaedia of Religion and Ethics discusses this in detail in its article on “Holintess”.
32. Encyclopaedia Britannica (1984), Vol.12, P.877.
33. Ibid, Vol. 16, P.124.
34. Ibid, Vol, 16, P. 124
35. Statesman (New Delhi), September 4,1967
36. Indian Express (New Delhi), September 7, 1967
37. Encyclopaedia Britannica (1984), Vol. III, P.206
38. Ibid, Vol. III, P.380.
39. Bertrand Russell, History of Western Philosophy, P.395.
40. Encyclopaedia Britannica (1984), Vol. 15, P.646.
41. Fred Hoyle, The Intelligent Universe, P.29.
42. Briffault, Making of Humanity, P.190.
43. Ibid, P.202.

44. The Encyclopaedia Britannica, Vol. 15, P.646
45. Philip K. Hitti, History of the Arabs (London, 1970), P.307
46. Bertrand Russell, The Impact of Science on Society, P.29.
47. Ibid, P.17
48. Arnold J. Toynbee quoted in Reader's Digest, March 1974.
49. Encyclopaedia Britannica (1984), Vol. 14, P. 385
50. Encyclopaedia Britannica (1984), Vol. 18, P.1013
51. Edward Mc Nall Bums, Western Civilization (New York, 1955), P.36
52. Encyclopaedia Britannica (1984), Vol.8, PP 942 - 43.
53. Ibid, Vol. 7, P.850
54. Ibid, vol. 9, P.280
55. William L.Wonderly and Eugene Nida in Linguistics and Christian Missions, Anthropological Linguistics, Vol.5 PP.104-44.
56. Philip K.Hitti, History of the Arabs (London, 1970) P.573.
57. Wilfrid Blunt, Quoted in the times (London), April 2, 1976.
58. The Times of India (New Delhi), January 30, 1989, P.6.
59. Dilip M.Salwai, Story of Zero (New Delhi)
60. Encylopaedia Britannica (1984), Vol. I.P. 469
61. Ibid, Vol.10, P.817.
62. Bertrand Russell, A History of Western Society (London, 1984), P.416.
63. Encyclopaedia Britannica (1984), Vol.I, P.1175.
64. Ibid, Vol. 17, P.129.
65. Ibid, Vol. 12, P.882.
66. Philip K.Hitti, History of the Arabs (London,1970), P.568
67. Bertrand Russell, A History of Western Philosophy, P.416.
68 Encyclopaedia Britannica (1984), Vol. X, P.76
69. Ibid, Vol. 9, 148.
70. Philip K.Hitti, History of the Arabs (London,1970), P.568
71. Encyclopaedia Britannica (1984), Vol.9, P.147.
72. Ibid, Vol. V, P.816
73. Sunan an - Nasa 1, Hadith No.1490.
74. Muslim Rulers, P.415, with reference to Nafh al Tayyib, Part I, PP.362368.
75. Encyclopaedia Britannica (1984), Vol. 8, P.782
76. Letters of Swami Vivekanand.
77. Musnad Ahmad, Hadith No.2044; Kashful Astar by A1-Haythami, Hadith No.2044.
78. Encyclopaedia Britannica (1984), Vol.9, P.144.
79. Ibid, Vol.III, P.1083.
80. Ibid, Vol.III, P.1084.
81. Ibid, Vol.III, P.1084.
82. Ibid, Vol.III, P.1085.
83. T.W. Arnold, *The Preaching of Islam P.143.*
*84.* Ibid, P.157.
85. Ibid, P.158-59
86. Ibid, P.86
87. Ibid, P.86
88. Ibid, P.85.

# MORE BOOKS, BOOKLETS AND LEAFLETS OF MAULANA WAHIDUDDIN KHAN

## BOOKS


### In Search of God




The book examines contemporary scientific knowledge that gives credence to the belief in a non-observable God using the maxim: "Where there is a design, there is a Designer."

Click Here to Read Now

### The Quran: An Abiding Wonder





The book explains that Quran is the Book of God through its consistency and accuracy and is completely preserved in its original form.

Click Here to Read Now

## BOOKLETS


### The Reality of Life




The book explains that man harbours unlimited desires in his heart, but these desires remain unfulfilled. Desires can only be fulfilled in eternal Paradise if one lives one's life as per the creation plan of God.

Click Here to Read Now

### The Purpose of Life





The book explains the creation plan of God, told by God through His prophets throughout human history, that this life is a test. After death, God will mete out rewards or punishments commensurate with the record of human deeds on earth.

Click Here to Read Now

## LEAFLETS

### The Discovery of God




The leaflet explains that the discovery of God means discovery of a Being who is at once Creator, Master and Sustainer of all creation. Everything has been made by Him and Him alone, and receives eternal sustenance from Him.

Click Here to Read Now

### Does the World of the Hereafter Exist?




The leaflet explains that Paradise is the ultimate answer to the human quest. While the rest of the universe is receiving what it wants today in this world itself, man will receive what he wants tomorrow in Paradise.

Click Here to Read Now

Read more such books, watch videos and listen audios of Maulana Wahiududdin Khan at www.cpsglobal.org


Donate: www.cpsglobal.org/donation

Buy printed copies from Goodword: www.goodwordbooks.com

# MORE BOOKS, BOOKLETS AND LEAFLETS OF MAULANA WAHIDUDDIN KHAN

## BOOKS


### The Prophet Muhammad: A Simple Guide to His Life




The book not only describes the life of Prophet Muhammad but also analyses in depth the message conveyed to us through his exemplary life.

Click Here to Read Now

### Life, Death and Beyond





The book urges the reader to reflect on the inevitable experience of death and takes him on a journey that connects the dots between the present world and the life Hereafter.

Click Here to Read Now

## BOOKLETS


### Islam and Sultan




The book explains that there are two requirements of Islam, that every man and woman has to follow a life of God-mindfulness and taking the divine message of mercy to all human beings.

Click Here to Read Now

### Calling People to God





The book explains the essence of dawah work which has been termed in the Quran as 'the call to God'. Dawah work aims at bringing people closer to their Creator and Sustainer.

Click Here to Read Now

## LEAFLETS


### Does God Exist?




The leaflet explains that all over the universe there are clear signs of planning, design and intelligent control. These signs lead us to believe that there is a Creator of creatures.

Click Here to Read Now

### The Destination of Man





The leaflet explains that the Creator of man has created him as an eternal creature and has divided his life into two stages—the pre-death period or the limited life in this world for a test and the post death period or the eternal life after death for reward or punishment, based on how he performs in this world.

Click Here to Read Now

Read more such books, watch videos and listen audios of Maulana Wahiududdin Khan at www.cpsglobal.org

Donate: www.cpsglobal.org/donation

Buy printed copies from Goodword: www.goodwordbooks.com




# నవయుగ నిర్మాత ఇస్లాం

## ISLAM CREATOR OF THE MODERN AGE

పురాతన కాలం మూఢనమ్మకాల యుగం. నేడు మనం సైన్సు యుగంలో జీవిస్తున్నాము. నేటి అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి ముందు, ఆధునిక, శాస్త్రీయ యుగం మూడు దశలను దాటవలసి వచ్చింది. మొదటి మూఢ మనస్తత్వం యొక్క నిర్మూలన ద్వారా గుర్తించబడింది. రెండవది శాస్త్రీయ పరిశోధన యొక్క ఆచరణాత్మక ప్రారంభాన్ని చూపింది. మూడవది ఇరవైయ్యవ శతాబ్దం రెండవ భాగంలో మరియు ఇరవై ఒకటవ శతాబ్దం ప్రారంభంలో శాస్త్రీయ ప్రక్రియ యొక్క అద్భుతమైన ముగింపు.

మొదటి రెండు దశల పూర్తికి మొదటి సహస్రాబ్దిలో ఇస్లాం అందించిన సహకారాన్ని ప్రస్తుత సంపుటి పరిశీలిస్తుంది.



Maulana Wahiduddin Khan (1925-2021) was an Islamic scholar, spiritual guide and an Ambassador of Peace. Having received international recognition for his work, the Maulana authored over 200 books and recorded thousands of lectures giving the rational interpretation of Islamic concepts, prophetic wisdom and the spiritual meaning of Quran and Islam in the contemporary style. His English translation of the Quran is widely appreciated as simple, clear and in contemporary style. He founded *Centre for Peace and Spirituality International* in 2001 to re-engineer the minds of people towards the culture of peace and present Islam in the modern idiom based as it is on peace, non-violence and spirituality.


CPS International
centre for peace & spirituality
www.cpsglobal.org
info@cpsglobal.org

Goodword
www.goodwordbooks.com
info@goodwordbooks.com

ISBN: 978-93-91481-39-1
9 789391 481391
Cover photograph by
[illegible], Wikimedia Commons